Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 Vol.No : 04 | సంచిక : 67 Issue No : 67 | శుక్రవారం Friday | సెప్టెంబర్ 18, 2026 18 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# మోదీ ఒక విజన్



## దేశ ప్రయోజనాల కోసం మోదీకి అండగా నిలవాలి - ఎన్డీయే ఐక్యతే దేశానికి బలం

- మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి అన్ స్టాపబుల్
- ఎఖూ..ఇదే భారత్ అభివృద్ధి మంత్రం
- అయోధ్య రామమందిర నిర్మాణ కలను మోదీ నిజం చేశారు
- దేశంలో నదుల అనుసంధానం ప్రధాని మోదీతోనే సాధ్యం
- వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించారు..ఆపరేషన్ సింధూర్ తో భారత్ సత్తా చాటారు
- యూపీ ప్రభుత్వం అనుమతిస్తే అయోధ్యలో శ్రీవారి ఆలయ నిర్మాణం
- వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి ప్రసంగానికి రక్షణ మంత్రి ఫిదా..వెరీ వెల్ అంటూ ప్రశంసలు
- సీఎం చంద్రబాబు ప్రసంగంతో చప్పట్లతో మార్మోగిన వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్
- శ్రీ కాశీ విశ్వనాధుని ఆలయంలో కేంద్ర మంత్రులు, యూపీ సీఎంతో కలిసి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి, వారణాసి : వారణాసి,- "రైట్ టైమ్.. రైట్ లీడర్ నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాదు.. దేశ ప్రయోజనాల కోసం ప్రధాని నరేంద్ర మోదీకి అండగా నిలవాలి. ఎన్డీఏ ఐక్యతే దేశానికి బలం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని, ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాశీ-వాద్నగర్ సేవా యాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమం నుంచి సాంకేతికత వరకు చోటుచేసుకున్న మార్పులను ఆయన వివరించారు. అలాగే మోదీ నాయకత్వంలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందనే విషయాన్ని చెప్పారు. ఇక ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువలేమని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కాశీ క్షేత్రం ప్రధాని నరేంద్ర మోదీ కర్మ భూమి. కాశీ పుణ్యక్షేత్రం నుంచి నరేంద్ర మోదీ మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.

2 లో






## ఆర్థిక వృద్ధిలో రికార్డ్..

### సెమీకండక్టర్ రంగంలో దూకుడు..

- భారత్‌పై ప్రపంచానికి విశ్వాసం పెరుగుతోంది
- ప్రధాని మోదీ
- సెమీకాన్ ఇండియా 2026ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- భారత్ ఆర్థిక వృద్ధి, ప్రపంచ విశ్వాసానికి సెమీకండక్టర్ల రంగం నిదర్శనమని వ్యాఖ్య
- ప్రపంచమంతా భారత చిప్స్ వెళతాయని ధీమా వ్యక్తం చేసిన మోదీ
- సెమీకాన్ 2.0 కింద 200 చిప్-డిజైన్ స్టార్టప్‌లకు మద్దతిస్తామని వెల్లడి
- నాలుగేళ్లలోనే 70,000 మంది డిజైన్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చామన్న అశ్విని వైష్ణవ్

వివరాలు 2లో..

## రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం

- కూటమి ప్రభుత్వంపై జగన్ ధ్వజం
- రాష్ట్రంలో కరవు పరిస్థితులపై జగన్ ఆందోళన
- ఈ ఖరీఫ్‌లో సాగు 56.4 లక్షల ఎకరాలకే పరిమితమయిందన్న జగన్
- రైతులను నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమవుతున్న కరవు, వర్షాభావ పరిస్థితులపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రీజనల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లాల వారీగా పరిస్థితులపై సమీక్ష జరిపారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

వివరాలు 2లో..



## ఏపీ మద్యం రవాణా కుంభకోణం..

- మాజీ మంత్రి కారుమూరి రిమాండ్ పొడిగింపు
- కారుమూరిని విజయవాడ ప్రత్యేక కోర్టుకు తీసుకొచ్చిన ఈడీ అధికారులు
- హవాలా మార్గంలో రూ. 15 కోట్లు కారుమూరికి చేరినట్లు ఆధారాలు
- ఇప్పటివరకు ఆయన కుటుంబానికి చెందిన రూ. 87.7 కోట్ల ఆస్తుల జప్తు

వివరాలు 2లో..

## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు

### జగన్ పై అనిత ఫైర్

- డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు
- డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం
- వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు.

2 పేజీలో..





## పెళ్లి బృందం బస్సును ఢీ కొన్న కంటైనర్ లారీ

### 43 మందికి గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : కాకినాడ జిల్లా తుని మండలం రాజుల కొత్తూరు సమీపంలో పెళ్లి బృందం బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 65 మందికిపైగా ఉన్నారు.

- మిగతా 2లో..



## నైజీరియాలో కలుషిత డ్రింక్‌తో 48మంది మృతి

అబుజా : నైజీరియాలో కలుషిత డ్రింక్ తాగడంతో సుమారు 48 మరణించగా, 100మందికి పైగా ఆస్పత్రి పాలైనట్లు అధికారులు గురువారం తెలిపారు. ఒడిగ్బో, ఇర్లే ప్రభుత్వ ఆస్పత్రుల పరిధిలో ఈ ఘటన జరిగిందని అన్నారు. డ్రింక్‌లో మిథనాల్ కలిసినట్లు అనుమానిస్తున్నారు. సుమారు 182మంది ప్రభావితమయ్యారని ఒండోకు చెందిన ఆరోగ్య శాఖ కమిషనర్ తెలిపారు.

వివరాలు 2లో..

## సేవే లక్ష్యంగా.. 2,600 వైద్య శిబిరాలు



- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానానికి గుర్తుగా సేవా కార్యక్రమాలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం, 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానానికి గుర్తుగా ప్రాథమికంగా రాష్ట్రంలో 2,600 వైద్య శిబిరాలను ప్రారంభించామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను తొలిదశలోనే గుర్తించడం, అవసరమైన వారికి వైద్య సలహా, చికిత్స అందించడం, అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించి తదుపరి వైద్యం అందేలా చూడటమే ఈ శిబిరాల ప్రధాన ఉద్దేశమని చెప్పారు. క్రమంగా రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, చికిత్స అవసరమైన వారిని గుర్తించి నిరంతర వైద్య సంరక్షణ అందేలా చూడటానికి ఈ శిబిరాలు ఉపయోగపడతాయని మంత్రి వివరించారు.

- మిగతా 2లో..

## అభివృద్ధి బాటలో అద్దంకి

- విద్యుత్ సబ్‌స్టేషన్, అగ్నిమాపక కేంద్రం
- హోం మంత్రితో కలిసి ప్రారంభించిన ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి

ప్రజాభూమి ప్రతినిధి,అద్దంకి : ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాశం జిల్లా అద్దంకి నియోజవర్గం అభివృద్ధిలో దూసుకు పోతోంది. నియోజకవర్గ అభివృద్ధిలో గురువారం మరో కీలక ముందడుగు పడింది. విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అద్దంకి ఎన్ఎస్పీ కాలనీలో రూ.7.72 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, హోం మంత్రి అనితలు ప్రారంభించారు. దీంతో అద్దంకితో పాటు పరిసర ప్రాంతాల్లో లో ఓల్టేజ్,

- మిగతా 2లో..



## ఏపీ మద్యం రవాణా కుంభకోణం..

- మాజీ మంత్రి కారుమూరి రిమాండ్ పొడిగింపు
- కారుమూరిని విజయవాడ ప్రత్యేక కోర్టుకు తీసుకొచ్చిన ఈడీ అధికారులు
- హవాలా మార్గంలో రూ. 15 కోట్లు కారుమూరికి చేరినట్లు ఆధారాలు
- ఇప్పటివరకు ఆయన కుటుంబానికి చెందిన రూ. 87.7 కోట్ల ఆస్తుల జప్తు

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :**మద్యం రవాణా స్కామ్ కేసులో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనను... ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు పీటీ వారెంట్‌పై విజయవాడ ప్రత్యేక కోర్టుకు తీసుకువచ్చారు. విచారణ అనంతరం ఆయన రిమాండ్ ను న్యాయస్థానం సెప్టెంబరు 25 వరకు పొడిగించింది.ఈ కేసు విషయానికొస్తే... (ఈడీ నివేదిక ప్రకారం) సాధారణ నిబంధనల మేరకు కిలోమీటర్‌కు రూ. 13 మాత్రమే రవాణా ఛార్జీలుగా చెల్లించాల్సి ఉండగా, టెండర్ల నిబంధనలను అక్రమంగా సవరించి కిలోమీటర్‌కు ఏకంగా రూ. 35 వరకు చెల్లించారు. ఈ అక్రమ మార్పుల కారణంగా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 195.33 కోట్ల మేర భారీ నష్టం వాటిల్లినట్లు దర్యాప్తు సంస్థ ప్రాథమికంగా లెక్కగట్టింది.కారుమూరి నాగేశ్వరరావు పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో తన అధికారిక హోదాను దుర్వినియోగం చేస్తూ తన కుమారుడు, వ్యాపార భాగస్వాములకు మద్యం రవాణా సబ్‌కాంట్రాక్టులు దక్కేలా చక్రం తిప్పారని దర్యాప్తులో నిర్ధారణ అయింది. ఈ వ్యవహారంలో హవాలా మార్గంలో దాదాపు రూ. 15 కోట్లు కారుమూరికి చేరినట్లు ఆధారాలు సేకరించిన అధికారులు, ఇప్పటివరకు ఆయన కుటుంబానికి చెందిన రూ. 87.7 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేశారు.ఈ కేసులో ఇప్పటికే కారుమూరి కుమారుడు సునీల్ కుమార్, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, డిజిటల్ నెట్‌వర్క్ అధినేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిలను ఈడీ అరెస్ట్ చేసి విచారిస్తోంది.

### పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి
## నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు, ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసీపీ ఈ రాద్ధాంతం చేస్తోందని అప్పసాని రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

### పెళ్లి బృందం బస్సును
## ఢీ కొన్న కంటైనర్ లారీ

తునిలో వివాహ వేడుక ముగించుకుని కాకినాడ జిల్లా ఉప్పాడకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పెళ్ళి బస్సును కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో అదుపు తప్పిన బస్సు.. పల్టీ కొట్టింది. కొందరు ప్రయాణికులు బస్సు అద్దాలు పగులకొట్టి బయటపడ్డారు. ఉప్పాడకు చెందిన పెళ్లి బృందం తునిలో వివాహ వేడుకకు హాజరై తిరిగి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. 43 మంది గాయపడగా.. తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## నైజీరియాలో కలుషిత డ్రింక్‌తో 48మంది మృతి

డ్రింక్ పరిమాణాన్ని అనుసరించి కిడ్నీలు ఫెయిలవడం, కంటిచూపు పోవడం, బ్రెయిన్ దెబ్బతినడం జరగవచ్చని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి 15మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఒండో రాష్ట్ర పోలీస్ ప్రతినిధి తెలిపారు. దర్యాప్తు జరుగుతోందని అన్నారు.

## అభివృద్ధి బాటలో అద్దంకి

విద్యుత్ అంతరాయాల సమస్యలు తగ్గడంతోపాటు వ్యవసాయానికి కూడా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తొలగుతాయని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా తెలిపారు.

అదే విధంగా అద్దంకిలో రూ.2.25 కోట్లతో నిర్మించిన నూతన అగ్నిమాపక కేంద్రాన్ని, రూ.75 లక్షల విలువైన ఆధునిక అగ్నిమాపక వాహనాన్ని మంత్రులు ఇరువురూ ప్రారంభించారు. అద్దంకికి 2012లోనే అగ్నిమాపక కేంద్రం మంజూరైనప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అగ్నిమాపక కేంద్ర నిర్మాణం పూర్తయిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఫైర్ డీజీ కూడా అడిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి రూ.2.25 కోట్ల నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.., అద్దంకి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఇప్పటి వరకు సరైన సౌకర్యాలు లేకున్నా ప్రమాద సమయాల్లో అత్యున్నత సేవలు అందించారని మంత్రి గొట్టిపాటి కొనియాడారు. అగ్నిమాపక సిబ్బంది మార్కెట్ యార్డులో ఉంటూ, అగ్నిమాపక వాహనాన్ని రేకుల షెడ్‌లోనే ఉంచాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఈ సమస్యను హోం మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లిన వెంటనే కేవలం పది రోజుల్లోనే రూ.75 లక్షల విలువైన అగ్నిమాపక వాహనాన్ని కేటాయించారని చెప్పారు.

**ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతో కష్టపడ్డాం...**హోం మంత్రి అనిత పనితీరును ఈ సందర్భంగా ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీ కోసం తామెంతో కష్టపడ్డామని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిబద్ధతతో పనిచేసిన అనిత, ఎన్ని కేసులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా తెలుగుదేశం పార్టీ కోసం నిలబడ్డారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమె సేవలను గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు కీలకమైన హోం శాఖ బాధ్యతలు అప్పగించారన్నారు. ప్రతి రోజూ రాష్ట్రంలో అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ, వాటన్నింటినీ సమన్వయం చేసుకుంటూ హోం మంత్రి అనిత సమర్థవంతంగా ముందుకు సాగుతున్నారని గొట్టిపాటి అభినందించారు. సమర్థవంతమైన వ్యక్తికి కీలక బాధ్యతలు అప్పగిస్తే ఎలా పని చేస్తారో అనిత పనితీరే నిదర్శనమన్నారు. అద్దంకి పర్యటనలో భాగంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, హోం మంత్రి అనిత సింగరకొండలో వేంచేసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఆర్థిక వృద్ధిలో రికార్డ్..

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దేశంపై అంతర్జాతీయ విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్, ఫిన్‌టెక్, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాల్లో చోటుచేసుకుంటున్న అభివృద్ధి దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గురువారం సెమీకాన్ ఇండియా 2026 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని ప్రసంగించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ప్రపంచం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, ఇటీవలి త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. ఇది మన ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతను చూపుతోంది. గడిచిన 15 రోజుల్లో జరిగిన పరిణామాలే దీనికి ఉదాహరణ" అని తెలిపారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపై చర్చ జరిగిందని, అలాగే దేశవ్యాప్తంగా దాదాపు 3,000 కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. ఈ కారిడార్లు దేశంలో సరుకు రవాణాను వేగవంతం చేసి, లాజిస్టిక్స్ రంగాన్ని మెరుగుపరచడమే కాకుండా తయారీ రంగానికి కొత్త ఊపు ఇస్తాయని వివరించారు. సెమీకండక్టర్ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. "భారత చిప్ పరిశ్రమ వేగంగా పుంజుకుంటోంది. త్వరలోనే 'భారత్ చిప్స్ ప్రపంచానికి వెళ్తాయి' అన్నది వాస్తవరూపం దాల్చనుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవలే ఒక ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ భారత్‌కు సావరిన్ రేటింగ్ అప్‌గ్రేడ్ ఇవ్వడం కూడా భారత ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన బ్రిక్స్ సదస్సులో ఏకాభిప్రాయంతో న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం కూడా అంతర్జాతీయంగా మన దేశానికి ఉన్న ఆమోదాన్ని స్పష్టం చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 'సెమీకాన్ 2.0' కార్యక్రమం ద్వారా దేశంలో సెమీకండక్టర్ల పర్యావరణ వ్యవస్థను ఆరు కీలక స్తంభాలపై నిర్మిస్తున్నామని తెలిపారు. చిప్ డిజైన్, యంత్రాలు-ముడి పదార్థాలు, ఫ్యాబ్‌లు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, నైపుణ్యాభివృద్ధి ఇందులో భాగమని వివరించారు.సెమీకండక్టర్ కార్యక్రమంలో భాగంగా తొలి దశలో 105కు పైగా స్టార్టప్‌లు పాల్గొన్నాయని, వాటిలో 20 స్టార్టప్‌లు వెంచర్ క్యాపిటల్ ఫండింగ్ ద్వారా రూ.800 కోట్ల నిధులను సమీకరించాయని మంత్రి వెల్లడించారు. సెమీకాన్ 2.0 కింద కనీసం 200 చిప్-డిజైన్ స్టార్టప్‌లు, కంపెనీలకు మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పదేళ్లలో 85,000 మంది డిజైన్ ఇంజనీర్లను తయారు చేయాలని లక్ష్యం పెట్టుకోగా, కేవలం నాలుగేళ్లలోనే 70,000 మందికి శిక్షణ పూర్తి చేశామని ఆయన సగర్వంగా ప్రకటించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 400కు పైగా యూనివర్సిటీలకు ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ (ఈడీఏ) టూల్స్ అందుబాటులో ఉన్నాయని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## మోదీ ఒక విజన్..

ఇక్కడి ప్రజలు వారణాసికి నేతను ఎన్నుకోవడమే కాదు... దేశానికి ఓ లీడర్‌ను అందించారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరుస్తున్నారు. ఎఖా అనేది అభివృద్ధి మంత్రం... ఈ మంత్రంతో దేశం అభివృద్ధి చెందుతోంది. ఎ అంటే వాద్నగర్, ఖ అంటే కాశీ,ా అంటే సెప్టెంబర్. ప్రజలకు సేవ చేస్తే.. దేశానికి సేవ చేయడమేనని ప్రధాని నరేంద్ర మోదీ నమ్ముతారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జేజేఎం, అమృత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. తాగునీటి కోసం ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనేది ప్రధాని కల. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదు... ఈ అంకెలు వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి-సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారు... ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు. నేరుగా రైతుల ఖాతాలకే నగుదును జమ చేస్తున్నారు."అని ముఖ్యమంత్రి అన్నారు.

**కోవిడ్ వ్యాక్సిన్ తో 140 కోట్ల ప్రజలను కాపాడారు :** "ప్రపంచంలోని వివిధ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్న సందర్భంలో నరేంద్ర మోదీ దేశానికి మంచి నాయకత్వం అందించారు. 140 కోట్ల మంది భారతీయులను కాపాడారు... వారికి ఇబ్బందులు కలగకుండా చేశారు. 200 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోసులను ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించిన ప్రధాని నరేంద్ర మోదీ కరోనా బారి నుంచి ప్రజలను కాపాడారు. 101 దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్లను ఉచితంగా సరఫరా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. విశ్వ మానవాళి సంక్షేమం కోసం డబ్బులు గురించి ఎలాంటి ఆలోచన చేయకుండా కోవిడ్ వ్యాక్సిన్లను నరేంద్ర మోదీ ఉచితంగా వివిధ దేశాలకు అందించారు. ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ గ్లోబల్ ఇలాంటి విధానాలతో మేకిన్ ఇండియా కాన్సెప్ట్ బలోపేతం అయ్యేలా చేశారు. గతంలో డిఫెన్స్ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం.. కానీ ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరాం. టెక్నాలజీని పూర్తి స్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే. స్పేస్, డ్రోన్, క్వాంటం, సెమీ కండక్టర్ టెక్నాలజీస్ వంటి వాటితో పాటు... రోబోటిక్స్ వంటి వాటిని ప్రధాని మోదీ అర్థం చేసుకోగలరు.. వాటి వల్ల యువతకు లబ్ది చేకూర్చగలరు. గతంలో యువత ఉద్యోగాల మీద ఆధారపడేవాళ్లు. కానీ ప్రధాని దూరదృష్టితో 2.20 లక్షల స్టార్టప్ ల ద్వారా యువతే ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకున్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత చేరారంటే దానికి ప్రధాని నరేంద్ర మోదీనే కారణం. అద్భుతమైన స్టార్టప్ ఎకో సిస్టం కలిగిన దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమం, సాధికారత కోసం ప్రధాని చేస్తున్న కృషి అపూర్వం.. భేటీ బచావో-భేటీ పడావో, లక్పతీ దీదీ వంటి పథకాలే దీనికి నిదర్శనం. ఉజ్వల పథకం క్లీన్ ఫ్యూయల్ అందిస్తుంది.. ముద్ర పథకం పెట్టుబడి సమకూరుస్తుంది.. స్వయం సహాయక సంఘాలు నమ్మకాన్ని పెంచుతున్నాయి. నారీ శక్తి అధినియం ద్వారా చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు ఇవ్వబోతున్నారు.. ఇది గేమ్ ఛేంజర్ కాబోతోంది."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**తిరుగులేని శక్తిగా భారత్ :** "ప్రపంచం ముందు భారత్ ను తిరుగులేని శక్తిగా నిలబెడడానికి కారణం ప్రధాని మోదీ. ఇటీవలే బ్రిక్స్ సదస్సును కూడా సమర్థవంతంగా నిర్వహించారు. వివిధ దేశాల అధినేతలు మన ప్రధాని నాయకత్వంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఎవరైనా దేశంపై దాడి చేయాలంటే భయపడేలా చేశారు... ఆపరేషన్ సిందూర్ ద్వారా ధీటైన జవాబుతో భారత్ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ను నిర్వహించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను అభినందిస్తున్నాను. నేను కూడా వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొన్నాను.. నన్ను నక్సలైట్లు టార్గెట్ చేశారు... వారికి నేనూ బాధితుణ్ణే. కానీ ఇప్పుడు దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని రూపుమాపారు... దటీజ్ నరేంద్ర మోదీ. దేశం మొత్తానికి ఒకే పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదే. దేశంలో కనెక్టివిటీ పెంచారు. భిన్న సంస్కృతులు, భిన్న భాషలు దేశంలో ఉన్నాయి.. కానీ దేశాభివృద్ధి, ఆత్మనిర్భరత అనేదే మన లక్ష్యం. సుస్థిరత వల్లే ఇది సాధ్యమవుతుంది. సుస్థిరత వల్ల నమ్మకం పెరుగుతుంది.. నమ్మకం వల్ల పెట్టుబడులు వస్తాయి.. పెట్టుబడులు వల్ల ఉద్యోగాలు సమకూరుతాయి.. అభివృద్ధి జరుగుతుంది. ఉద్యోగాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది. వందే భారత్ రైళ్లను ప్రారంభించారు.. బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయి. నదుల అనుసంధానం మాత్రమే ఇంకా పెండింగులో ఉంది... ఈ నదుల అనుసంధానం ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే సాధ్యమవుతుంది. బ్రహ్మపుత్ర, గంగ, మహానది, కావేరి, గోదావరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్. 25 ఏళ్ల పాటు కంటిన్యూగా పాలనలో ఉండడం మామూలు విషయం కాదు. దేశంలో.. ప్రపంచంలో కూడా ఈ విధంగా రాజ్యాంగ పదవిలో ఉండడం సాధ్యం కాదు. ప్రధాని నరేంద్ర మోదీ సమాజాన్ని చదివారు... చాలా నేర్చుకున్నారు... దానికి అనుగుణంగా పాలన చేపట్టారు. 2003లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగా నరేంద్ర మోదీ వైబ్రంట్ గుజరాత్ అనే కార్యక్రమం నిర్వహించారు.. ఇప్పుడది గ్లోబల్ బ్రాండ్ గా మారింది. నరేంద్ర మోదీ సారధ్యంలో అభివృద్ధి పట్టణాలకే కాదు... గ్రామీణ ప్రాంతాలకు చేరింది. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్.. సబ్ కా ప్రయాస్ ఇదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**త్రేతాయుగం...కలియుగం..** "కోట్లాది భక్తులు మహా కుంభమేళాకు వారణాసి వచ్చారు. మహా కుంభమేళాను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అద్భుతంగా నిర్వహించారు. సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న అయోధ్య రామ మందిరం నిర్మాణాన్ని పూర్తి చేశారు. కలగా ఉండే రామ మందిర నిర్మాణాన్ని నరేంద్ర మోదీ నిజం చేశారు. త్రేతాయుగ దైవమైన శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని భావిస్తున్నాం. వెంకన్న ఆలయ నిర్మాణానికి 10 ఎకరాలు కేటాయించాలి."అని సీఎం చంద్రబాబు యూపీ ముఖ్యమంత్రిని కోరారు.

**సభికులను ఇన్‌వాల్వ్ చేస్తూ సాగిన చంద్రబాబు ప్రసంగం :** సీఎం చంద్రబాబు హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించడంతో సభికుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రసంగం మొత్తం సభికులను ఇన్‌వాల్వ్ చేస్తూ సాగడంతో పలుమార్లు పెద్ద ఎత్తున చప్పట్లు, హర్షధ్వానాలు వినిపించాయి. రామజన్మభూమి నుంచి ఆపరేషన్ సింధూర్ వరకు వివిధ అంశాలను ప్రస్తావిస్తూ, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ఆయన వివరించారు. ఆజ్ మే కాశీకే పవిత్ర ధర్తీ పర్ ఖడా హూ... యే మేరేలియే గర్వ్ కా క్షణ్ హై అంటూ సీఎం చంద్రబాబు హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇక ప్రసంగం మధ్య మధ్యన దేశ్ బదల్ రహా హై, దేశ్ ఆగే బఢ్ రహా హై, నయా భారత్ హై.... ఆత్మ నిర్భర్ భారత్ హై అంటూ వ్యాఖ్యానించారు. చివరిలో ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్, వికసిత్ భారత్... యహీ హమారా సంకల్ప్ హై అంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి సభికుల నుంచి అతిథుల నుంచి ప్రశంసలు లభించాయి. తన ప్రసంగం ప్రారంభానికి ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు చాలా అద్భుతంగా మాట్లాడారు... వెరీ వెల్.. వెరీ వెల్ అంటూ ప్రశంసించారు. చంద్రబాబు ప్రసంగానికి చప్పట్లతో అభినందనలు తెలపాలని సభికులను కోరారు. దీంతో రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ హర్షధ్వానాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తన కుటుంబానికున్న అనుబంధాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన తండ్రి, దివంగత రామ్‌విలాస్ పాశ్వాన్‌కు చంద్రబాబు అత్యంత సన్నిహితుడని, తన తండ్రి కష్టసుఖాల్లో ఆయనకు అండగా నిలిచారని గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

**ప్రత్యేక పూజలు..**వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాశీ విశ్వనాథుడిని కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్ర జలాలతో కాశీ విశ్వేశ్వరుణ్ణి అభిషేకించారు. కాశీ విశ్వనాథుని ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ యాత్ర చేపడుతున్న వారికి కేంద్ర మంత్రులు, యూపీ సీఎంతో కలిసి ప్రసాదాన్ని పంచి పెట్టారు. సభ అనంతరం సేవా సంకల్ప్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

## రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం

ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడుతూ ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ క్షేత్రస్థాయి కార్యాచరణ చేపడుతుందని, త్వరలోనే తాను స్వయంగా కరవు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.

## సేవే లక్ష్యంగా.. 2,600 వైద్య శిబిరాలు

మోదీ జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజలకు సేవ చేయడం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రాష్ట్రంలో తొలి వైద్య శిబిరాన్ని గురువారం కృష్ణా జిల్లా గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి ప్రారంభించి మాట్లాడారు.

గ్రామస్థాయి నుంచే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద కుటుంబాలకు వైద్య రక్షణ కల్పించడంతో పాటు వృద్ధులకు కూడా ఆరోగ్య భద్రతను విస్తరించారని చెప్పారు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం, అవసరమైన వారికి చికిత్స అందించడం, తదుపరి వైద్య సేవలను కొనసాగించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. జన ఔషధి కేంద్రాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు మందులు అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు.

రాష్ట్రంలో 60 ఆసుపత్రుల ఉన్నతీకరణకు ప్రతిపాదనలు అందాయని మంత్రి చెప్పారు. గన్నవరం ఏరియా ఆసుపత్రిలో వచ్చే బడ్జెట్‌లో ట్రామా కేర్, డయాలసిస్ కేంద్రం ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రధానమంత్రి జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకు పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం మంచి సంప్రదాయమని మంత్రి అన్నారు. వైద్య శిబిరాలతో పాటు రక్తదానం, ఆరోగ్య



అవగాహన, ఇతర ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం పనిచేయడమే నిజమైన ప్రజా సేవ అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

కేంద్రం అందిస్తున్న సహకారాన్ని రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో అడుగుపెట్టిన నాటి నుంచి పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి నేరుగా అందేలా చర్యలు చేపట్టారని చెప్పారు. పారదర్శక పాలనతో పాటు దేశ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారని వివరించారు

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కుటుంబాలను బలోపేతం చేయడానికి మార్గమని భావించి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, రుణ సదుపాయాల ద్వారా మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి కనీస మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి ' పథకం (ఉచిత బస్సు ప్రయాణం) ద్వారా మహిళలకు అందుతున్న ప్రయోజనాలతో ఆసుపత్రుల్లో ఓపీ కూడా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు, ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, వైద్య శిబిరాల నిర్వహణ రాష్ట్ర పర్యవేక్షకుడు డాక్టర్ సతీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026




# ఆయుర్వేద వైద్యంతో ఆరోగ్య పరిరక్షణకు భరోసా

## జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం.. 515 మందికి వైద్య పరీక్షలుప్రజలకు ఉచిత ఓపీ, ఐపీ సేవలు అందిస్తున్నాం: డా. పి. జగదీష్





ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని "రేపటి ఆరోగ్యం కోసం ఆయుర్వేదం" అనే నినాదంతో ప్రజలకు ఆయుర్వేద వైద్యం, ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య సేవలు అంది స్తున్నట్లు విజయవాడ డా. ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. పి. జగదీష్ తెలిపారు.కార్యక్రమాల్లో భాగంగా గురువారం సత్యనారాయణపురంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండ పం వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని డా. జగదీష్ తెలిపారు. మొత్తం 515 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా ఆయుర్వేద వైద్య సలహాలు అందించినట్లు చెప్పారు.కీళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, పైల్స్, చర్మ వ్యాధులు, మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు తదితర అనారోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేసినట్లు తెలిపారు. యుష్ శాఖ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు విజయవాడలోని డా. ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి, డా. నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డా. జగదీష్ వివరించారు.బందరు రోడ్డులోని శ్రీ ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద వంద పడకల ఆసుప త్రిలో అన్ని రకాల రోగులకు నిష్ణాతులైన ఆయుర్వేద వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉచిత ఓపీ, ఐపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ టి. బల్లయ్య మాట్లాడుతూ, వందేళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.వైద్య శిబిరంలో ఆసుపత్రి సీనియర్ వైద్యులు డా. లక్ష్మి శుభద్ర, డా. భాగ్యలక్ష్మి, డా. డి. పద్మజ, వైద్యులు డా. మురళీ బాబు, డా. శేషన్న, డా. ఎం. లత, డా. కమల కుమారి, పీజీ వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు తదితరులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు నేషనల్ మెడికల్ అసోసియేషన్, శ్రీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం కమిటీ నిర్వాహకులు సహకరించారు. వారి సహకారానికి ఆసుపత్రి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# కాణీపాకం వినాయక స్వామికి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఇంద్రకీలాద్రి క్షేత్ర ఈవో శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

కాణీపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం నుండి ఈరోజు పట్టువస్త్రాలు సమర్పించడమైనది.ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ),కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్, అర్చకులు, ట్రస్ట్ బోర్డు మెంబర్స్, వైదిక కమిటీ సభ్యులు గురువారం ఉదయం పట్టు వస్త్రాలు సమర్పించారు. చైర్మన్, కార్య నిర్వాహణాధికారి, సిబ్బందికు కాణీపాకం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గా ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు కోట రవి కుమార్, ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాస శాస్త్రి, వైదిక కమిటీ సభ్యులు వి. శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.






# దేవస్థానం నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఎదుట దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించారు. నూతన దుకాణాలలో అధికారులు, నాయకులు, లీజుదారులతో కలిసి పూజలు చేసి దుకాణాలను లీజుదారులకు అప్పగించారు. కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరువోలు బుచ్చిరాజు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి, బీజేపీ జిల్లా నాయకులు వేములపల్లి శ్రీహరి, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, బీజేపీ మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, తాళ్లూరి హరి హరప్రసాద్, శోభిల ఏడుకొండలు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, తహసీల్దార్లు ఎస్.భవానీ, హరనాధ్, ఎంపీడీఓ స్వర్ణభారతి, ఎంపీటీసీ కొమ్ము పవన్, దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, మాజీ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, సొసైటీ చైర్మన్లు కోసూరు నాగమల్లేశ్వరరావు, బళ్ళ సీతారాంప్రసాద్, కూటమి నాయకులు బాదర్ల లోలాక్షు నాయుడు, మెరకనపల్లి నరేష్, కూరేటి రాఘవ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ వర్ల రామయ్య కి యేమినేని రచనలు అందజేత

## సామజిక చైతన్య రచనలు రమణ ఇంకా ఎన్నో రాయాలి:ఎమ్మెల్సీ వర్ల రామయ్య



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

సామాజిక చైతన్య రచనలు యేమినేని వెంకట రమణ మునుముందు ఇంకా ఎన్నో రాయాలని ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఆకాంక్ష వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టు, నవ్యంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ ఎమ్మెల్సీ వర్ల రామయ్య ని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యేమినేని వెంకట రమణ తాను రచించిన "జర్నలిస్టుగా నా జ్ఞాపకాల సవ్వడి" (మూడు దశబ్దాల యాదార్ధ గాధల సమాహారం), రమణియం పుస్తకాలు ఎమ్మెల్సీ వర్ల రామయ్య కి అందజేశారు. నేరాలు ఘోరాలు ఎందుకు జరుగుతున్నాయి నియంత్రణ మార్గాలు రమణ వివరించిన తీరు బాగుందని అలాగే సామాజిక ఇతి వృత్తాలతో కూడిన రమణియం ఇంకా ఇంకా బాగుందని ఇలాంటి సామాజిక చైతన్య రచనలు ఇంకా ఇంకా రాయాలని వర్ల రామయ్య అన్నారు.

# కెనడా వేదికపై జిల్లా కీర్తి చాటేందుకు సిద్ధమైన కృపారావు



## అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక.. కలెక్టర్ చొరవతో రూ.లక్ష ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: కెనడాలో జరగనున్న కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపి యన్‌షిప్‌లో పాల్గొనేందుకు ఎన్‌టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన క్రీడాకారుడు సంకు కృపారావు సిద్ధమవుతున్నారు. అంతర్జాతీయ వేదికపై పతకం సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. అయితే అంతర్జాతీయ పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం కృపారావు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను ఆశ్రయించారు. క్రీడా కారుల ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో కలెక్టర్ వెంటనే స్పందిం చారు. కలెక్టర్ చొరవతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శిగా ముందుకు వచ్చిన సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను కృపారావుకు ఆర్థిక సహాయం అందిం చేలా అనుసంధానించారు. సంస్థ అందించిన రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని గురువారం కలెక్టర్ కార్యా లయంలో క్రీడాకారుడి కుటుంబ సభ్యులకు కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కృపారావుకు సహాయం అందిం చేందుకు ముందుకు వచ్చిన సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కృతజ్ఞతలు తెలి పారు. ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కృపారావు, కెనడాలో జరిగే ఛాంపియన్‌షిప్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకం సాధిం చాలని ఆకాంక్షించారు. ఆయన విజయంతో ఎన్‌టీఆర్ జిల్లా పేరు అంతర్జాతీయ క్రీడా వేదికపై మార్మోగాలని కోరుకున్నారు.కార్యక్రమంలో సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జీఎం కె. మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పొదుపు అలవాటు పెంపొందించాలి

మచిలీపట్నం ప్రజాభూమి (ప్రతినిధి):

కృష్ణా జిల్లాలో పదేళ్లు పైబడిన ప్రతి విద్యార్థిలో చిన్ననాటి నుంచే పొదుపు అలవాటును పెంపొందించడంతో పాటు ఆర్థిక వ్యవహారాలపై అవగాహన కల్పించేందుకు తపాలా శాఖ మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.మచిలీపట్నంలోని సీపీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డీకే బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తపాలా పొదుపు ఖాతాల పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు, మచిలీపట్నం డివిజన్ తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల పేర్లపై తపాలా పొదుపు ఖాతాలను ప్రారంభించి, వాటికి సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. చిన్న వయస్సు నుంచే క్రమబద్ధమైన పొదుపు అలవాటును పెంపొందించడం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక క్రమశిక్షణతో పాటు డబ్బు నిర్వహణపై ప్రాథమిక అవగాహన పెరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఆర్థిక వ్యవహారాలపై అవగా హన కల్పించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. చిన్న వయస్సులోనే పొదుపు ప్రాధాన్యతను తెలియజేయడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయవచ్చని పేర్కొన్నారు.కృష్ణా జిల్లాలోని మరిన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులకు పొదుపు ప్రాధాన్యత, ఆర్థిక వ్యవహారాలపై అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.




# విశ్వబ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ



## త్వరలో 'ఆదరణ-3' పునఃప్రారంభం.. ఆధునిక పనిముట్ల పంపిణీ వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛను అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం: కమ్మరి పార్వతి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, సమగ్ర ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతి తెలిపారు.విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేవశిల్పి విరాట్ విశ్వకర్మ భగవాన్ రాష్ట్ర స్థాయి జయంతోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమ్మరి పార్వతి మాట్లాడుతూ, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా బలోపే తం చేసేందుకు ప్రభుత్వం త్వరలో 'ఆదరణ-3' పథకాన్ని పునఃప్రారంభించి ఆధునిక పనిముట్లను పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు.ఆధునిక సాంకేతిక పరిక రాలు అందుబాటులోకి రావడం ద్వారా సంప్రదాయ వృత్తిదారుల వృత్తి సామర్థ్యం, ఆదాయ అవకా శాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛను మంజూరు చేయాలన్న అంశాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సహకారం అందిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో 25 లక్షలకు పైగా ఉన్న విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగాలని కమ్మరి పార్వతి పిలుపునిచ్చారు. సమాజం ఏకతాటిపైకి వచ్చినప్పుడే తమ సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తగిన గుర్తింపు, చట్టసభల్లో ప్రాతినిధ్యం సాధించే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్ పాలకమండలి డైరెక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ, సృష్టి నిర్మాణంలోనూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లోనూ విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. వాస్తు, శిల్పకళలకు శాస్త్రీయ దృక్పథాన్ని జోడించి నాగరికత అభివృద్ధికి విశ్వకర్మలు విశేషంగా దోహదపడ్డారని తెలిపారు.

రాష్ట్ర బీసీ సంక్షే మ శాఖ ఎక్స్-అఫిషియో సెక్రటరీ టు గవర్న మెంట్ ఎస్. సత్యనారాయణ మాట్లాడు తూ, స్వర్ణకారులు, వడ్రంగులు, కాంస్యకారులు, కమ్మ రులు, శిల్పకారులు సంప్రదాయ వృత్తుల ద్వారా సమాజ అభివృద్ధికి కీలకంగా నిలిచారని తెలిపారు.బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విశ్వబ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ వృత్తులకు ఆధునిక సాంకేతికతను జోడించి ఆర్థికంగా ఎదగాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని కూడా వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన చైర్మన్ పేరేపి ఈశ్వర్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ భీమశంకర్, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ గౌరవ డైరెక్టర్లు, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ముందుగా దేవశిల్పి విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ప్రజాభూమి

**ఏలూరు, పశ్చిమగోదావరి** 4

శుక్రవారం 18 సెప్టెంబరు 2026


## మిర్చి రైతులకు యూరియా అందించాలి

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.



ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

మిర్చి రైతులకు తక్షణమే యూరియా అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం ఏలూరు అన్నే భవనంలో యూరియా సమస్యపై ఆయన మాట్లాడారు. కుకునూరు,వేలేరుపాడు మండలాల్లో మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు యూరియా అందించకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముంపు ప్రాంత మండలాల భూములకు పరిహారం చెల్లించాము అనే పేరుతో ఆ ప్రాంతంలో ఎరువుల ఆన్లైన్ బుకింగ్ ను నిలిపివేయడం దారుణమని విమర్శించారు. పంటలు సాగు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యం లో రైతులు మిర్చి సాగుకు సన్నద్ధమయ్యారని, వారికి మరో జీవనోపాధి లేదని ఈ పరిస్థితుల్లో మిర్చి పంట సాగు చేసుకుంటున్న రైతులకు ఆధార్ కార్డు ఆధారంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి ఎకరా సాగుకు 6నుండి 10 బస్తాల వరకు యూరియా అవసరం ఉంటుందని చెప్పారు. జిల్లాలో యాప్ ద్వారా ఎరువులు అమ్మకాలు వలన కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో పంటల సాగుకు అవకాశం లేదని, పంటలు సాగు చేసుకునే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వమే ఎరువులు అందించకుండా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రైతులకు, కౌలు రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచి అందించాలని కోరారు. రైతులకు ఎరువులు అందించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## అధిక సంఖ్యలో గోల్డ్ కలర్ వినాయక విగ్రహానికి భక్తుల పూజలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గోల్డ్ మార్కెట్ వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన పంచ ముఖ గోల్డ్ కలర్ వినాయక విగ్రహానికి గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. విగ్రహం గోల్డ్ కలర్ లో ఉండడం తో ఈ విగ్రహం దర్శించుకోవడానికి భక్తులు ఆసక్తి చూపుతున్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు షేట్ తుకారం, కాదా శ్రీనివాస్, వింజరపు విజయ్, కంది శ్రీనివాస్, కలిశెట్టి మోహన్, శ్రీ క్షీరారామ సువర్ణ వర్తక సంఘం అధ్యక్షులు మామిడి బాబు, ప్రధాన కార్యదర్శి బలబద్ర వీర వెంకట సత్యనారాయణ, కోశాధికారి సోలంకి రాజేంద్ర కుమార్ మరియు సభ్యులు ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 22 అఖండ అన్న సమారాధన, 23న లడ్డు పాట, 24,25 లో సినిమాలు, 26న స్వామివారి ఊరేగింపు నిమజ్జన కార్యక్రమం ఉంటుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## రోజురోజుకు పెరుగుతున్న ఉల్లిపాయ ధరలు.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.



ఉల్లిగడ్డ ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్యుల వంటింటి బడ్జెట్ కుదేలవు తోంది. నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధరలు భారీగా పెరగడంతో మార్కెట్కు వెళ్లిన గృహిణులు ధరలు చూసి బెంబేలెత్తుతున్నారు. పది రోజుల క్రితం కిలో ఉల్లి 50 నుంచి 60 రూపాయలు ఉండగా, ప్రస్తుతం మంచి నాణ్యత కలిగిన ఉల్లి 70 నుంచి 80 రూపాయల వరకు చేరింది. ఈ ధరల పెరుగుదల సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఇలా పెరుగుతూ పోతే కొ న్ని రోజుల్లో 100 రూపాయల అవ్వవచ్చునని వ్యాపార వర్గాల వారు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో మళ్లీ రైతు బజార్ల దగ్గర సామాన్య ప్రజలు ఉల్లిపాయలు కోసం క్యూ కట్టాల్సి వస్తుం దేమోనని సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం, ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

బడుగువానిలంకలో గ్రామస్థాయి దివ్యాంగుల కమిటీ ఏర్పాటు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం దివ్యాంగుల హక్కుల చట్టంతో పాటు దివ్యాంగులకు ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పారా సంస్థ సీబీఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లాంప్ సంస్థ కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ రిసోర్స్ పర్సన్గా పాల్గొని దివ్యాంగుల హక్కు లు, ప్రభుత్వ పథకాలు, రైలు-బస్సు ప్రయాణ రాయితీలు, రూ.15 వేల పింఛన్కు సంబం ధించిన అర్హత నిబంధనలు, దివ్యాంగుల పిల్లల కోసం మండల స్థాయిలో నిర్వహిస్తున్న భవిత సెంటర్ ప్రత్యేక పాఠశాల సేవలు తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అనం తరం గ్రామస్థాయిలో దివ్యాంగుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 48 మంది దివ్యాంగులు, దూలం రాంబాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం



మండలంలోని పులిరాముడుగూడెంకు చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు నిస్సహాయ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ముంజులూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుచున్న కెచ్చెల గణేష్ రెడ్డి పుట్టినప్పటి నుండి మూగ చెవిటి కాగా, నాలుగవ తరగతి చదువుతున్న కెచ్చెల రామచంద్రారెడ్డి తల్లి తండ్రి లేని విద్యార్థి. వీరిద్దరికీ సున్నం నాగేశ్వరరావు గురువారం ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ నిస్సహాయులైన విద్యార్థులకు తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావించానని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. దిలీప్ కుమార్, సహోపాధ్యాయురాలు ఎల్.అనుపమ, కెచ్చెల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పొడియం బుల్లెబ్బాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో హుందాతనానికి ప్రతీక ఆళ్ల నాని

- నాని కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటాం.
- ఆళ్ల నాని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మంత్రి నారా లోకేష్.





ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్థివదేహానికి మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. గురువారం ఏలూరులోని ఆళ్ల నాని నివాసానికి చేరుకున్న లోకేష్.. ఆళ్ల నాని పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. "ఆళ్ల నాని మృతి బాధాకరం. ఆంధ్ర రాష్ట్రం ఒక మంచి వ్యక్తిని కోల్పోయిం ది. నాని అన్న మంత్రిగా ఉన్న సమయంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నాను. సభలో అనేక అంశాలపై ఆయనతో చర్చించేవాడిని. అయితే ఏనాడూ వ్యక్తిగత విమర్శలకు వెళ్లకుండా హుందాతనంగా ఆయన వ్యవహరించేవారు" అని లోకేష్ తెలిపారు. "రాజకీయాల్లో రాజనీతి ఉండాలని బలంగా నమ్మిన వ్యక్తి ఆళ్ల నాని అన్న. వ్యక్తిగత దూషణలకు ఆయన ఎప్పుడూ దూరంగా ఉండేవారు, ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సమస్యల గురించి మాట్లాడేందుకే ఉపయోగించాలనే భావనతో ఆయన ఉండేవారు" అని చెప్పారు.

"ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ఆళ్ల నాని సమాజానికి చేసిన సేవలు చరస్మరణీయం. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకోవాలి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజలకు సేవ చేయాలని, నమ్ముకున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి నాని అన్న" అని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీలో ఆళ్ల నాని చేరిన సమయంలో తాను ఆయనతో చెప్పిన విషయాలను మంత్రి గుర్తుచేశారు. "ఐదు సంవత్సరాలుగా మిమ్మల్ని దగ్గరుండి చూసిన వ్యక్తిని. మీరు ఎప్పుడూ లక్ష్మణ రేఖ దాటే వ్యక్తి కాదు. క్రమశిక్షణ అనే పాఠశాల మీది. మీలాంటి వ్యక్తులు రాజకీయాల్లో నడు చుకునే తీరును చూసి మాలాంటి యువత రాజకీయాల్లోకి రావాలని చెప్పాను" అని లోకేష్ తెలిపారు. అలాంటి మంచి వ్యక్తి ఈరోజు తమ మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆళ్ల నాని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాని కుటుంబ సభ్యులకు తన ప్రగా ఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో ఆళ్ల నాని అంత్యక్రియలు జరుగుతున్నాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి అక్కడే ఉండి అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పా ట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ తరపున ఆళ్ల నానికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, డా. నిమ్మల రామానాయుడు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషో ర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఏపీ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీఎస్ఆర్టీసీ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏపీ భవన నిర్మాణ, ఇతర నిర్మాణాల కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అభివృద్ధికి మోదీ నాయకత్వమే బలం

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా మాసోత్సవాల ప్రారంభం.. రోగులకు పాలు, పండ్లు, రొట్టెల పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపేట మండల కన్వీనర్ పాలూరి జయప్రకాశ్ నారాయణ (జేపీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, బీజేపీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి పాలూరి సత్యానందం ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ముందుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కేక్ను ప్రజాప్రతినిధులు కలిసి కట్ చేసి మోదీ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, దేశం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వమే కారణమని పేర్కొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ సమర్థవంతమైన పాలన అందించి దేశాన్ని ముందుకు నడిపిం చిన నాయకుడు మోదీ అని అన్నారు. జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన భారత నిర్మాణం కోసం మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పాలూరి సత్యానందం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహించే సేవా మాసోత్సవాల్లో ప్రతిరోజూ ఒక సేవా కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు.

కార్యక్ర మంలో పాల్గొన్న కూటమి నాయకులు, కార్య కర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు కంఠంశెట్టి చంటి, టీడీపీ మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, బూసి జయలక్ష్మి భాస్కర్రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొలకోటి వెంకటేశ్వరరావు, మందపల్లి దేవస్థానం డైరెక్టర్ కోటిపల్లి సుబ్రహ్మణ్యం తదితర బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గోపాలపురం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, విద్యా సామగ్రి పంపిణీ

ఐహెచ్ఎమ్ఎస్ సంస్థ సహకారంతో 40 క్రీడా దుస్తులు, ఎన్ఎమ్ఎమ్ఎస్ విద్యార్థులకు విద్యా సామగ్రి శుభదిన భోజన ఏర్పాటు.





ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

విద్యార్థుల క్రీడా ప్రతిభతో పాటు విద్యా ప్రగతిని ప్రోత్సహించే ఉద్దేశంతో గోపాలపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (జెడ్పి పిజీహెచ్ఎస్)లో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల శారీరక విద్యా ఉపాధ్యాయురాలు (పీడీ) మోటూరి వాణి ఫణి దుర్గ, భర్త జి. సుబ్రహ్మణ్యం, విశాఖపట్నంలోని ఐక్లీన్ హాల్లో మెటల్ సిస్టమ్స్ (ఐహెచ్ఎమ్ఎస్) సంస్థ సహకారంతో విద్యార్థులకు 40 స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారు. అలాగే ఎన్ఎమ్ఎమ్ఎస్ విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం శుభదిన భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెవ్వూరి పద్మజ మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటుగా నిలిచిన జి. సుబ్రహ్మణ్యం, ఐహెచ్ఎమ్ఎస్ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ ఎమ్ సి) సభ్యులు, విద్యార్థులు కూడా వారికి అభినం దనలు తెలియజేశారు. మండల విద్యాశాఖా ధికారులు ఆర్. నాగ కుమార్, బి. శ్రీనివాసరా జు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.



దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా గురువారం జడ్పీ హైస్కూల్ సెంటర్లోని భారతీయ జనతా పార్టీ జెండా స్థూపం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు కోసూరు నరేష్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రధాని మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోసూరు నరేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మోడీ సమర్థవంతమైన నాయకత్వంతో 2047 వికసిత్ భారత్ లక్ష్యం తప్పక నెరవేరుతుందని అన్నారు. ప్రపంచ దేశాలకు దిశా నిర్దేశం చేయగల స్థాయికి దేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత మోడీకి దక్కుతుందన్నారు. మోదీ భారతదేశానికే కాక ప్రపంచానికే నాయకత్వం వహించగల శక్తి సామర్థ్యాలు గల వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ, స్టేట్ మోర్చా సెక్రటరీ వంకా కాంచనమాల, జిల్లా ఎస్సీ మోర్చా సెక్రటరీ గూట్ల ధర్మరాజు, యువ నాయకులు నందిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలి: సీడీపీవో గజలక్ష్మి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

గర్భిణీలు, బాలింతల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీవో గజలక్ష్మి పిలుపునిచ్చారు. రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్లో మండల స్థాయి "మన అంగన్వాడీ - మన బాధ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్వైజర్ చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గజలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని వివరించారు. ప్రభుత్వం ఐవీఆర్ కాల్స్ ద్వారా అందిస్తున్న ఆరోగ్య సూచనలను గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా తెలుసుకుని పాటించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఏవైనా లోపాలు లేదా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల కల్యాణి, లావకుమారి, సఫీయా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, డాక్టరేట్ పొందిన అధ్యాపకుడికి ఘన సన్మానం

రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సత్కారం.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత డాక్టర్ యనుముల విశ్వకనకం, ఇటీవల డాక్టరేట్ పొందిన డాక్టర్ అంబటి రామారావును కళాశాల అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించింది. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనకిరెడ్డి, కార్యదర్శి కొవ్వూరు నరేష్ కుమార్ రెడ్డి, సభ్యులు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా డాక్టర్ యనుముల విశ్వకనకం (బోటనీ జూనియర్ లెక్చరర్) రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. అలాగే ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ అంబటి రామారావు ఇటీవల డాక్టరేట్ పొందడంతో కళాశాల అభివృద్ధి కమిటీ వారిని ప్రత్యేకంగా సత్కరించింది. ఈ సందర్భంగా చైర్మన్ పోతంశెట్టి కనకిరెడ్డి మాట్లాడుతూ, కళాశాల ప్రతిష్ఠను రాష్ట్రస్థాయిలో నిలబెట్టిన డాక్టర్ యనుముల విశ్వకనకం, డాక్టర్ అంబటి రామారావులు విద్యార్థుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యదర్శి కొవ్వూరు నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి విశిష్ట గుర్తింపు పొందిన అధ్యాపకులు రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండటం కళాశాలకే కాకుండా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు గర్వకారణమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ యనుముల విశ్వకనకం ఇప్పటికే మదర్ థెరిసా గోల్డ్ మెడల్, లండన్ యూనివర్సిటీ నుంచి ఎక్సలెంట్ ఎడ్యుకేషనిస్ట్ అండ్ రీసెర్చ్ అవార్డు, గ్లోబల్ అచీవ్‌మెంట్ అవార్డు, బయోగ్రఫీ ఆఫ్ ఇండియా అవార్డుతో పాటు ఇటీవల ఆగస్టు 26న మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా స్థాయి అవార్డు సహా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాస్, జక్కంపూడి రామకృష్ణ, పెచ్చేటి చిన్నారావు, న్యాయవాది కొవ్వూరి వెంకటరెడ్డి, కంచర్ల మాణిక్యాలరావు, పీటీఏ సభ్యులు పి. రామ్మోహన్ రావు, జి. జయలక్ష్మి, పి. అమరావతి, అధ్యాపకులు టి. రాకేష్, జి.వి. రమణతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 18 సెప్టెంబరు 2026

# సీఎం చంద్రబాబు ఆదేశాలతో అర్హులకు అందకుండా పోతున్న పింఛన్లు

- గగ్గోలు పెడుతున్న వితంతు, వృద్ధాప్య పింఛన్ దరఖాస్తుదారులు
- తక్షణమే స్ప్లిటింగ్, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సౌకర్యం కల్పించాలని వినతి
- ఎగ్గొట్టడానికి ఎత్తుగడ అంటున్న వైసిపి నేతలు
- తాసిల్దార్, ఎంపీడీవోల ద్వారా ప్రతి అర్హుడికి పింఛన్లు అందించాలి



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పథకాల లబ్దికోసం కోసం కుటుంబాలు విడగొట్టొద్దని హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సౌకర్యం నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో నిజమైన లబ్ధిదారులు వేలాది మంది సామాజిక పింఛన్ ల కు అర్హులు దూరమైపోతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీంతో అర్హులైన పింఛన్ దరఖాస్తుదారులు కూటమి ప్రభుత్వంలో న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి హయంలో ఇలాంటి మెలికలు ఏమి పెట్టకుండా ఎక్కడ లబ్ధిదారుల పేర్లు కలిసిపోతే వారిని వేరు చేసి మరి పింఛన్లు ఇచ్చి న్యాయం చేసి మంచి పేరు తెచ్చుకున్నారని పలువురు దరఖాస్తుదారులు అంటున్నారు.

**నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది ఇలా ::**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అడవి పాలెం గ్రామంలో ఒక మహిళ భర్త మరణించగా, కొన్నాళ్లకు ఆమె కుమార్తె భర్త కూడా మరణించాడు. దీంతో ఆ కుటుంబంలో ఇద్దరు వితంతు పింఛన్ లు పొందడానికి అర్హులైనప్పటికీ ఒకే రేషన్ కార్డులో వారి ఇద్దరి పేర్లు ఉండిపోవడంతో ఒక్కరికే అవకాశం కలిగింది. ఒకరికి పింఛను అందకుండా పోయింది. ఇలాంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కూడా చోటు చేసుకుంది. ఇలాంటి దారుణ పరిస్థితులు లో మ్యాపింగ్ చేయించకుండా చేయడం సీఎం చంద్రబాబు కి ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు ఒక సారి తమ బాధ అనుభ విస్తే తెలుస్తుంది అని ఆ బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఇక్కడ ఎవరి కుటుంబం వారిదైనా కుటుంబం పోషణకు దుర్భరమైన బ్రతుకు కావడంతో వారు తీవ్ర మనోవ్యధ కు గురవుతున్నారు. ఇలాంటి కేసులు రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగా ఉన్నాయి. ఇక పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు రూరల్ గ్రామంలో ను అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా వందల గ్రామ, పట్టణాల్లో నిరుపేదలైన తల్లిదండ్రుల కుమార్తె వివాహం దశాబ్ద కాలం క్రితమే జరిగి ప్రభుత్వ ఉద్యోగం లేకుండా హోం మేకర్ అయినప్పటికీ ఆమె భర్త ఉద్యోగం ఉంటే నిరుపేద తల్లిదండ్రుల కుటుంబంలో కుమార్తె కుటుంబం కలిపి వేయడంతో ఇక్కడ నిరుపేదలైన తల్లిదండ్రులకు సామాజిక పింఛన్ అర్హులు కాకుండా పోతున్నారు. అదే గనుక హౌస్ మ్యాపింగ్, స్ప్లిటింగ్ సౌకర్యం ఉంటే ఇక్కడ నిరుపేద వృద్ధులకు కూడా న్యాయం జరిగేదని, సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆదేశాలు తమకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎగ్గొట్టడానికి ఎత్తుగడ అంటున్న వైసిపి నేతలు:**

సామాజిక పింఛన్లు ఇవ్వాలనుకున్నప్పుడు పూర్తిస్థాయిలో అందరినీ అనగా 100% దరఖాస్తుదారులను సంతృప్తిపరిచే విధంగా ఉండాలే తప్ప ఇలాంటి మెలికలు పెట్టి కొందరికి అవకాశం కల్పించడం కూటమి ప్రభుత్వానికి తగదని పలువురు వైసీపీ నాయకులు విమర్శిస్తున్నారు.. ఇదంతా కేవలం కొందరిని వడపోసి, ఎగ్గొట్టడానికి చేస్తున్న పని తప్ప మరేమీ కాదని అంటున్నారు. కొంతమందికే ఇస్తామని మిగతావారికి ఎగ్గొడతామని బహిరంగం గా చెప్పాలి తప్ప, ఇలా హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ పేరుతో మెలికలు పెట్టి నిలిపి వేయడం తగదని వైసిపి నాయకులు పలువురు అంటున్నారు. అదే వైసిపి ప్రభుత్వం అయితే ఎవరికీ అన్యాయం జరగకుండా స్ప్లిటింగ్, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సౌకర్యం కల్పించి మరి న్యాయం చేసే వారిమని వైసీపీ నేతలు చెప్పడం గమనార్హం.

**పించన్ దరఖాస్తుదారులకు స్ప్లిటింగ్ సౌకర్యంఅయిన కల్పించాలి:**

సామాజిక పింఛన్లు అర్హులైన వారు అందరికీ అందించే విధంగా స్ప్లిటింగ్ ఆప్షన్ సౌకర్యం అయినా కల్పించాలని అర్హులు అయిన దరఖాస్తుదారులు కోరుతున్నారు. లేదంటే హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ కొనసాగించాలని కోరుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఈ సౌకర్యం కల్పించి అర్హులందరికీ పింఛన్లు అందేలా అవకాశం కల్పించారని అంటున్నారు. అవకాశం కల్పించకపోతే ఎంతోమంది అర్హులైన వారు సామాజిక పింఛన్లకు అందకుండా పోతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అర్హులందరికీ కూటమి ప్రభుత్వంలో కూడా పింఛన్లు అందాలంటే తప్పనిసరిగా స్ప్లిటింగ్, సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. కావున సీఎం చంద్రబాబు నాయుడు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**తాసిల్దార్, ఎంపీడీవోల ద్వారా ప్రతి అర్హుడికి పింఛన్ దారులను ఎంపిక చేయాలి :**

సామాజిక పింఛన్లకు అర్హత కలిగిన పేదల పేర్లు పొరపాటున ఉద్యోగుల రేషన్ కార్డులో కలిసిపోవడం, ఒకే రేషన్ కార్డు కుటుంబములో ఇద్దరు సామాజిక పింఛన్లకు అర్హులైన వారున్నప్పటికీ పింఛను దరఖాస్తులు తీసుకోవడం లేదు. దీంతో వేలాదిమంది అర్హులైన వారు పింఛన్లకు నోచుకోకుండా కోల్పోతున్నారు. అందువల్ల నిజమైన అర్హులైన పింఛన్ లబ్ధిదారులను గుర్తించడానికి ఎంపీడీవో, తాసిల్దార్ల నేతృత్వంలో ఎంపిక చేయాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు.

అవసరమైతే అనర్హులను కూడా తనిఖీలో తొలగించి ఎవరికి ఇబ్బంది ఉండదని పలువురు అంటున్నారు. దీనికోసం గడువును కూడా ఈ నెలాఖరు వరకు కనీసం పెంపుదల చేయాలని, దరఖాస్తుదారులు కోరుతున్నారు.

# పే స్కేల్ అమలు చేయాలి

## రెండో రోజూ కొనసాగిన వీఆర్ఏల సహాయ నిరాకరణ సమ్మె.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం మండలంలో గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమ పోరాట సమ్మె రెండో రోజూ కొనసాగింది. తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు ఎన్నో సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో వివిధ విధులను నిర్వర్తిస్తూ ప్రభుత్వ సేవల్లో భాగస్వాములవుతున్నారని తెలిపారు. అయితే తమను ఇప్పటికీ పార్ట్‌టైమ్ ఉద్యోగులుగా పరిగణిస్తూ చాలీచాలని వేతనంతో పూర్తి కాలపు ఉద్యోగుల మాదిరిగా విధులు నిర్వహింపజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత జీవన వ్యయం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తమ వేతనాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న సంబంధిత వేతన విధానాలను కూడా పరిశీలించి, ఆంధ్రప్రదేశ్‌లో వీఆర్ఏలకు తగిన పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



**ప్రధాన డిమాండ్ ఇదే**

గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలి, ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలను నిర్ణయించాలి, తెలంగాణలో అమలులో ఉన్న సంబంధిత వేతన విధానాలను పరిశీలించి ఏపీలోనూ తగిన వేతన విధానం అమలు చేయాలి, వీఆర్ఏల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలి. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని వీఆర్ఏలు కోరారు.

## టీచర్ల మీద ఆన్లైన్ వర్క్ యాప్స్ ఒత్తిడి తగ్గించాలి : యూటీఎఫ్

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

పాఠశాల విద్యలో ఆన్లైన్ వర్క్ యాప్స్ ఒత్తిడి టీచర్ల మీద తగ్గించాలనీ, వి ఆర్ పురం మండల యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జరిగిన యూటీఎఫ్ మండల అత్యవసర సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎస్ నాగేశ్వరావు మాట్లాడుతూ పాఠశాల విద్యలు ఆన్లైన్ వర్క్ మరియు యాప్స్ ఒత్తిడి టీచర్లపైన చాలా భారంగా ఉన్నాయనీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే యాప్స్ భారం తగ్గించాలని యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి యన్ జగదీష్ యుటిఎఫ్ మండల బాధ్యులు ఎన్ రామకృష్ణ, ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఎం నిరసన ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయిగూడెం

ప్రజా పోరాటాలు చేస్తున్న నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. తాజాగా భూ పోరాట నాయకుడు పూసం పుల్లారావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, మండలంలోని మర్లగూడెంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మర్లగూడెంలో భూపోరాటం చేస్తున్న నాయకుడు పూసం పుల్లారావును తెల్లవారుజామున 4 గంటల సమయంలో అరెస్టు చేయడాన్ని సీపీఎం బుట్టాయిగూడెం మండల కమిటీ, ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండించాయి. ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని భూమి సమస్యలపై ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న నాయకులను తెల్లవారుజామున అరెస్టులు చేయడం ద్వారా భూ సమస్యలను పరిష్కరించలేరని నాయకులు పేర్కొన్నారు. భూ సమస్యలకు చట్టబద్ధమైన పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజల గొంతును అణచివేసే చర్యలకు పాల్పడకూడదని అన్నారు. మర్లగూడెం గ్రామంలో భూ సమస్యపై కొనసాగుతున్న వివాదాన్ని చట్టపరమైన పద్ధతిలో పరిష్కరించాలని, భూ పోరాట నాయకులపై వేధింపులు మరియు అక్రమ అరెస్టులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

పూసం పుల్లారావును వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కుల ను, చట్టబద్ధమైన ప్రజా పోరాటాలను గౌరవించాలని, భూ సమస్యలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని సీపీఎం బుట్టాయిగూడెం మండల కమిటీ, ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో తెల్లం. రామకృష్ణ, కారం ముత్యాలరావు, మడకం శ్రీదేవి, తెల్లం బాలాజీ, పాయం అక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆళ్ల నానికి అంత్యక్రియలు

## పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖా మంత్రి కొలుసు పార్థసారధి.

ప్రజాభూమి బ్యూరో–ఏలూరు జిల్లా.

రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్థీవదేహానికి గురువారం ఏలూరు శనివారపుపేటలో నాని ఇంటివద్ద అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారధి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజలు సందర్శనార్థమై ఉంచిన ఆళ్ళ నాని పార్థీవదేహాన్నీ ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పురవీధుల్లో ప్రయాణిస్తూ, అంత్యక్రియలు జరిగే ప్రదేశానికి తీసుకువచ్చారు. అనంతరం పోలీసు గౌరవవందనం గన్ సెల్యూట్ సమర్పించి గౌరవ సూచకంగా గాల్లోకి తూపాకులను పేల్చి గౌరవ వందనం చేశారు. అనంతరం గౌరవ వందనంగా ప్రత్యేక గీతాన్ని ఆలపించారు. అంత్యక్రియలలో ఆళ్ళ నాని భార్య, ఇద్దరు కుమారులు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆళ్ల నాని మృతి జిల్లాకే కాదు, రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. శాసనసభ్యులుగా, శాసన మండల సభ్యులుగా, ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసమస్యలు పరిష్కారానికి ఆయన విశేషంగా కృషి చేశారని అన్నారు. 2004 నుండి నాకు పరిచయం ఉందని, మంచి స్నేహభావ సంబంధాలు ఉండేవని అన్నారు. అసెంబ్లీలో తన శాఖకు సంబంధించిన అంశాలుపై ఎంతో పరిజ్ఞానంతో మాట్లాడే వ్యక్తిగా ఆళ్ల నాని కనిపించేవారని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎనలేనివి అన్నారు. రాష్ట్రంలో ప్రతి హాస్పిటల్లో కోవిడ్ వ్యాక్సిన్లు, ఆక్సిజను సిలిండర్లను తగినన్ని నిల్వలు పెడుతూ, కోవిడ్ ప్రత్యేక బెడ్లు, అందుకు అనుగుణంగా వైద్యులు, వైద్యసిబ్బంది అదనంగా నియమించి ఎంతోమందిని కోవిడ్ బారినుండి రక్షించగలిగారని అన్నారు. వివాద రహితుడిగా, మృదుస్వభావిగా అందరితో ఆప్యాయంగా మెలిగే నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరం అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆళ్ల నాని కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణీశివప్రసాదు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యులు ఘంటా ప్రసాదు, మాజీ మంత్రి మారడాని రంగారావు, మాజీ ఏపీ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, పలువురు అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలు నాయకులు, కుటుంబ సభ్యులు మరియు బంధు, మిత్రులు, అభిమానులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.





# ఆరోగ్యకరమైన శక్తివంతమైన సమాజం కోసం అవగాహన కలిగి ఉండాలి

–డాక్టర్ జి దినేష్ వైద్యాధికారి లంకలకోడేరు.



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సేవా సంకల్ప అభియాన్ అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ జి దినేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన శక్తివంతమైన భారతదేశం కోసం శక్తివంతమైన సమాజాలను ఏర్పాటు చేయడం కోసం సమాజంలో సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి రక్తపోటు. మధుమేహం వ్యాధి పరీక్షలు చేయుట. వ్యాధినిరోధకటేకాలు చేయుట. వ్యాధులు నివారణకు అవగాహన కల్పించుట. తల్లి బిడ్డ ఆరోగ్య సేవలు అందించుట, పోషకాహారము పరిశుభ్రత పారిశుధ్యం పై అవగాహన కల్పించుట. మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తులను గుర్తించి ఏరియా హాస్పిటల్ కి రిఫర్ చేయుట.స్వచ్ఛంద సంస్థల ద్వారా గ్రామఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయుట తదితర అంశాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్లు ఎస్ కె అమలేశ్వరరావు. జి వి గంగాభవాని. జి ఉదయ్ చందర్. ఎస్ టి ఎస్ కే సత్తిబాబు.ఎల్ టి లు. సత్యప్రసాద్. రమణ, స్టాఫ్ నర్సులు ప్రియాంక. ముత్యవల్లి. సౌజన్య. ఏ ఎన్ ఎం లు.ఎం.ఎల్ హెచ్ పీ.లు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.




కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, యువత శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె రాముల నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు నిర్వహించినట్లు చెప్పారు. ఈ శిక్షణా కాలంలో గిరిజన నిరుద్యోగ యువకులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలను కల్పిస్తూ డ్రైవింగ్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమములో ఎల్.ఎల్.ఆర్. మరియు డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానంపై జంగారెడ్డిగూడెం ఇంచార్జి ఆర్టీవో కె.డి.వి. రవి గోపాల్ అభ్యర్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఏలూరుకు చెందిన యూనివర్సల్ కార్ డ్రైవింగ్ స్కూల్ ద్వారా అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ డ్రైవింగ్ శిక్షణ తరగతులు గిరిజన యువత సద్వినియో పరచు కోవలసినదిగా కోరారు. శిక్షణ పూర్తి అయిన 30 మందికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కూడా మంజూరు చేస్తానని చెప్పారు.

# జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలు.



ప్రజాభూమి బ్యూరో–ఏలూరు జిల్లా.

ప్రభుత్వ పథకాల ద్వారా చేతివృత్తిదారులు తమ నైపుణ్యం పెంపొందించుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి ఇంచార్జ్ కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ మాట్లాడుతూ భగవాన్ విశ్వకర్మ వృత్తి నైపుణ్యానికి ప్రతీక అన్నారు. విశ్వకర్మ దేవతల దివ్య శిల్పి అని, శ్రీకృష్ణుడి ద్వారకా నగరం, పాండవుల ఇంద్రప్రస్థం, మరియు రావణుడి బంగారు లంకను విశ్వకర్మ నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. వడ్రంగులు, కమ్మరివారు, స్వర్ణకారులు మరియు శిల్పులు వంటి చేతివృత్తిదారులు విశ్వకర్మను తమ గురువుగా, దైవంగా భావించి, విశ్వకర్మ జయంతి రోజున విశ్వకర్మను పూజిస్తారన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం సాంప్రదాయ చేతివృత్తుల వారి జీవనోపాధికి తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నదని , టూల్ కిట్స్ కూడా అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అభిషేక్ గౌడ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి విశ్వమోహన్ రెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు సంగా రంగారావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను బుధవారం ఆగిరిపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, అనంతరం ఆగిరిపల్లి వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో మోదీ పేరిట ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను పెంచేందుకు నరేంద్ర మోదీ చేస్తున్న కృషిని కొనియాడారు. మోదీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంగా రంగారావు, జలసూత్రం శేషగిరిరావు, మగదాటి వెంకటేశ్వరరావు, రెడ్డి రామారావు, పి. వేణుగోపాల్, సూరిబాబు, పొన్నం వెంకట రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 18 సెప్టెంబరు 2026

## స్వచ్ఛతే మన బాధ్యత - పరిశుభ్రతే మన గుర్తింపు

**- : నగరంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ - 2026 ర్యాలీలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్..**




ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని క్లాక్ టవర్ వద్ద నుంచి గురువారం నిర్వహించిన స్వచ్ఛత హి సేవ – 2026 ర్యాలీలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని క్లాక్ టవర్ వద్ద స్వచ్ఛత హి సేవపై మానవహారం నిర్వహించి, అనంతరం క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, పరిశుభ్రత ప్రాముఖ్యతను తమ పిల్లలకు కూడా నేర్పించాలన్నారు. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం, మన నగరం పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణమవుతుందన్నారు. పరిశుభ్రతను ఒక అలవాటుగా మార్చుకుందాం.. మన అనంతపురానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి మంచి పేరు తీసుకువద్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, స్థానిక కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, పాఠశాల విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యలు తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

**-ఆహార తయారీలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**-జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉపకారాగారంలో సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులను కుటుంబ సభ్యులు తరచూ కలుస్తున్నారా, బెయిల్ మంజూరయిందా, జామీను దారులు ఉన్నారా, 90 రోజులు దాటి కారాగారంలో ఎంతమంది ఉంటున్నారు అన్న విషయాలపై ఆరా తీశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ, న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. భోజన తయారీలో నాణ్యత పాటించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శుచి, శుభ్రత పాటిస్తూ ఖైదీలకు భోజన పదార్థాలను తయారు చేయాలన్నారు. ఉపకారాగారంలో ఏమైనా సమస్యలు ఉంటే స్థానికంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో కాగితంపై రాసి వేయాలన్నారు. ఉపకారాగార అధికారులు, సిబ్బంది రిమాండ్ ఖైదీల పట్ల వివక్ష ప్రదర్శిస్తుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రిమాండ్ ఖైదీలకు తరచూ వైద్య పరీక్షలు చేయించి ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఇందులో భాగంగా జైలు గదులు, నిత్యావసరాలు, భోజన పదార్థాలు, శుద్ధ జల ప్లాంట్ తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారాధికారి హనుమప్ప, న్యాయవాది ఆశ, లోక్ అదాలత్ సిబ్బంది రాజా, నాయక్, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ట్రీలీస్ స్కూల్‌ను సీజ్ చేసేంత వరకు ఆందోళన విరమించేది లేదు: ప్రజాబలం సంఘం



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

విద్యాహక్కు చట్టాన్ని ... కాలరాస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ట్రీలీస్ స్కూల్‌ను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట గురువారం ప్రజాబలం సంఘం మరియు బాధిత విద్యార్థిని తల్లిదండ్రుల చేపట్టిన ముట్టడి కార్యక్రమం తీవ్రరూపం దాల్చింది. ప్రజాబలం సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రాంప్పు నాయక్ నాయకత్వంలో సంఘం



నాయకులు, తల్లిదండ్రులు డీఈఓ ఆఫీస్ ముందరే నిరసన తెలుపుతూ, అక్కడే భోజనాలు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంప్పు నాయక్ మాట్లాడుతూ... డీఈఓ నేరుగా వచ్చి బాధిత తల్లిదండ్రుల సమక్షంలో ట్రీలీస్ స్కూల్‌ను సీజ్ చేసేంతవరకు ఈ స్థలం నుంచి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యవైఖరి వీడి, తక్షణమే సదరు పాఠశాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాబలం సంఘం నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు, వివిధ సంఘం నాయకులు బాధితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతపురం క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎంపీ అంబిక

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం నగరంలోని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో అనంతపురం క్లాక్ టవర్ వద్ద గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని, వికసిత్ భారత్ -- 2047 లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయం అని అన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకంఢ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, జిల్లా నాయకులు, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలింకో సౌజన్యంతో 454 మంది దివ్యాంగులకు 1,194 సహాయ పరికరాల పంపిణీ ఎంపీ అంబిక

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ పరికరాలను అందజేసే కార్యక్రమం గురువారం అనంతపురం నగరంలోని ఎం.వై.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వయోశ్రీ యోజన పథకాలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు. అనంతపురం నియోజకవర్గానికి చెందిన 454 మంది దివ్యాంగులకు మొత్తం 1,194 సహాయ పరికరాలను పంపిణీ చేశారు. వీటి విలువ సుమారు రూ.70 లక్షలు. బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, సి.పి. చైర్లు, వాకర్లు తదితర సహాయ పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్ చేసి, ప్రధానమంత్రి గారి జన్మదిన వేడుకలను నిర్వహించారు. సేవా కార్యక్రమాలతో ప్రధానమంత్రి గారి జన్మదినాన్ని జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయ పరికరాలు అందించడం ద్వారా వారి రోజువారీ జీవనంలో



ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించి, మరింత స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు. ఎంపీ తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు వెచ్చించి ఐదుగురు దివ్యాంగులకు మోటార్ సైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు 300 మంది లబ్ధిదారులకు రూ.70 లక్షల విలువైన వినికిడి పరికరాలను నిధుల ద్వారా అందించేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మరియు సంబంధిత అధికారుల విజ్ఞప్తి మేరకు దివ్యాంగుల భవనం కోసం స్థలం రిజర్వేషన్‌కు రూ.10 లక్షల నిధులు కేటాయించేందుకు కూడా ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలోని ప్రతి దివ్యాంగుడి సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ




స్పష్టం చేశారు. 2025 సంవత్సరంలో అనంతపురం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధుల గుర్తింపు, కొలత శిబిరాలను నిర్వహించినట్లు ఎంపీ తెలిపారు. ఆయా శిబిరాల్లో గుర్తించిన అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని దివ్యాం గులకు పెద్ద సంఖ్యలో లబ్ధి చేకూరేలా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి కేంద్ర స్థాయిలో ప్రత్యేకంగా కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు అం బికా లక్ష్మీనారాయణకి దివ్యాంగులు, దివ్యాంగుల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం నియోజకవర్గానికి సంబంధించిన సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం పూర్తయిన అనంతరం, మిగిలిన నియోజకవర్గాలకు సంబంధించిన పరికరాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే అక్కడ కూడా పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎంపీ తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకం నిజమైన విజయాన్ని సాధించేది అది అర్హులైన లబ్ధిదారుడి వరకు చేరినప్పుడేనని, అందువల్ల దివ్యాంగులు, వయోవృద్ధుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ పరికరాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఎన్‌ఏ కార్యదర్శి జి.అర్చన, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, జిల్లా హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, ఎడిసిసి చైర్మన్ కేశవరెడ్డి, ప్రతినిధి సునీత, అధికారులు, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు కొనకొండ్ల రాజేష్, సంగారెడ్డి శ్రీనివాసరెడ్డి, పసుపుల శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ సిబ్బంది, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, వసతి గృహ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనల వేదిక వికసిత్ భారత్

**-యంగ్ లీడర్స్ డైలాగ్ పోటీల్లో పాల్గొనండి -యువతకు జిల్లా యువజన అధికారి ఐజయ్య పిలుపు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్ జనవరి 12వ తేదీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027' అనే కార్యక్రమాన్ని భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని 'మై భారత్' నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా మై భారత్ కేంద్రం, జిల్లా యువజన అధికారి టి.ఐజయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విబివైఎల్ డి అనేది యువత తమ వినూత్న విధాన ఆలోచనల వేదికగా పేర్కొన్నారు. నేరుగా జాతీయ నాయకత్వానికి సమర్పించడానికి ఒక పారదర్శకమైన, ప్రతిభా ఆధారిత వేదిక అన్నారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027' లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణానికి గాను "సాంకేతికత, ఆవిష్కరణలు, భవిష్యత్తు సన్నద్ధత" అంశాలపై దృష్టి సారిస్తూ ప్రాంతీయ సవాళ్లకు పరిష్కారాలను ప్రతిపాదిస్తారని తెలిపారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027' లో పాల్గొనడానికి 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత అర్హులని, ఇందులో ఆరు 6 విభాగాలలో పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. వికసిత్ భారత్ ఛాలెంజ్ ట్రాక్, సాంస్కృతిక విభాగం (జానపద గీతం/నృత్యం, ఉపన్యాసం, పెయింటింగ్, కవిత్వం), డిజైన్ ఫర్ భారత్, హ్యాక్ ఫర్ సోషల్ కాజ్, యూత్ ఆంత్రప్రెన్యూర్స్ ఛాలెంజ్, యూత్ పార్లమెంట్ విభాగాలలో పాల్గొని రాష్ట్ర స్థాయి విజేతలు గా నిలిచిన యువత జనవరి 12 నుంచి న్యూఢిల్లీలో జరిగే జాతీయ



యువజన దినోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్‌కు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. సంబంధిత రంగాల నిపుణులు, కేంద్ర మంత్రులు, గౌరవ ప్రధానితో సంభాషించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని రిజిస్ట్రేషన్లు, క్విజ్‌లు సమర్పణలు 'మై భారత్' డిజిటల్ పోర్టల్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. మై భారత్ లో ఇప్పటికే నమోదైన యువత మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆయా ఆరు విభాగాలలో సాంస్కృతిక విభాగం తప్ప మిగతా ఐదు (5) విభాగాల పోటీలు ఆన్ లైన్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక విభాగం క్రింద జిల్లా స్థాయిలో నిర్వహించే జానపద గీతం/నృత్యం, ఉపన్యాసం, పెయింటింగ్, కవిత్వం పోటీల వేదిక, తేదీ తదితర వివరాలు త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాల కొరకు అధికారిక పోర్టల్ సంప్రదించాలన్నారు. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027 పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఐజయ్య కోరారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని పాతూరులో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామివారిని దర్శించుకుని, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం విశ్వబ్రాహ్మణ



జెండాను ఆవిష్కరించి, అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, విశ్వకర్మ సంఘం నాయకులు, సోదరులు, అభిమానులతో కలిసి పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్ములు తరతరాలుగా తమ వృత్తి నైపుణ్యంతో సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్నారు. గ్రామం నుంచి దేవాలయం వరకు ప్రజల అవసరాలను తీర్చడంలో వారి పాత్ర ఎంతో కీలకం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన వంటి పథకాల ద్వారా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. సంప్రదాయ వృత్తులకు అవసరమైన పనిముట్లు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ మరియు జీవనోపాధికి తోడ్పాటు అందించడం ద్వారా వృత్తిదారులను మరింత బలోపేతం చేయడమే ఈ పథకాల లక్ష్యం. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గారి మహోన్నత ఆధ్యాత్మిక వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. విశ్వబ్రాహ్మణ సోదరుల సంక్షేమం, అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విశ్వబ్రాహ్మణ సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా ఉరుసు ఉత్సవాలకు బాలకృష్ణకు ఆహ్వానం-వీధి దీపాల ఏర్పాటుకు హామీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

లేపాక్షి మండలం పి.నాగేపల్లి హజరత్ పీర్ భక్తర్ వలి దర్గా ఉరుసు ఉత్సవాలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను దర్గా కమిటీ నిర్వాహకులు ఆహ్వానించారు. గురువారం బాలకృష్ణ నివాసానికి వెళ్లిన దర్గా కమిటీ అధ్యక్షులు మక్తియార్ ఖాన్, మహమ్మద్ షరీఫ్, మహబూబ్ బాషా ఆయన వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు ఉరుసు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న గంధం, 25న ఖవ్వాలి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా దర్గా అభివృద్ధికి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. ముఖ్యంగా లేపాక్షి ప్రధాన రహదారి నుంచి దర్గా వరకు వీధి దీపాలు లేకపోవడంతో ఉరుసు ఉత్సవాలకు వచ్చే భక్తులు రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి దర్గా వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ స్పందిస్తూ.. గతంలో లేపాక్షి ప్రధాన రహదారి నుంచి దర్గా ప్రాంగణం వరకు ప్రత్యేకంగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయించడంలో బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. అదే సమయంలో వీధి దీపాల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ స్తంభాలను సైతం మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యేలోగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతోపాటు వీధి దీపాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దర్గా ఉరుసు ఉత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా జరిగేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



# ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోపు పూర్తి చేస్తాం: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**: ఏపీ సీఈఓ వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఓ) ఎం.వివేక్ యాదవ్ అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో అనంతపురం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి. జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న ఎన్నికల సన్నద్ధత, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్ – ఎస్ఐఆర్) ప్రక్రియ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం మరియు ఎన్నికల హింస కేసుల విచారణ పురోగతిని సీఈఓకి జిల్లా కలెక్టర్, ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ఆ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం సంబంధించి హియరింగ్ కొరకు పెండింగ్ దరఖాస్తులు జిల్లాలో ప్రస్తుతం 23,904 దరఖాస్తులు (దాదాపు 6.24 శాతం) పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని రాబోయే 5 రోజుల్లోగా పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. స్పష్టంగా లేని ఫోటోల స్థానంలో స్పష్టమైన ఫోటోలు అప్లోడ్ చేసే ప్రక్రియ దీనా (బూత్ స్థాయి అధికారులు) మరియు ఇఆరా (ఎన్నికల నమోదు అధికారులు) వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను రోజువారీగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. బిఎల్వోల వద్ద సుమారు 21.77 శాతం పెండింగ్ ఉండగా, వీటిని క్షేత్రస్థాయిలో వేగవంతం చేసేందుకు ప్రతిరోజూ దాదాపు 1 నుండి 1.5 లక్షల ఎంట్రీలను పరిశీలిస్తూ త్వరితగతిన ముగింపునకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఫారం 6 (కొత్త ఓటరు నమోదు), ఫారం 7 (తొలగింపులు), ఫారం 8 (సవరణలు) కలిపి మొత్తం 19,000 వరకు దరఖాస్తులు వచ్చాయని, రోజువారీగా దాదాపు 3,000 కొత్త చేరికలు నమోదవుతున్నాయని తెలిపారు. రాబోయే 4 నుండి 5 రోజుల్లో ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుందని వివరించారు. జిల్లాలోని ఏ



నియోజకవర్గంలోనూ అసాధారణంగా అత్యధిక చేరికలు లేదా తిరస్కరణలు నమోదు కాలేదని, అంతా రాష్ట్ర సగటు పరిధిలోనే ఉందని స్పష్టం చేశారు. ఏదైనా నిర్దిష్ట బూత్‌లో అత్యధిక తిరస్కరణలు కనిపిస్తే వాటిని స్వయంగా క్షేత్రస్థాయిలో రీ-వెరిఫై చేస్తామని చెప్పారు. ఎన్నికల హింసాత్మక కేసులు – న్యాయ విచారణ కేసుల వివరాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ వివరిస్తూ 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మరియు పోలింగ్ అనంతర హింసాత్మక ఘటనలకు సంబంధించి జిల్లాలో మొత్తం 7 కేసులు నమోదయ్యాయని, మొత్తం 7 కేసులలో 6 కేసులపై దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ఇవి ప్రస్తుతం గౌరవ న్యాయస్థానంలో విచారణ దశలో ఉన్నాయి. ఈ కేసుల విచారణను పోలీసులు ఎప్పటికప్పుడు ఫాలో-అప్ చేస్తూ ముగింపునకు తీసుకువస్తున్నారని, మిగిలిన 1 కేసు పోలీసు విచారణలో తప్పుడు కేసుగా తేలిందని, రద్దు నిమిత్తం కోర్టుకు నివేదించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా జిల్లాలోని అన్ని ప్రక్రియలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా, పూర్తి పారదర్శకతతో పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ వివరించారు.

# పవిత్రమైన పాపాఘ్ని నదిని కాపాడండి

## -పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
కడప జిల్లా వేంపల్లి మండలంలో జీవనదిగా భావించే పవిత్ర పాపాఘ్ని నది తీర ప్రాంతాలు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురవుతున్నాయని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం వేంపల్లి తహసీల్దార్ శివశంకర్ రెడ్డిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... వేంపల్లి నుండి గాలివీడు వరకు, వేంపల్లి నుండి కమలాపురం వరకు పాపాఘ్ని నదీ గర్భంలో కొందరు అక్రమార్కులు అక్రమంగా పంటలు సాగు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఒకప్పుడు పరవళ్లు తొక్కిన పాపాఘ్ని నది నేడు కుంటలా దర్శనమిస్తోందని ఆవేదన వ్యక్తం



చేశారు.గతంలో కూడా ఈ నది ఆక్రమణకు గురైందని, అప్పట్లో వచ్చిన వరదలకు తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయని గుర్తు చేశారు. అయినా కూడా మళ్లీ కొందరు వ్యక్తులు నదిలోనే బోర్లు వేసి, విచ్చలవిడిగా కరెంట్ తీగలు లాగి సాగు చేస్తున్నారన్నారు. పంటలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం వల్ల స్వచ్ఛమైన పాపాఘ్ని జలాలు కలుషితమవుతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నదిలో వేలాడుతున్న కరెంట్ తీగల వల్ల మనుషులు, మూగ జీవాలకు ప్రాణాపాయం ఉందన్నారు. పాపాఘ్ని నది ఎంతో పవిత్రమైనదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించి నదిని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానని, అప్పటికీ చర్యలు తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, చక్రాయపేట మండల అధ్యక్షులు రామాంజనేయులు రెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు బద్రినాథ్, మండల నాయకులు నరేంద్ర, ఆంజనేయులు నాయక్, శ్యామ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

## - ప్రజలకు సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించిన రఘునాథ్ రెడ్డి, రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని రెడ్డెయ్య కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి గురువారం సందర్శించారు. మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోయి, సుఖశాంతులతో





వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం వినాయక మండప నిర్వాహకులు రఘునాథ్ రెడ్డి, రామముని రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్నదానం వడ్డించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వ హించుకోవాలని రఘునాథ్‌రెడ్డి సూచించారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని రామమునిరెడ్డి కోరారు. వేడుకలు సజావుగా జరిగేలా నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్, టిడిపి టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్, నాగేంద్ర, ఓబులేసు రాజా, జయరాములు, కోనేటి చంద్ర, మళ్ళీ, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు తప్పనిసరిగా రెన్యూవల్ చేసుకోవాలి

## - ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు



ప్రజాభూమి, సిద్ధవటం: జిల్లాలో మద్యం దుకాణాల లైసెన్సుల కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలో దుకాణదారులు తప్పనిసరిగా రెన్యూవల్ చేసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు సూచించారు. గురువారం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఒంటిమిట్ట, సిద్ధవటం, అట్లూరు మండలాలకు చెందిన మద్యం దుకాణాల యజమానులకు రెన్యూవల్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అనంతరం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఒంటిమిట్ట మండలానికి తరలించే అంశంపై మండల జేఏసీ సభ్యులు వినతిపత్రం సమర్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామని జయరాజు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్, ఎస్సై నారాయణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష రూపాయలకు సుభాకర్ రెడ్డి కాలనీ వినాయకుని లడ్డూ వేలం

## లడ్డును వేలంలో దక్కించుకున్న పెద్దమల్లు మోహన్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల
పులివెందుల పట్టణం బైపాస్ రోడ్డులోని చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డూ వేలం రికార్డు స్థాయిలో లక్ష రూపాయలకు పలికింది.కాలనీ నివాసి పెద్దమల్లు మోహన్ రెడ్డి లక్ష రూపాయలకు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. గత ఏడాది కూడా 70 వేల రూపాయలకు మోహన్ రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది పోటాపోటీగా జరిగిన వేలంలో మళ్లీ లక్షకు సొంతం చేసుకోవడం విశేషం.వేలం అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి కుటుంబాన్ని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి మేళతాళాలతో ఊరేగింపుగా



ఆయన ఇంటి పూజా మందిరానికి లడ్డూను చేర్చారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని లడ్డూ దక్కించుకోవడం వల్ల తన కుటుంబానికి ఆయురారోగ్యాలు, పాడిపంటలు వృద్ధి చెందుతున్నాయని, మంచి వర్షాలు కురిసి ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ అహల్య ఎరికల రెడ్డి, డాక్టర్ వెంకటేష్ నాయక్, పురోహితులు శంకరయోగి సునీల్ స్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతిని, జీవకోటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదే-ప్రముఖ విద్యావేత్త కృష్ణారెడ్డి

## ఓజోన్ పొర భద్రత మనందరి బాధ్యత - వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత

ప్రజాభూమి, పులివెందుల
ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎల్ నినో ప్రభావం, ఓజోన్ పరిరక్షణ అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ



సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, క్విజ్ మాస్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని నాశనం చేసే ప్రతి చర్య భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మానవ తప్పిదాల వల్లే వాతావరణ మార్పులు, వరదలు, కరువులు సంభవిస్తున్నాయని, ఓజోన్ పొర భూమికి సహజ కవచంగా పనిచేస్తూ అతినీలలోహిత కిరణాల నుంచి కాపాడుతోందని వివరించారు.వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత మాట్లాడుతూ ఓజోన్ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, పర్యావరణానికి హాని కలిగించే చర్యలను తగ్గించి చెట్ల పెంపకం, ప్లాస్టిక్ నియంత్రణ, కాలుష్య నివారణ పాటించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ రాయబారులుగా మారాలని పిలుపునిచ్చారు.అనంతరం కళాశాల నుండి ప్రధాన వీధుల మీదుగా విద్యార్థినులు 'ఓజోన్ రక్షణే భూమి రక్షణ' అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, శివరాం రెడ్డి, విజయలక్ష్మి, వినోద తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

## - మండపాల నిర్వాహకులకు పలు సూచనలు

## - సీఐ టి. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె
వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో సీఐ టి. నరసింహులు గురువారం స్థానిక పట్టణంలోని పిరమిడ్‌నగర్, బలిజ వీధి, శ్రీరామ్‌నగర్, ఎస్సీ కాలనీ, కాపు వీధుల్లోని



వినాయక మండపాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, మండపాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జన సమయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని పూర్తి చేయాలని సీఐ నరసింహులు కోరారు.

# శిరిడీ సాయిబాబాకు విశేష పూజలు

## ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలోని శిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్న హారతి, సంధ్యా హారతి, శేజ హారతులు అర్పించారు.ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వెలిగల్లు రిజర్వాయర్ నుంచి పాపాగ్ని నదికి నీరు విడుదల చేయాలి

## - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట, వేంపల్లి మండలాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే వెలిగల్లు రిజర్వాయర్ నుంచి పాపాగ్ని నదికి కొంత



నీటిని విడుదల చేసి ప్రజలను ఆదుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ వర్షాభావంతో పాపాగ్ని నదిలో నీటి ప్రవాహం లేక తాగు, సాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఇన్‌ఫిల్ట్రేషన్ బావులు ఎండిపోయాయని తులసి రెడ్డి తెలిపారు. గాలివీడు మండలం వెలిగల్లు గ్రామ సమీపంలోని వెలిగల్లు రిజర్వాయర్‌లో ప్రస్తుతం సుమారు 3 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. రిజర్వాయర్ నుంచి పాపాగ్ని నదికి కొంత నీటిని విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ప్రభుత్వం పశుగ్రాసం సరఫరా చేయాలి**

వర్షాభావ పరిస్థితుల కారణంగా కడప జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పశుగ్రాసం కొరత ఏర్పడిందని తులసి రెడ్డి అన్నారు. పచ్చిమేత, ఎండుమేత అందుబాటులో లేక పశువులు ఆకలితో ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పశుగ్రాసం సరఫరా చేసే చర్యలు చేపట్టాలని కోరారు.

**పండ్లతోటలకు ట్యాంకర్ల ద్వారా నీరు**

భూగర్భ జలమట్టం పడిపోయి బోర్లు ఎండిపోవడంతో మామిడి, చీనీ తదితర పండ్లతోటలు ఎండిపోతున్నాయని తులసి రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి పండ్లతోటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల బ్రహ్మంగారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ భగవాన్ వేడుకల్లో పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి, అసెంబ్లీ కో-కన్వీనర్ పల్లం శెట్టి పందారి, ఉపాధ్యక్షులు చెన్నయ్య, బ్రహ్మయ్య, రామ స్వామి, ఈశ్వరమ్మ, కిసాన్ మోర్చా



నాయకులు తమ్మిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బాల నరసింహ చారి అతిథులను ఘనంగా సత్కరించారు. విశ్వకర్మ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.

# ప్రభుత్వ స్థలాల కబ్జాపై సమగ్ర విచారణ చేయాలి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1, 2, 3 గ్రామాల్లో ప్రభుత్వ రెవెన్యూ డీకేటీ స్థలాలను కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి కబ్జా చేసి, రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకున్నారంటూ ఎన్నారై జయరాం ఆరోపించారు. గురువారం మాధవరం-1, 2, 3 వార్డులోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ.. శాఖరాజుపల్లి సర్వే నంబర్లు 421/1, 427/1తో పాటు మాధవరం గ్రామ పరిధిలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. రెవెన్యూ రికార్డుల్లో ఖాళీగా ఉన్న పేజీలను ఉపయోగించి కొందరు పేర్లు నమోదు చేసుకున్నట్లు, స్థలాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల్లో అధికారుల సంతకాలపై అనుమానాలు ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంపై కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా, విచారణ నిమిత్తం సిద్ధవటం తహసీల్దార్‌కు నివేదిక పంపినట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ విజయ్‌కుమార్ సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కేసులు నమోదు చేయాలని జయరాం కోరారు.

# ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

ప్రజాభూమి, సిద్ధవటం: ఆయుష్ వైద్య విధానాలపై ప్రజలు అవగాహన పెంచుకుని యునాని, ఆయుర్వేదం, హోమియోపతి వంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయం కమాండెంట్ ఆనంద్ రెడ్డి సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకల్లో



భాగంగా భాకరాపేట సమీపంలోని ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంలో గురువారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స, మందులు అందించారు. ఆయుష్ వైద్య విధానాలతో పలు వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉందని కమాండెంట్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఆయుష్ డిస్పెన్సరీలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ప్రసన్నకుమార్, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు సాయి లోకేష్, బీజేపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్ వెంకటప్ప, రాజశేఖర్, వైద్య సిబ్బంది, బెటాలియన్ పోలీసు సిబ్బంది, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సాయి గణేష్ మందిరంలో అలరించిన మ్యాజిక్ షో

## - చిన్నారుల్లో ఆసక్తిని రేకెత్తించిన వినోద కార్యక్రమం

## - భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన సీఐ వెంకటేశ్వర్లు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధి ఎస్.కె.ఆర్. నగర్‌లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాయి గణేష్ మందిరంలో నిత్య పూజలతో పాటు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మ్యాజిక్ షో ఆకట్టుకుంది. మ్యాజిక్ కళాకారులు ప్రదర్శించిన వివిధ విన్యాసాలు చిన్నారులను విశేషంగా అలరించాయి. కార్యక్రమాన్ని



తిలకించేందుకు మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గురువారం మధ్యాహ్నం సాయి గణేష్ మండపంలో భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు స్వామివారిని దర్శించుకుని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు సీఐ వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కమ్మర కృష్ణమాచారి నేత్రదానం

## - ఇద్దరు అంధులకు చూపు

ప్రజాభూమి, పులివెందుల
పట్టణంలోని ఈడిగ బజార్‌కు చెందిన స్వర్ణకారుల కార్మికుడు కమ్మర కృష్ణమాచారి (60) మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు.మృతుని భార్య గోవిందమ్మ, కుమారులు గురు లోకేష్ ఆచారి, భాస్కర్ ఆచారి, కోడళ్లు సాయి తేజస్వి, తేజస్విని నేత్రదానానికి



అంగీకరించారు. కుటుంబ సభ్యులు జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన రాజు సమన్వయంతో టెక్నీషియన్ అరవింద్ మృతుని నివాసానికి చేరుకుని రెండు కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రాలయానికి పంపించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మరణానంతరం కూడా నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను స్నేహిత అమృత హస్తం సేవా సమితి, స్వర్ణకారుల సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అభినందించారు.

# ప్రధాని పుట్టినరోజు సందర్భంగా రక్తదానం అభినందనీయం - డాక్టర్ ధర్మతేజ

ప్రజాభూమి, పులివెందుల
భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన యువ అభిమానులు చేపట్టిన రక్తదానం అభినందనీయమని పులివెందుల సర్వజన



ఆసుపత్రి రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మతేజ అన్నారు.గురువారం పులివెందుల సర్వజన ఆసుపత్రి రక్తనిధి కేంద్రంలో నిర్వహించిన శిబిరంలో యువ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజానికి మంచి సందేశమని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రక్తదాతలను వైద్య సిబ్బంది అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, ల్యాబ్ టెక్నీషియన్ రఫీ, స్టాఫ్ నర్సులు లత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం లభించింది

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన లో భాగంగా గురువారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు, సెట్విన్ సి ఈ ఓ యస్వంత్, ఎయిర్పోర్ట్ అధికారులు, రేణిగుంట తహసీల్దార్. శ్రావణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి స్వాగతం పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## తూపిలిపాలెంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**శాంతియుత నిమజ్జనం.. పోలీసులకు గ్రామస్తులు , భక్తులు సెల్యూట్**

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలి పాలెం సముద్ర తీరంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. ఒక్కరోజే సుమారు 335 గణేష్ విగ్రహాలు, దాదాపు 25 వేల మంది భక్తులు తరలివచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వాకాడు సీఐ హుస్సేన్ బాషా పర్యవేక్షణలో పోలీసులు భారీగా తరలివచ్చిన భక్తులు, వాహనాల రాకపోకలను సమన్వయం చేశారు.వాకాడు ఎస్పై నిఖిల్ బాబు సముద్ర తీరంలో నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులు సముద్రంలోకి లోతుగా వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. అవసరమైన సందర్భాల్లో సముద్రంలోకి వెళ్లిన భక్తులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టారు.తీర ప్రాంతానికి వచ్చే వాహనాల రద్దీని చిట్టమూరు ఎస్పై నాగరాజు సమయస్ఫూర్తితో నియంత్రించారు.ట్రాక్టర్లు, లారీలు తదితర భారీ వాహనాలు ఇరుక్కుపోకుండా ముందస్తు చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.నిమజ్జన కార్యక్రమంలో వాకాడు తహసీల్దార్, ఎంపీడీవో, వారి సిబ్బంది అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. బాలిరెడ్డిపాలెం పీహెచ్‌సీ సిబ్బంది అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండగా, మెరైన్ పోలీసులు సముద్ర భద్రతను పర్యవేక్షించారు.విద్యుత్ శాఖ సిబ్బంది తీర ప్రాంతంలో విద్యుత్ సరఫరా, విద్యుత్ దీపాలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులతో సమన్వయం చేశారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో విధులు నిర్వహించిన పోలీసు, రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, మెరైన్ శాఖల సిబ్బందిని భక్తులు, స్థానికులు అభినందించారు.

## వాకాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ.. 'ఆశీర్వాద దీపం' వెలిగించాలని వల్లి ప్రసాద్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను గురువారం బీజేపీ తిరుపతి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం ప్రధాన వైద్యులు డాక్టర్ జేమ్స్ రోహిత్ రోగులను పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 ఏళ్ల ప్రస్థానాన్ని కొనియాడారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం 7 గంటలకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద 'ఆశీర్వాద దీపం' వెలిగించి ప్రధానమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని వల్లి ప్రసాద్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వాకాడు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రాము, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఇరుగు శ్రీనివాసులు, బీజేపీ నాయకులు లచ్చి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## గూడూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎగ్జిబిషన్‌కు అనుమతులు ఉన్నాయా? లేవా?

### ఫైర్, పోలీస్, మున్సిపల్ శాఖల నుంచి క్లియరెన్స్ తిసుకున్నారా?

### -చర్చించుకుంటున్న స్థానిక ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నూతనంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు అవసరమైన అనుమతులు పొందారా? అనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. ఎగ్జిబిషన్ నిర్వహణకు ఫైర్ సేఫ్టీ శాఖ నుంచి అనుమతి/ఎన్‌ఓసీ పొందారా? ప్రజల భద్రతకు సంబంధించిన అగ్నిమాపక ఏర్పాట్లు పూర్తిగా ఉన్నాయా? అలాగే బస్టాండ్ సమీపంలో ఎగ్జిబిషన్ కారణంగా వాహనాల రాకపోకలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్, ట్రాఫిక్ శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.అదేవిధంగా మున్సిపల్ శాఖ నుంచి స్థల వినియోగం, తాత్కాలిక నిర్మాణాలు, విద్యుత్ తదితర అంశాలకు అవసరమైన అనుమతులు పొందారా? అనే దానిపై కూడా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. సంబంధిత శాఖల అధికారులు అనుమతుల వివరాలను బహిరంగంగా వెల్లడించి ప్రజల భద్రతపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



# ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, అర్హత మేరకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన మూడవ త్రైమాసిక జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, డీఎఫ్ఓ సుబ్బరాజు, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డీడీ రబ్బానీ భాష, డీఎంసీ సభ్యులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, ఆయా శాఖలు సమర్పించిన నివేదికలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, తీసుకున్న చర్యలపై స్పష్టమైన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. డీవీఎంసీ సమావేశంలో ప్రస్తావించిన ప్రతి అంశాన్ని బాధ్యతగా పరిగణించి పరిష్కారం చూపాలని సూచించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారిపట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, వారి పట్ల చులకనగా లేదా దురుసుగా వ్యవహరించడం వంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి, పరిష్కరించగల అంశాలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసు, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఎస్‌ఆర్ పురం మండలంలోని అర్హులైన ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సమగ్ర విచారణ జరిపి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన శ్మశాన వాటికలకు స్థలాలు, రహదారి సౌకర్యం వంటి సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల స్థలాలను గుర్తించడం, రహదారులను అభివృద్ధి చేయడం వంటి చర్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో చేపట్టాలన్నారు. వ్యక్తిగత విషయాలను సభ్యులు



కమిటీ దృష్టికి తీసుకుని రాకూడదు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

**అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి:**

ఎస్సీ, ఎస్టీలపై నమోదైన అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, విచారణ మరియు తదుపరి ప్రక్రియలను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నెలా సివిల్ రైట్స్ డే నిర్వహించి, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

**అర్హులైన వారికి ఇంటి పట్టాలు:**

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇంటి పట్టాల విషయంలో అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేసేందుకు అవసరమైన స్థలాలను గుర్తించి, గృహ నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ఏ లబ్ధిదారుడూ గృహ సదుపాయం నుంచి వినతలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడిపాల మండలం 189 కొత్తపల్లి గ్రామం ఎస్సీ కాలనీ కి సంబంధించిన స్మశానం సంబంధించిన భూమిని ఆర్డీవో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఐదు రోజుల్లో స్మశాన స్థలం ఏర్పాటు చేయాలని ఆదేశించారు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు నివసించే ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు, రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇటీవల ఖాళీ పోస్టుల భర్తీ చేపట్టినందున, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.74 మంది వెట్టి చాకిరి కార్మికులకు 7 రోజుల్లోపు పరిహారం అందజేయడం జరుగుతుంది బంగారుపాళ్యం ప్రాంతానికి సంబంధించిన వెట్టి చాకిరి కార్మికులకు పరిహారం అందినదీ, లేనిదీ పరిశీలించి, అర్హత ఉన్న వారికి పరిహారం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాల మంజూరులో అర్హతను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి 154 ఎస్సీ ఎస్టీ బాధితులకు పరిహారం ఒక కోటి,16 లక్షలరూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు

**నేరాల నమోదులో తగ్గుదల, దర్యాప్తు నాణ్యత మెరుగుదల: - ఎస్పీ తుషార్ డూడి**

జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన నేరాలను పరిశీలిస్తే, గతంతో పోలిస్తే దాదాపు 30 శాతం వరకు నేరాల నమోదులో తగ్గుదల కనిపిస్తోందని తెలిపారు. అదే సమయంలో కేసుల దర్యాప్తు నాణ్యతను కూడా మరింత మెరుగుపరిచినట్లు చెప్పారు.అట్రాసిటీ కేసుల్లో శిక్షలు పడటానికి సంబంధించి పరిశీలిస్తే, అనేక కేసులు పరస్పర దాడులు, దూషణలు, అవమానపరిచే ఘటనలకు సంబంధించినవిగా ఉంటాయని తెలిపారు. ఇలాంటి కేసుల్లో స్వతంత్ర సాక్షులు లేకపోవడం, శాస్త్రీయ ఆధారాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో న్యాయస్థానాల్లో కేసులను నిరూపించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. కొన్ని సందర్భాల్లో సాక్షులు తమ వాంగ్మూలాలను మార్చుకోవడం కూడా కేసుల ఫలితాలపై ప్రభావం చూపుతోందన్నారు.

అయితే తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో మాత్రం దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి, కేసు మెరిట్ మరియు దర్యాప్తులో లభించిన ఆధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, ఛార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి దశలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఫిర్యాదుదారులు, బాధితుల ఫిర్యాదులను నిబంధనల మేరకు పరిశీలించి, కేసు వాస్తవాలు మరియు దర్యాప్తు ఆధారాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**కమిటీ దృష్టికి పలు సమస్యలు**

సమావేశంలో వివిధ సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన పలు సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా అట్రాసిటీ కేసులు, భూ ఆక్రమణలు, శ్మశాన వాటికలకు స్థలాలు, రహదారి సౌకర్యం, ఇంటి పట్టాలు లేని అర్హులైన వారికి పట్టాల మంజూరు, దీర్ఘకాలంగా సాగు చేసుకుంటున్నప్పటికీ వ్యవసాయ పట్టాలు లేని వారికి ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాల మంజూరు వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ టీ వరలక్ష్మమ్మ, ఎస్ రవి , వి రాజ్ కుమార్, బి మునీంద్ర నాయక్, కే శంకర్ మాదిగ, ఎస్ మునస్వామి, మాజీ మెంబర్ దేవిడ్, తిరుమలేష్,ఆర్డీవోలు, డీఎస్పీలు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులు, జిల్లాస్థాయి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఎస్సీ, ఎస్టీల ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి**
**- చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావులి**
**ఎస్సీ, ఎస్టీలకు ఇంటి పట్టాలు, శ్మశాన వాటికల సమస్యలను తక్షణమే పరిష్కరించాలిలి**
**అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి**
**74 మంది వెట్టి చాకిరి కార్మికులకు 7 రోజుల్లోపు పరిహారం అందజేయడం జరుగుతుంది**
**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**
**అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి -- జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

# సింహ వాహనంపై యోగ నరసింహుడు..!

### ముత్యపు పందిరిపై బాలక్రిష్ణుని విహారం - భక్తులకు అభయమిచ్చిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు గురువారం ఉదయం కల్యాణ వేంకటేశ్వరుడు యోగ నరసింహుని అవతారంలో సింహ వాహనంపై కొలువు దీరి భక్తులకు అభయమిచ్చారు. స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు పురవ వీధుల్లో సింహ వాహనంపై స్వామివారి విహారం సాగింది. అశ్వాలు, వృషభాలు ముందుకు సాగుతుండగా.. మంగళ వాయిద్యాల నాదం, భజన బృందాల కీర్తనలు, చెక్కభజనలు, కోలాటాలు, కళాకారుల నృత్యాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. యోగ నరసింహుని రూపంలో సింహ వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారికి భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి వాహనసేవలో స్థానిక యువకులు విశేష



భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తమ భుజాలపై సింహ వాహనాన్ని మోస్తూ గోవింద నామస్మరణతో ముందుకు సాగారు. వారితో కలిసి తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వాహనాన్ని మోశారు.

**సారెతో తరలివచ్చిన భక్తులు**

సింహ వాహన సేవకు తిరుచానూరు, ముండ్లపూడి, బ్రాహ్మణపట్టు, పాడిపేట ప్రాంతాల



నుంచి భక్తులు సారెను తీసుకొచ్చి స్వామి వారికి సమర్పించారు. సారెతో వచ్చిన భక్తులకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. భక్తుల గోవింద నామస్మరణతో గ్రామంలోని వీధులు మారుమోగాయి.

**ముత్యపు పందిరిపై బాలకృష్ణుడు**

బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు రాత్రి ఉభయ దేవేరులతో కలిసి శ్రీ మలయప్పస్వామివారు ముత్యపు పందిరి వాహనంపై బాలకృష్ణుని అవతారంలో భక్తులను కటాక్షించారు. బకాసురుడిని సంహరించిన బాలకృష్ణుని దివ్య రూపంలో స్వామి వారు కొలువుదీరి భక్తులను అనుగ్రహించారు. ముత్యపు పందిరి వాహనసేవను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో



తరలివచ్చారు. వాహనసేవల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, లక్ష్మీ దంపతులు, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆలయ ఈవో సుబ్రమణ్యంరెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కమనీయం..స్నపన తిరుమంజనం**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి సింహ వాహనం ముగిసిన తరువాత కల్యాణ మండపంలో స్నపన తిరుమంజనం నిర్వహించారు. పంచగవ్యాలు, పరిమళ భరిత ద్రవ్యాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవార్లను అభిషేకించి తిరుమంజనం చేశారు. స్నపన తిరుమంజన సేవలో చెవిరెడ్డి లక్ష్మీతో పాటు కుటుంబీకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది..

### -సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్.నెలవల విజయ శ్రీ.

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కూడా కార్యకర్తలకు కొండంత అండగా ఉంటుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. గురువారం చిల్లకూరు గ్రామపంచాయతీ లోని వడ్డీపాలెం గ్రామంలో టిడిపి కార్యకర్త వలిపి బాలయ్య ఉత్తర క్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ,పార్థసారథి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నిజమైన సైనికుడు,కార్యకర్త వలిపి బాలయ్య వైసిపి గుండాల చేతిలో హత్య కావడం బాధాకరమన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుర్ఘటనతో తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చాను.పార్టీ శ్రేణుల ప్రాణాలను హరించే ఇలాంటి అరాచక శక్తులను, బాధ్యులైన దోషులను చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించే వరకు విశ్రమించేది లేదని తెలియజేశారు…ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, రాకేష్ రెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కైలాస ధామం అభివృద్ధికిరూ"1,01,116/-లు విరాళం అందజేసిన కందాటి రాజేంద్ర బాబు..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం, దిగువ రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన కందాటి రాజేంద్ర బాబు వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కందాటి రఘునాథ శెట్టి, చెంచులక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం స్థానిక కైలాస ధామం నిర్మాణానికి రూ"1,01,116/-లు (ఒక లక్ష వెయ్యిన్నూట పదహారు రూపాయలు) ఆర్థిక సాయాన్ని విరాళంగా చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సమక్షంలో ఈ విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ…



సమాజ హితం కోసం, కైలాస ధామం అభివృద్ధి కోసం ముందుకు వచ్చి ఇంతటి ఉదార స్వభావంతో పెద్ద మొత్తంలో విరాళం అందజేసిన కందాటి రాజేంద్ర బాబు కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తమ తల్లిదండ్రుల స్మారకార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఎందరికో ఆదర్శనీయమని, కైలాస ధామ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, రమణ మూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గౌస్ భాషా, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు సక్కూరు ధనంజయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందాటి హరిప్రసాద్, సింగిల్ విండో ఛైర్మన్ వినోద్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్ తో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛత హి సేవా - 2026' విజయవంతం చేయండి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
జిల్లాలో సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛత హి సేవా - 2026' కార్యక్రమాలను సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు

స్వచ్ఛత కార్యక్రమాల షెడ్యూల్ : సెప్టెంబరు 17 - 18 (స్వచ్ఛ పాఠశాల -- యువ ఫర్ స్వచ్ఛత): వ్యర్థాల విభజనపై విద్యార్థులకు అవగాహన, స్వచ్ఛత జ్ఞాన యాత్రలు, వర్షపు నీటి సంరక్షణపై చర్చలు. సెప్టెంబరు 19 - 20 (టార్గెట్ యూనిట్ల సుందరీకరణ): అపరిశుభ్ర ప్రాంతాలను శుభ్రపరచడం, సెల్ఫీలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం. సెప్టెంబరు 21 - 22 (క్లీన్ పబ్లిక్ ప్లేసెస్): బస్టాండ్లు, మార్కెట్లు, ఆసుపత్రులు, నీటి వనరులు మరియు పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిరోధక చర్యలు. సెప్టెంబరు 23 - 24 (జన్ భాగీదారి అడ్వొకేసీ డ్రైవ్స్): డోర్-టు-డోర్ ప్రచారం, 4-వే సెగ్రిగేషన్, హోమ్ కంపోస్టింగ్, గుడ్డ సంచుల వాడకంపై అవగాహన. సెప్టెంబరు 25 - 26 (స్పోర్ట్స్ ఫర్ స్వచ్ఛత): వినాయక నిమజ్జనం తర్వాత ఘాట్ల పరిశుభ్రత, క్రీడా మైదానాల్లో జీరో-వేస్ట్ పోటీలు మరియు స్వచ్ఛతా డ్రైవ్‌లు. సెప్టెంబరు 27 (ప్రపంచ పర్యాటక దినోత్సవం): చారిత్రక, పర్యాటక ప్రదేశాల శుభ్రత మరియు పబ్లిక్ టాయిలెట్ల వద్ద దీపాలంకరణ. సెప్టెంబరు 28




- 29 (వ్యర్థాల నుండి సంపద) : వ్యర్థాలతో కళాఖండాలు ('కబాడ్ సే కలా'), రీసైక్లింగ్ మేళాలు, ఉత్తమ సృష్టికర్తల సత్కారం. సెప్టెంబరు 30 (సఫాయి మిత్ర సురక్షా): పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, రక్షణ పరికరాల అందజేత, సన్మానం. అక్టోబర్ 1 (శ్రమదానం): 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్' కార్యక్రమంలో భాగంగా ప్రజలు, అధికారుల సమిష్టి శ్రమదానం. అక్టోబర్ 2 (స్వచ్ఛ భారత్ దివస్): ప్రత్యేక గ్రామసభలు, పట్టణ కౌన్సిల్ సమావేశాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముందుగానే స్పష్టమైన షెడ్యూల్ రూపొందించి పూర్తిస్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా మరుగుదొడ్లను సురక్షితమైన, శుభ్రమైన ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలి.అధికారులు, స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు

# గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**-రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు.. -గూడూరు టౌన్ బిజెపి అధ్యక్షులు కే దయాకర్**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను గూడూరు పట్టణ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు కే. దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ కమిటీ సభ్యులు గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి, అనంతరం కేక్‌ను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల సమక్షంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న పలు సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదపడటంతో పాటు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు కే. దయాకర్ మాట్లాడుతూ నరేంద్ర





మోడీ రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా, అనంతరం భారత ప్రధానిగా 12 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ అనేక సంస్కరణలను అమలు చేశారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా కార్యనిర్వాహక సభ్యులు, గూడూరు పట్టణ శివాలయం దేవస్థానం చైర్మన్ బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆలోచనలు, ఆశయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. జిల్లా మహిళా మోర్చా నాయకురాలు బిందు మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా 33 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన చర్యలు చేపట్టడం ద్వారా మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.కార్యక్రమంలో గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ, సిబ్బంది, గూడూరు పట్టణ బీజేపీ ప్రధాన ప్రధాన కార్యదర్శులు పర్చ్వారు బాలకృష్ణ గౌడ్, ఎం రవీంద్ర ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసులు, పట్టణ కమిటీ కోశాధికారి నిరంజన్, నీలిధనంజయ ,మహిళా మోర్చా అధ్యక్షులు బాలామణి, యువ మోర్చా అధ్యక్షులు శివకుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికాలసురేష్, బిజెపి సీనియర్ నాయకులు తూపిలి రమేష్, లక్ష్మి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# గర్జించిన గూడూరు.. బంద్ సూపర్ సక్సెస్..

**● భారీ ర్యాలీ, అర్ధనగ్న ప్రదర్శన, రాస్తారోకో.. ● గురుకులం పునఃప్రారంభించే వరకు పోరాటం ఆగదు**
**● దళిత బిడ్డల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఊరుకోం ● కోట గురుకులం సాధన సమితి డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
కోటలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురుకులాన్ని పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కోట గురుకులం సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గూడూరు నియోజకవర్గ బంద్ విజయవంతమైంది. బంద్‌కు సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ(ఎంఎల్), ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్, ఏఎన్ఎఫ్ తదితర సంఘాలు మద్దతు ప్రకటించాయి. గూడూరు పట్టణంలో వందలాది మంది ఆందోళనకారులు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం టవర్ క్లాక్ సెంటర్లో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టవర్ క్లాక్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. గురుకులాన్ని పునఃప్రారంభించే వరకు తమ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. దళిత విద్యార్థుల విద్యా హక్కు, భవిష్యత్తుకు భంగం కలిగించే నిర్ణయాలను సహించబోమని హెచ్చరించారు. "దళిత బిడ్డలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు.. కోట గురుకులాన్ని సాధించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం" అని తేల్చిచెప్పారు. డీసీఓ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. బంద్‌కు స్పందిస్తూ పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా



మూసివేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, దుకాణాలను కూడా ఆందోళనకారులు మూసివేయించారు. వంద మందికి పైగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని నియోజకవర్గ బంద్‌ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు జీ. శశి కుమార్, షేక్ జమాలుల్లా, సునీల్ యాదాల, భీమవరపు నరసయ్య, బండ్ల హరి, నాయకుల ఫయాజ్, షేక్ గౌస్, ఎండీ. ఇబ్రహీం, అనిల్ కుమార్, ఎల్వీ సుబ్బయ్య, వెంకటేశ్వర్లు రాజు, డీపీ. పోలయ్య, ఎం. సునీల్, సురేష్ రెడ్డి, మణి, షఫీ హరన్, నరేంద్ర, షారుఖ్, రిజ్వాన్, ఖలీల్, ఆయా విద్యార్థి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే పులివర్తి నాని హెచ్చరిక..!

**ఎంపీడీవో కార్యాలయంలో 'ఎల్ నినో' ప్రభావం, మండల స్థాయి సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్ష..**
**తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి.. అలసత్వంపై 'స్వీట్ వార్నింగ్'..**

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకటమణిప్రసాద్ (నాని) స్పష్టం చేశారు. చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 'ఎల్ నినో' తీవ్రత, ఎండల ప్రభావం మరియు మండలంలోని మౌలిక వసతులపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, పారిశుధ్య తదితర అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా





పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి, ఆయా పంచాయతీల్లో తాగునీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, మురుగు కాలువల పూడికతీతతో పాటు ఇతర ప్రధాన సమస్యలు ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా అని ఆరా తీశారు.

**అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి - స్వీట్ వార్నింగ్:**

సమీక్షలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యలపై కొందరు అధికారులు సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, బాధ్యతారహితంగా వ్యవహరించడంపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, ప్రాథమిక అవసరాల విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని అధికారులకు గట్టిగా "స్వీట్ వార్నింగ్" ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు, స్థానిక ప్రతినిధులు తమ గ్రామాల పరిధిలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎంపీడీవో, ఈవోపీఆర్డీ, వివిధ శాఖల మండల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
చంద్రగిరి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలనుచంద్రగిరి మండల అధ్యక్షులు కాకి మాను మునిరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకుల సమక్షంలో ఏర్పాటుచేసిన కేకును కట్ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానం 13 సంవత్సరాల సీఎం పాలన మరియు 12 సంవత్సరాల ప్రధానమంత్రిగా ఆయన చేసినటువంటి ప్రభుత్వ పథకాలను వివరించారు.దేశ రక్షణకు ఆయన తీసుకున్నటువంటి నిర్ణయాలను మరియు భారతదేశ ఆర్థిక పరిస్థితిని 12 సంవత్సరాలు ముందు మరియు 12 సంవత్సరాల తర్వాత భారతదేశం యొక్క అభివృద్ధి ఎలా జరిగిందో వివరించడం జరిగినది. విశ్వకర్మ యువజన ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి పనిముట్లతో అలాగే వారి యొక్క జీవనశలికి ఉపయోగపడేటువంటి కుల వృత్తులతో పాటు ఆయన చేసినటువంటి కృషిని గుర్తు చేస్తూ, విశ్వకర్మ వారికి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల ఇంచార్జ్ డాక్టర్ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, రాష్ట్ర మీడియా ప్యాన్ లిస్టు గాలి పుష్పలత, మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రమణ్య యాదవ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వెంకటముని, మరియు జిల్లా కార్యదర్శులు హరినాథ్ రెడ్డి, శ్రీధర్, సునీల్ కుమార్ యాదవ్, నాయకులు మునేయ్య, దొరసామి, దొరసామ నాయుడు, నరేష్, శశి కుమార్, మోహన్ రాజు, టి.ఏ. ప్రసాద్, ఇందుశేఖర్, ప్రభాకర్ నాయుడు, జనార్దన్ నాయుడు, మధు బాబు, మరియు సీనియర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.




# గోకులాపురం వినాయక ఆలయంలో చోరీ.. రూ.50 వేలకు పైగా నగదు అపహరణ!

**- హుండీని పగులగొట్టి నగదు దోచుకెళ్లిన దుండగులు**
**- సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు.. రంగంలోకి దిగిన పోలీసులు**
**- వారం వ్యవధిలోనే మరో ఘటన.. గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం:
చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండల పరిధిలోని గోకులాపురం గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు బుధవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఆలయ హుండీని పగులగొట్టి అందులోని నగదును ఎత్తుకెళ్లారు. గత మూడు రోజులుగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతుండటంతో భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.





ఈ క్రమంలో హుండీలో సుమారు రూ. 50 వేలకు పైగా నగదు ఉండవచ్చని గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు భావిస్తున్నారు. ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు, స్థానికులు హుండీ పగులగొట్టి ఉండటం గమనించి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

**వరుస ఘటనలతో భయం గుప్పిట్లో గ్రామస్తులు:** కేవలం వారం రోజుల క్రితమే ఇదే ప్రాంతానికి అతి సమీపంలో చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఆ చేదు ఘటన మరువకముందే ఇప్పుడు ఏకంగా ఆలయంలోనే దొంగతనం జరగడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక యువత ఏమైనా చెడు వ్యసనాలకు బానిసై ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారా? లేక బయటి వ్యక్తులు ఎవరైనా రెక్కీ నిర్వహించి చోరీలకు తెగబడుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేవుడి సొమ్మును కూడా వదలకుండా అపహరించిన దుండగుల చర్యను భక్తులు, గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. గ్రామస్తుల సమాచారంతో రామచంద్రపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# అంగన్వాడీలో పరిశుభ్రమైన వంటగది

**- పిల్లలకు ఆరోగ్యకరమైన భోజనం**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా థీమ్--2లో భాగమైన "అంగన్వాడీ కేంద్రంలో తాజా వేడి భోజనం" కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా తల్లులను సమావేశపరిచి అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజూ అందించే తాజా వేడి భోజనం, పోషక విలువలు, భోజనం తయారీలో పాటించాల్సిన పరిశుభ్రతా





ప్రమాణాలపై అవగాహన కల్పిం చారు. అలాగే వంటగది పరిశుభ్రత, వంట పాత్రల శుభ్రత, ఆహార పదార్థాల పరిశుభ్రత, వంట చేసే ముందు మరియు భోజనం వడ్డించే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై లైవ్ డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఎస్.కె. మెహబూబి తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలో అందించే భోజనం పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహార పరంగా ఎంతో ముఖ్యమని తెలిపారు. వంటగది పరిశుభ్రత, పాత్రల శుభ్రత, చేతుల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించడం ద్వారా ఆహారం కలుషితం కాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా సూపర్వైజర్ ఆర్. సుజన తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజూ తయారు చేసే భోజనం నాణ్యతతో పాటు వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వంటగది, వంట పాత్రలు, నీరు, ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు, వంటకు ముందు మరియు పిల్లలకు భోజనం వడ్డించే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. పరిశుభ్రమైన వంటగదిలో తయారైన తాజా వేడి భోజనం పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు దేవసేనా, యశోద, కృష్ణవేణి, వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన రాష్ట్ర పండుగ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
వృత్తి నైపుణ్యమే సమాజ ప్రగతికి పునాది : జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు అన్నారు.
నిర్మాణంలో నైపుణ్యం కలిగిన వృత్తిదారులు, శిల్పులు, కార్మికుల పాత్ర అత్యంత కీలకమని, వారి శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతకు సమాజంలో ఎల్లప్పుడూ విశిష్టమైన గౌరవం ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విరాట్ విశ్వకర్మ జయంతి వెడుకలలో తిరుపతి మున్సిపల్ కమీషనర్ ఎం.జయకృష్ణ, డి.ఆర్.ఓ. నరసింహులు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చెసి , విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీ విరాట్ విశ్వకర్మ మహర్షిని సృష్టికర్తగా, శిల్పకళా నిపుణుడిగా, వాస్తుశాస్త్ర పితామహుడిగా గౌరవిస్తారని తెలిపారు. సృజనాత్మకత, శిల్ప నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, కష్టపడి పనిచేసే తత్వానికి విశ్వకర్మ మహర్షి ప్రతీకగా నిలుస్తారని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తి వృత్తి నిపుణులు, శిల్పులు, కార్మికులకు నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతను జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.పి రవి మనోహరాచారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి భరత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు , బీసీ సంక్షేమ శాఖ అధికారులు, బి.సి. హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 10

శుక్రవారం 18 సెప్టెంబరు 2026

# మోదీ పుట్టినరోజు సందర్భంగా మెగా 'రక్తదాన శిబిరం'

**• రక్తదాన శిబిరం భారీ విజయవంతం... కోలా ఆనంద్ • రక్తదాన శిబిరం నందు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, యువకులు • విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించిన కోలా ఆనంద్**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 76వ పుట్టినరోజుని పురస్కరించుకొని ఉదయం 8.00 గంటల నుంచి స్థానిక సరస్వతీ ఆడిటోరియం ( మధు హోటల్ ) నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడినది. నరేంద్ర మోదీ నిరంతరాయంగా గుజరాత్ ముఖ్యమంత్రిగా 13, ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు వెరసి 25 ఏళ్ల ప్రజాపరిపాలన సేవాలో ఒక్క రోజు కూడా సెలవు లేకుండా దేశానికీ ఒక సేవకుడుగా శ్రామిస్తున్నారని కోలా ఆనంద్ అన్నారు. '2047 నాటికీ భారత్'ను ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు దేశ సేవకుడైన శ్రీ నరేంద్ర మోదీ సంకల్పానికి ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో యువకులు, పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని విరివిగా రక్తాన్ని ఉదారంగా దానం చేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికీ రక్తదాన దాతలు అండగా నిలవాలని కోరారు.



రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపు మేరకు విశేషంగా పాల్గొని 200 మందికి పైగా దాతలు రక్తదానం చేయడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. ఆయురారోగ్యాలతో దేశం కోసం ధర్మం కోసం కృషి చేస్తున్న మోదీ గారికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూటమి నేతలతో కలిసి విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, కార్యవర్గ సభ్యులు కంద్రిగ ఉమా, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షులు ప్రజ్ఞాశ్రీ, మండల అధ్యక్షులు రాఘవనాయుడుకు ప్పం హరీష్ రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, వేదం కృష్ణయ్య, భాగితి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, కూటమి సీనియర్ నేతలు మాసరపు సుబ్బయ్య, మోరీ ఉమేష్, మద్దు మునిరాజ, దూమ్ము రాయల్, వజ్రం కిషోర్, జీవి అమర్నాథ్, లోకేష్ యాదవ్, గరికపాటి రమేష్, సొట్ట సుకుమార్, కోనేటి అయ్యప్ప, హుకీమ్ సింగ్, వాసు యాదవ్, గాధిపాకుల యతీష్, తానికొండ్ల భరత్ నాయుడు, ధర్మయ్య, ఫ్లెక్సీ కృష్ణా రెడ్డి, గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బయ్య, కుమార్ నాయుడు, చోటు, కుర్రకాల్వ వేణు, రవి అచ్చారి, భాస్కర్, తులసి తదితరులు పాల్గొన్నారు.

## 2047 ఇంధన స్వావలంబన లక్ష్యంపై విద్యార్థులకు అవగాహన

### మండల స్థాయి సెమినార్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం "భారత ఇంధన వనరులు -- 2047 సంవత్సరం అవకాశాలు, సవాళ్లు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, మండల విద్యాశాఖాధికారులు కె. రవీంద్రనాథ్, ఎ. ముని సుబ్రహ్మణ్యం హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ, 2047 నాటికి భారతదేశం ఇంధన రంగంలో స్వావలంబన సాధించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. బొగ్గు, చమురు వంటి సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించి, సౌరశక్తి, పవనశక్తి, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సౌర విద్యుత్ ఉత్పత్తి, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, ఇంధన పొదుపు పద్ధతులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసి ఆకట్టుకున్నారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన మండల స్థాయి సెమినార్‌లో విద్యార్థుల ప్రతిభను గుర్తించి బహుమతులు అందజేశారు. ఇందులో ఎన్. వితిక ప్రథమ బహుమతి, పీ. వైష్ణవి ద్వితీయ బహుమతి సాధించి ప్రశంసలు అందుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో భక్తిశ్రద్ధలతో గణపతి హోమం: పాల్గొన్న మాజీ దేవస్థాన చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

పట్టణంలోని కావమ్మ గుడి వీధి నందు వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి ప్రతిమ వద్ద శ్రావణ/భాద్రపద శుభ ముహూర్తాన గణపతి హోమం ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందస్తుగా కావమ్మ గుడి వీధి యూత్ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, మహాపూర్ణాహుతి హోమంలో ద్రవ్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, ఆలయ వేద పండితులు ఆయనకు స్వామివారి శేష వస్త్రం కప్పి సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆవులపాటి శ్రీనివాసరావు,వెంకీ, ఆకాశ్, కాట్రపల్లి చంద్రశేఖర్ రావు, మొగరాల గణేష్, కావమ్మ గుడి వీధి యువజన సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో వీధి ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## కడివేడు గ్రామంలో రక్తదాన శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

చిల్లకూరు మండలం కడివేడు గ్రామంలో ఉన్నటువంటి కల్పతరు అల్లై ప్రైవేట్ లిమిటెడ్ లో గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కల్పతరు కంపెనీ అధినేత అయినటువంటి లలిత్ కుమార్ జైన్ గారి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు సుమారు 30 మంది రక్తదాన దాతలు రక్తదానం చేశారు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తిరుమూరు సురేష్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాతలకు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే కల్పతరు అల్లై ప్రైవేట్ లిమిటెడ్ అధినేత పి లలిత్ కుమార్ జైన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పి డి జి కొణిదల మునిగిరీష్ గారు మాట్లాడుతూ రక్తదానం పలువురు ప్రాణాలు కాపాడుతుందని యువత ముందుకు వచ్చి రక్తదానాల్లో పాల్గొని మరికొందరి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తిరుమూరు సురేష్ రెడ్డి , పి డి జి. కే మునిగిరీష్ ఫాస్ట్ ప్రెసిడెంట్ బండి శ్రీధర్ రెడ్డి, పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ బొల్లు రాంప్రసాద్ గారు మరియు కల్పతరు అల్లై ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం మరియు ఎంప్లాయిస్ పాల్గొన్నారు




## రాజస్థాన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

రాజస్థాన్ రాష్ట్రం నందు స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలలో మునుపెనడు లేనివిధంగా సుమారుగా 3613 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మిఠాయి పంచుకొని సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు. ఐఐజ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రం నందు బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టడం భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో దేశం లో విజయం సాధిస్తుందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్ర నందు కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజల విజయం అని సుమారుగా 34.24% శాతం ఓట్లు సాధించడం కాంగ్రెస్ పార్టీ కి ప్రజలలో ఆదరణ పెరుగుతుందనడానికి సూచిక అని కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలు బాగుపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రేమసుందరం,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డిఎస్ఎస్ పథకంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను స్విచ్ఆన్ చేసి ప్రారంభించిన కన్స్ట్రక్షన్ ఈఈ బాలాజీ.



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని పలు గ్రామాల్లో ఆర్డిఎస్ఎస్ పథకము అమలు జరుగుతోంది. ఇందులో భాగంగా మదనంబేడు గ్రామంలో ఆర్డిఎస్ఎస్ పథకంలో గత రెండు నెలలుగా విద్యుదీకరణ పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్రామంలో 25 కె.వి 16 కొత్త ట్రాన్స్ఫార్మర్లను సంబంధిత కన్స్ట్రక్షన్ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో గురువారం స్థానిక విద్యుత్ శాఖ వాసు దేవయ్య ఆధ్వర్యంలో ఆర్డిఎస్ఎస్ కన్స్ట్రక్షన్ ఈఈ బాలాజీ డిప్యూటీ ఈఈ మునిరవిచంద్రతో కలిసి కొత్త ట్రాన్స్ఫార్మర్లకు పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. తదనంతరం స్విచ్ ఆన్ చేసి కొత్త ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ వాసుదేవయ్య మాట్లాడుతూ ఆర్డిఎస్ఎస్ పథకంలో విద్యుదీకరణ పనులు పూర్తి కావడంతో గ్రామంలో 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. దీంతోపాటు ఎస్సీ, ఎస్టీలు 50 మందికి ఉచితంగా సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఎల్ఎం మురుగయ్య,కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి,బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు రూరల్ మండలం పారిచర్ల రాజాపాలెం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థులకు కుర్చీలు, విద్యా సామగ్రి వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి రోటేరియన్ కనుమర్లపూడి శ్రీనివాసరావు దాతగా వ్యవహరించారు. అంగన్‌వాడి కేంద్రం, ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కుర్చీలు, అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకునేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించడం పట్ల పాఠశాల, అంగన్‌వాడి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ అధ్యక్షుడు ఆర్‌టీఎన్. ఎన్. కృష్ణం రాజు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకునే పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు మంచి విద్యా వాతావరణం కల్పిస్తే వారి భవిష్యత్తుకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్య, వైద్యం, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక అంశాలపై రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎన్. కృష్ణం రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ అధ్యక్షుడు రాజు వెంకటేశ్వర రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ కార్యదర్శి ఆర్‌టీఎన్. ఎం. హరనాథ్ రెడ్డి, అంగన్‌వాడి టీచర్ కే. కవిత, టీచర్ జై కళ్యాణ్, బి. ధనుంజయ రెడ్డి, శ్రీనివాసులు, ఎం. సుబ్రహ్మణ్యం రాజు, ఏ. బలరాంరెడ్డి, ఎస్.కె. మహబూబా, సీడీపీఓ సుజన, సూపర్‌వైజర్‌తో పాటు పాఠశాల, అంగన్‌వాడి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను అందించిన రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ సభ్యులకు గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## రుణాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

### -ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ దయానంద్



ప్రజాభూమి,
హిందూపురం టౌన్

వీధి వ్యాపారులు బ్యాంకులు అందిస్తున్న రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు ఆర్థికంగా ఎదగాలని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ హిందూపురం శాఖ మేనేజర్ దయానంద్ సూచించారు. హిందూపురం పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున ఆదేశాల మేరకు గురువారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో లోక కళ్యాణ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ దయానంద్ మాట్లాడుతూ, వీధి వ్యాపారుల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం, బ్యాంకులు అందిస్తున్న రుణ అవకాశాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. చిన్న వ్యాపారాలను విస్తరించుకునేందుకు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మెప్మా అధికారి ఎల్.గంగులయ్య మాట్లాడుతూ, లోక కళ్యాణ్ మేళా ద్వారా వీధి వ్యాపారులకు సులభతరంగా రుణాలు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. తీసుకున్న రుణాలను సకాలంలో సక్రమంగా చెల్లిస్తే తదుపరి దశలో మరింత ఎక్కువ రుణం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధి వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బప్పా శంకర్, మెప్మా సీఓలు నాగేంద్ర, వరలక్ష్మి, గంగరత్న, సదానంద, చిన్న నరసింహులు, డీఈఓ ఇబ్రహీం ఖాన్, ఆర్పీలు, వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛవ్యాధి చికిత్సా శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 20న మూర్ఛవ్యాధి చికిత్సా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వేదిక అధ్యక్షులు పి. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇ.టి. రామమూర్తి తెలిపారు. స్థానిక ఆర్‌పీజీటీ రోడ్డులోని అల్ హిలాల్ స్కూల్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న వారికి వైద్యులచే చికిత్స, తగిన వైద్య సలహాలు అందించనున్నట్లు తెలిపారు. మూర్ఛవ్యాధి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు.

## గణేష్ నిమజ్జనం నుంచి తిరిగొస్తుండగా ప్రమాదం ట్రాక్టర్‌ను ఢీకొన్న టాటా ఏస్.. ఇద్దరి పరిస్థితి విషమం



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

గణేష్ నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల్లోకి వెళితే నాయుడుపేట మండలం గొట్టిప్రోలు గ్రామానికి చెందిన మల్లి కిష్టమ్మ (50),మల్లి వెంకటేశ్వర్లు (40) తుపిలిపాలెంలో జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా అందలమాల రొయ్యల గుంటల సమీపంలో ట్రాక్టర్,టాటా ఏస్ వాహనానికి సంబంధించిన ప్రమాదం జరిగినట్లు ఈ ప్రమాదంలో మల్లి కిష్టమ్మ,మల్లి వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడగా స్థానికులు వెంటనే వారిని 108 సహాయంతో చికిత్స నిమిత్తం వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారికి శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టు వస్త్రాల సమర్పణ

### కార్యనిర్వహణ అధికారి బి కే వెంకటేశ్వర్లు ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీ కాళహస్తి ఆలయం

రెండు పుణ్యక్షేత్రాలు... ఒకే ఆధ్యాత్మిక బంధం... భక్తితో సాగుతున్న ధర్మసేవ శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతో... వరసిద్ధి వినాయకునికి పట్టు వస్త్రాల సమర్పణ శ్రీకాళహస్తి నుంచి కాణిపాకం వరకు... భక్తి బంధం, ధర్మసేవే మా సంకల్పం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారికి శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టు వస్త్రాల సమర్పణ చిత్తూరు జిల్లా, ఐరాల మండలం, కాణిపాకంలో కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి, శ్రీ జ్ఞానప్రసూనాంబ దేవస్థానం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ సాయి కొట్టే ప్రసాద్ ధర్మపత్ని దేవి ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్లు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తులందరికీ స్వామివారి అనుగ్రహం లభించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. శ్రీకాళహస్తి మరియు కాణిపాకం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల మధ్య ఆధ్యాత్మిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేసేలా ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

## శ్రీసిటీలో షటిల్ బస్సు సర్వీసులు ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి తడ.

ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (– ఐలా) ఆధ్వర్యంలో శ్రీసిటీలో అంతర్గత ఉచిత షటిల్ బస్సు సర్వీసులను ప్రారంభించారు. గురువారం ఉదయం జీరో పాయింట్ వద్ద ॠా××జ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి జెండా ఊపి సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలతో పాటు ఈ ప్రాంత నివాసితుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పనిదినాలలో ప్రతి 45 నిమిషాలకు పారిశ్రామికవాడలోని వివిధ ముఖ్య ప్రాంతాలను అనుసంధానిస్తూ బస్సులు రాకపోకలు సాగిస్తాయన్నారు. చెల్లుబాటు అయ్యే ఏదైనా ఫోటో గుర్తింపు కార్డు చూపించి షటిల్ సేవలను వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీలో సామాజిక మౌళిక వసతులను బలోపేతం చేయడంలో ఇదో మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. పారిశ్రామికవాడలో పర్యావరణహిత, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం అందించడం ద్వారా ఉద్యోగులు, విద్యార్థులు, సందర్శకులు, పరిసర గ్రామాల ప్రజలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.

## ప్రతి గ్రంథాలయాన్నిక్షుణ్ణంగా పరిశీలిస్తున్న రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి మినిగ్రంథాలయాన్ని (బి డి సి సెంటర్) ఆకస్మికంగా సందర్శించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి. గుత్తి వారి పల్లి గ్రామంలో ఉన్నటువంటి మిని గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి గ్రామస్తులు రీడర్స్ తో ప్రత్యేకంగా సమావేశమై మీకు న్యూస్ పేపర్ అందుబాటులో ఉన్నాయా అదేవిధంగా 15 రోజులకు ఒకసారి దగ్గర్లోని రేణిగుంట శాఖ గ్రంథాలయం నుంచి పుస్తకాలు అందుబాటులోకి వస్తున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా సారథ్యంలో గ్రంథాలయాలను గ్రామీణ స్థాయిలో అభివృద్ధి చేయాలని లక్ష్యముతో పని చేస్తా ఉంది అని అన్నారు అదేవిధంగా విద్యార్థులను పుస్తక పఠనం వైపు మొగ్గు చూపే విధంగా కృషి చేయాలని కోరారు నిరుద్యోగ యువతకు ఈరోజు కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగ అవకాశాల్ని అందిస్తోంది మన మిని గ్రంథాలయంలో నిరుద్యోగ యువతకు ఉపయోగపడేటటువంటి పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయి గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి యువత అయొక్క పుస్తకాలను వినియోగించుకుని వారి మేధాశక్తిని పెంచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మిని గ్రంథాలయ నిర్వహకుడు ముద్దు కృష్ణ బాలాజీ రెడ్డి పద్మనాభ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ..

## - : విశ్వవిద్యాలయం, జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించిన కమిటీ..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు గురువారం అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విశ్వవిద్యాలయం మరియు జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును కమిటీ సమీక్షించింది. గుంటూరు ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ నేతృత్వంలో సభ్యులు నంద్యాల ఎమ్మెల్సీ కాంట్రాక్టర్ ఇస్సాక్ బాషా, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా సెనేట్ హాలులో విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందితో కమిటీ సభ్యులు ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్, రిజిస్ట్రార్ డా.ఇ.రమేష్ బాబు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమ కమిటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సమ్మిళిత విద్యను ప్రోత్సహించేందుకు ఎంతో ప్రాధాన్యత కలిగినదని అన్నారు. మిజోరం విశ్వవిద్యాలయంలో 22 సంవత్సరాల పాటు పనిచేసిన తన అనుభవాన్ని గుర్తుచేస్తూ, విభిన్న సాంస్కృతిక, భాషా, జాతి నేపథ్యాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందన్నారు. భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వమని పేర్కొంటూ, వివిధ రంగులు, రకాల పుష్పాలతో రూపొందిన పూలమాలను భారతదేశంతో పోల్చారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి 45 సంవత్సరాల ఘనమైన వారసత్వం ఉందని, ప్రస్తుతం సుమారు 3,500 మంది విద్యార్థులకు విశ్వవిద్యాలయం విద్యను అందిస్తోందని, వీరిలో గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు విశ్వవిద్యాలయ వసతి గృహాల్లో నివసిస్తున్నారని ఉపకులపతి తెలిపారు. అనంతపురం విద్యా, పారిశ్రామిక, పారిశ్రామికవేత్తల కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, ఈ ప్రాంతంలో ప్రముఖ ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యలోకి ప్రవేశిస్తున్న విద్యార్థుల్లో గణనీయమైన సంఖ్యలో మొదటి తరం విద్యార్థులు ఉన్నారని, వికసిత్ భారత్ ఏ2047, స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ జ్యోతి కుమార్ అన్నారు. ఎస్కేయూ పరిధిలో సుమారు 95 అనుబంధ కళాశాలలు ఉన్నాయని, విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో సుమారు 55 శాతం మంది మహిళలు ఉన్నారని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం పొందుతున్నారని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు విద్యార్థులకు విలువైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నప్పటికీ, ఉన్నత విద్య ద్వారా విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన జ్ఞానం, నైపుణ్యాలు కూడా అందించాల్సిన అవసరం ఉందని ఉపకులపతి పేర్కొన్నారు. మారుతున్న పారిశ్రామిక, ఉపాధి అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలను రూపొందించాలని, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహికత, ఉపాధి సామర్థ్యాలను పెంపొందించాలని ఆయన సూచించారు. డా. బి.ఆర్. అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం విద్య, సామాజిక అభివృద్ధి, దేశ నిర్మాణానికి అందించిన స్ఫూర్తిదాయక సేవలను ఉపకులపతి గుర్తుచేశారు. విద్యార్థులు విస్తృతంగా పఠనం చేయాలని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, అత్యుత్తమ ప్రతిభను కనబరిచి దేశ భవిష్యత్తుకు అర్థవంతమైన సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ, సమాజ పరివర్తనలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, దేశ అభివృద్ధికి విద్య ప్రాథమిక ఆధారమని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు సమాజంలోని అన్ని వర్గాల నిరంతర, సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ప్రస్తుత పోటీ



వాతావరణంలో కేవలం విద్యార్హతలు మాత్రమే సరిపోవని, విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు, ఇతర సాఫ్ట్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని, ఔత్సాహికతను ప్రోత్సహించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు, వసతి గృహ సౌకర్యాలు సహా వివిధ సంక్షేమ చర్యలను అమలు చేస్తోందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలని, వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితర రంగాలతో పాటు అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మైనారిటీల సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ విధానాల అమలుపై సమావేశంలో స్వీకరించిన సూచనలు, అభిప్రాయాలను కమిటీ పరిశీలించి, తగిన సిఫారసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పిస్తుందని ఆయన తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో మైనారిటీ సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రత్యేక మైనారిటీ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, మైనారిటీ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలతో పాటు వసతి గృహాల ఏర్పాటును పరిశీలించాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా ఉద్యానవనం, ఆహార శుద్ధి, పారిశ్రామిక అభివృద్ధి రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రానున్న సంవత్సరాల్లో పలు పరిశ్రమలు, పెట్టుబడి ప్రాజెక్టుల ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో కూడా అభివృద్ధి జరుగుతోందని, బోధనా రంగంతో సహా వివిధ రంగాల్లో నియామకాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. నంద్యాల ఎమ్మెల్సీ కాంట్రాక్టర్ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్యే కీలకమని, రాష్ట్రం, దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం కార్యకలాపాలపై కూడా చర్చించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం జజుణవీ యాప్, వెబ్‌సైట్ ద్వారా అందిస్తున్న కోచింగ్, మార్గదర్శక కార్యక్రమాల గురించి తెలుసుకుని, విద్యార్థులు ఈ ఉపయోగకరమైన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మైనారిటీలకు సంబంధించిన ప్రవేశాలు, నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనల అమలుపై కమిటీ సమీక్ష సమావేశం అనంతరం ఉపకులపతి సమావేశ మందిరంలో మైనారిటీలకు సంబంధించిన ప్రవేశాలు, నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనల అమలుపై కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించింది. విశ్వవిద్యాలయ అధికారులు సంబంధిత రికార్డులను కమిటీకి సమర్పించి, సభ్యులు కోరిన సమాచారం, వివరణలను అందించారు. కమిటీ సభ్యులు ఎస్కేయూలోని అటల్ ఇన్క్యుబేషన్ సెంటర్ కార్యకలాపాల గురించి తెలుసుకుని ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. సీఈఓ చంద్రమౌళి ఇన్క్యుబేషన్ సెంటర్ కార్యకలాపాలు, స్టార్టప్‌లు, విజయాలు, ఆవిష్కరణ కార్యక్రమాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న సహాయ సహకారాలను కమిటీకి వివరించారు. విద్యార్థులు, యువ ఆవిష్కర్తల్లో ఆవిష్కరణ, ఔత్సాహికత, స్టార్టప్‌ల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమం విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహికత, ఉపాధి మరియు మైనారిటీల సంక్షేమ చర్యలను మరింత బలోపేతం చేయడంపై చర్చలతో ముగిసింది.

# పోరుమామిళ్లలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్లలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర, బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్, నాయుడు, అసెంబ్లీ కో-కన్వీనర్ పల్లంసెట్టి పండారి, ఉపాధ్యక్షులు చెన్నయ్య, బ్రహ్మయ్య, యువ మోర్చా అధ్యక్షుడు భారత్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తమ్మిశెట్టి రమణ, మైనారిటీ నాయకుడు ఇమ్రాన్, మండల జనసేన నాయకుడు నాగిరి రమణ, బొల్లా వెంకటసుబ్బయ్య, కోటపాటి వెంకటేష్, గనుగపెంట, ప్రధాన కార్యదర్శి దుల్లా శ్రీనివాస్ రెడ్డి, వి.హెచ్.పి నాయకుడు ఉండేలా శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ నాయకులు పుల్లపునాయుడు సర్ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడీ వినోద్ సరెండర్‌పై విభిన్న ప్రతిభావంతుల జేఏసీ సంబరాలు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.

విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వినోద్‌కుమార్‌ను ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాతృశాఖకు సరెండర్ చేయడంపై వికలాంగుల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం చిత్తూరులోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఏడీ వినోద్‌కుమార్‌పై అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించి గత ఐదు నెలలు ముందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ కు ఫిర్యాదులు అందజేశామని తెలిపారు. ఫిర్యాదులపై విచారణ పూర్తిచేసి చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. అవినీతి చేస్తున్న ఏడి ఉన్నందున గత ఐదు నెలలుగా కార్యాలయానికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వెళ్లే మార్గాన్ని పసుపు నీటితో శుద్ధి చేశారు. ఆరోపణలపై చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, విచారణ అధికారులు, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ ఐఏఎస్ లకు జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

# ఎన్నికలు సజావుగా జరిగితేనే ఎవరి సత్తా ఏమిటో తేలుతుంది

## నిరుత్సాహాన్ని పక్కనపెట్టి ఉత్సాహంతో పని చేయండి - వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం: ఎంపీ అవినాష్ రెడ్డి





ప్రజాభూమి, పులివెందుల

కార్యకర్తలు నిరుత్సాహాన్ని పక్కన పెట్టి ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల ఇన్చార్జ్ మదన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర పాల్గొన్నారు. ముందుగా దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన గుర్తింపు కార్డులను కార్యకర్తలకు పంపిణీ చేశారు. 'వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన' పేరుతో మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ ఓసీకి కేటాయిస్తే వైఎస్ మనోహర్ రెడ్డిని అభ్యర్థిగా మాజీ సీఎం జగన్ నిర్ణయించారని వెల్లడించారు. రిజర్వేషన్ మారిన పక్షంలో మనోహర్ రెడ్డి నేతృత్వంలో మంచి అభ్యర్థిని బరిలోకి దింపుతామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పులివెందుల మున్సిపాలిటీకి రూపాయి నిధులైనా కేటాయించలేదని ప్రశ్నించారు. రైతుల కోసం రూ.26 కోట్లతో నిర్మించిన కోల్డ్ స్టోరేజ్ పనులు పూర్తయినా ప్రారంభించలేదని, రూ.480 కోట్ల తాగునీటి పథకంలో 70% పనులు పూర్తి చేశామని, మిగిలినవి ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయడం లేదని ఆరోపించారు. మెడికల్ కాలేజీకి కేటాయించిన 50 సీట్లను వెనక్కి పంపి కళాశాలను నిర్వీర్యం చేశారని, పరికరాలను ఇతర ప్రాంతాలకు తరలించారని విమర్శించారు. టీడీపీ పోలీసులు, దండుపాళ్యం బ్యాచ్ లను నమ్ముకుని ఎన్నికలకు వెళ్లాలని చూస్తోందని ఆరోపించారు. పులివెందులలో కొందరు నాయకులకు 25 మంది వరకు గన్ మెన్లను ఏర్పాటు చేశారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే ఊరుకునేది లేదని, ఒక్క దెబ్బకు నాలుగు దెబ్బలు బదులిస్తామని హెచ్చరించారు. ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, టీడీపీ కూడా సహకరించాలని కోరారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగితేనే ఎవరి సత్తా ఏమిటో ప్రజలకు తెలుస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, కార్యకర్తల శ్రేయస్సు కోసం బీమా సదుపాయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం

## --స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## --ప్రజలకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పిలుపు




ప్రజాభూమి,
హిందూపురం టౌన్

హిందూపురం పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున పిలుపునిచ్చారు. స్వచ్ఛత హీ సేవా-2026 కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాలను గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా 36 డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పనిముట్లను అందించామన్నారు. పట్టణంలోని పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి చెత్త ట్రాక్టర్ల ద్వారా తరలించే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలోనే కాకుండా ఇళ్ల చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జన సమయంలో నెట్‌జీరో లక్ష్య సాధనకు ప్రజలు సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం ద్వారా స్వచ్ఛ హిందూపురం నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, ప్లాస్టిక్ బ్యాగులు, ప్లేట్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి క్రైస్తవ మత పెద్దల సహకారం

## -ప్రశాంతంగా నిర్వహణకు పోలీసులకు సంపూర్ణ సహకారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఈ నెల 20న జరగనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని మతాల ప్రజలు సహకరించాలని ఏఎస్పీ కె.వి. మహేష్ కోరారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం హిందూపురం ఎస్‌డీపీఓ కార్యాలయంలో పట్టణంలోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ పాస్టర్లు, మత పెద్దలతో ఏఎస్పీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో పట్టణంలో శాంతిభద్రతలు, మత సామరస్యం, ప్రజల సౌకర్యం తదితర అంశాలపై చర్చించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని క్రైస్తవ పాస్టర్లు, మత పెద్దలు తెలిపారు. ఆదివారం నిమజ్జన కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో భక్తులు, ప్రజలు, పోలీసు సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తమ చర్చిల్లో నిర్వహించే ఆదివారం ప్రార్థనలను ఉదయం 11 గంటల్లోపు ముగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిమజ్జన కార్యక్రమం సాగే సమయంలో సాయంత్రం ప్రార్థనా కార్యక్రమాలను నిర్వహించకుండా సహకరిస్తామని తెలిపారు. అలాగే నిమజ్జన బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది, వినాయక భక్తులు, ఇతరులకు అవసరమైన ప్రాంతాల్లో ఆహారం, అల్పాహారం, స్నాక్స్ అందించి తమ వంతు సహకారం అందిస్తామని మత పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ కె.వి. మహేష్ మాట్లాడుతూ, హిందూపురంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావం, మత సామరస్యంతో పండుగ కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వినాయక నిమజ్జనకార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజలు, విగ్రహాల నిర్వాహకులు, అన్ని మతాల పెద్దలు పోలీసు శాఖకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐలు ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ప్రసాద్ బాబు, ఎస్ఐ రాజేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్

## - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పట్టణంలోని రెడ్డయ్య కాలనీలో తీవ్రమైన దీర్ఘకాలిక అనారోగ్యంతో మంచానికే పరిమితమైన ఓ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులతో వివరాలు తెలుసుకుని, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. వైద్యుల ధ్రువీకరణ ఆధారంగా డీఎంహెచ్ఓ ద్వారా పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే తమ ధ్యేయమని రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్, జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సమాన పనికి సమాన వేతనం కోసం పోరాటం ఉధృతం

## -నవంబర్ 1, 3 తేదీల్లో చలో ఢిల్లీకి పిలుపు.. -డెత్, రిటైర్మెంట్ కార్మికుల సమస్యలపై చర్చ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతోపాటు కార్మికులను పర్మినెంట్ చేయాలని, డెత్, రిటైర్మెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 1, 3 తేదీల్లో చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహరావు, జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణతో పాటు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుంచి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, పర్మినెంట్ అంశాలపై చర్చించారు. డెత్, రిటైర్మెంట్ కార్మికులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. అలాగే 2026 సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదుపై సమావేశంలో సమీక్షించారు. సభ్యత్వాన్ని విస్తృతంగా చేపట్టి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాలను మండల, మున్సిపల్ స్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజి పుష్పాంజలి



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
సెప్టెంబరు 17 విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో విశ్వకర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ శిల్పకళ, నిర్మాణ రంగం, సాంకేతిక నైపుణ్యాలతో సమాజ అభివృద్ధికి సేవలందిస్తున్న వృత్తి నిపుణులు, కార్మికులు, శిల్పులు, కళాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంప్రదాయంలో విశ్వకర్మను సృష్టికర్తగా, శిల్పకళకు ఆద్యుడిగా భావిస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## ఘనంగా జరిగిన వీర్నాల ఫౌండేషన్ అధినేత బాలాజీ జన్మదిన వేడుకలు



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
గూడూరు మండలం కోకా నారాయణ పాలెం గ్రామంలో వీర్నాల ఫౌండేషన్ అధినేత వీర్నాల బాలాజీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ జన్మదిన మహోత్సవానికి వివిధ పార్టీల నాయకులు, వీర్నాల అభిమానులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను తిలకించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో వెలసిన సీతారామ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం గ్రామస్తుల నడుమ భారీ కేక్ కటింగ్ చేసి, గజమాలతో బాలాజీ గారిని ఘనంగా సత్కరిం చారు. అనంతరం రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. తదుపరి ఏర్పాటు చేసిన వేదికపై నాయకులు, అభిమానులు బాలాజీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామప్రజలకు విందు భోజనంఏర్పాటు చేసి ,ఆడపడుచులకు చీరలు పంపిణ 13వతేదీన ఐ టెస్టులు చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.



## నందం పద్మావతి మృతి..అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు



మచిలీపట్నం ప్రజాభూమి (ప్రతినిధి): సీనియర్ పాత్రికేయులు, కథ, నవల రచయిత నందం రామారావు ద్వితీయ కుమార్తె నందం పద్మావతి గురువారం అర్ధరాత్రి గుండెపో టుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె మృతి వార్తతో నందం రామారావు కుటుం బంలో తీవ్ర విషాదం అలుముకుంది. ఎంతో ఆప్యాయంగా ఉండే కుటుంబ సభ్యురాలు అకస్మాత్తుగా దూరం కావడంతో కుటుంబ సభ్యులు, బం ధు వులు, స్నేహితులు శోక సంద్రంలో మునిగిపోయారు.పద్మావతి మృతితో కు టుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృత దేహం వద్ద కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు పలువురిని కలచివేసింది. ఆమె భౌతికకాయాన్ని సందర్శించిన నగరంలోని పలువురు ప్రముఖులు, పాత్రికేయులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు నందం పద్మకు నివాళులర్పించారు.పద్మావతి అంత్యక్రియలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అశ్రునయనాల మధ్య హిందూ సంప్రదాయ పద్ధతిలో దహన సంస్కా రాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్య లో అంత్యక్రియల్లో పాల్గొని పద్మావతికి తుది వీడ్కోలు పలికారు.ఆమె ఆకస్మిక మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. పద్మావతి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## ప్రజా సేవకులు గుర్తించాలి..

### అబ్దుల్ కలాం సేవా సమి తి అధ్యక్షులు వెంకటరావు ఆరోగ్యం నిలకడగా ఉండాలి : వెస్ట్ జోన్ ఏసిపి దుర్గారావు

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి





వ్యవస్థాపక అధ్యక్షులు ఇటీవల మోకాలు సర్జరీ చేపిం చుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వేముల వెంకట్రా వుని. వెస్ట్ జోన్ ఏసిపి దుర్గారావు పరామ ర్శిం చారు ఈ సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి పేరు మీద వెంకట్రావు ఎన్నో సేవా కార్యక్ర మాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫాం, ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆయన త్వరగా కోలుకోవాలని తిరిగి వచ్చి పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

### పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, నోటీసుల విచారణను అక్టోబర్ 5లోపు పూర్తి చేయాలి
### అక్టోబర్ 9న తుది ఓటర్ల జాబితా ప్రచురణ....
### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల మేరకు రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియ పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో గురువారం వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నోటీసుల జారీ, నోటీసులపై విచారణ, ఓటరు కార్డుల ఫోటోలను అప్డేట్ చేయడం, ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తుల విచారణ స్థితి, బూత్ లెవల్ అధికారులతో (BLO) ఫోన్ కాల్స్ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు. జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మొత్తం 1,94,681 మందికి నోటీసులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. వీరిలో ఇప్పటివరకు 1,87,335 మందికి విచారణ పూర్తి చేయగా, ఇంకా 7,346 మందికి విచారణ నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలోని 'ఇతరుల' కేటగిరీలో మొత్తం 13, 95,044 మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు. వీరిలో తుది ఓటర్ల జాబితా కోసం 13,15,882 మందిని పార్క్ చేయడం జరిగిందని, ఇంకా 79,162 మంది పెండింగ్‌లో ఉన్నారని వివరించారు. పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను కూడా నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయ నున్న ట్లు తెలిపారు. ఓటరు కార్డుల ఫోటోలను అప్డేట్ చేసే ప్రక్రియలో జిల్లాలో మొత్తం 6,51,452 మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు బూత్ లెవల్ అధికారులు 5,13,116 మంది ఓటర్ల ఫోటోలను అప్డేట్ చేశారని చెప్పారు. BLOలు అప్డేట్ చేసిన ఫోటోలలో 3,93,728 మందికి సంబంధించిన వివరాలను ఇఆర్ఓలు ఆమోదించడం జరిగిందని తెలిపారు.మిగిలిన ఫోటో అప్డేట్, ఆమోద ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు, చేర్పులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులపై కూడా సమావేశంలో సమీక్ష జరిగింది. ప్రస్తుతం జిల్లాలో ఫారం–6 దరఖాస్తులు – 6,281, ఫారం–7 దరఖాస్తులు – 1,169, ఫారం –8 దరఖాస్తులు – 4,862 పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఈ దరఖాస్తులన్నింటిపై అక్టోబర్ 5వ తేదీలోపు విచారణ ప్రక్రియను పూర్తి చేసి, ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన దరఖాస్తులను తుది ఓటర్ల జాబితాలో ప్రచురించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫారం–6, ఫారం–8 దరఖాస్తులకు సంబంధించి అధిక సంఖ్యలో తిరస్కరణలు నమోదైన నియోజకవర్గాల వివరాల ను కూడా సమావేశంలో సమీక్షించినట్లు కలెక్టర్ తెలిపారు. తిరస్కరణకు దారితీసిన కారణాలు, దరఖా స్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలను నిబంధనల మేరకు పరిశీలిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారులతో నేరుగా మాట్లాడేందుకు అందుబాటులో ఉన్న 'Book a Call with BLO' సేవకు సంబంధించి కూడా



పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం 15 ఫిర్యాదులు 48 గంటల వ్యవధిలోపు పెండింగ్‌లో ఉన్నా యని కలెక్టర్ తెలిపారు. వాటిని నిర్దేశిత గడువు లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల విచారణ, దరఖా స్తుల పరిశీలన, ఫోటో అప్డేట్, బిఎల్ఓ-ఇఆర్ఓ స్థాయి ప్రక్రియలు తదితర అంశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ డా.జి .లక్ష్మీశ తెలిపారు. అక్టోబర్ 5వ తేదీని విచారణ ప్రక్రియకు తుది గడువుగా పాటిస్తూ, నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, అక్టోబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రి యను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం, నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## నరేంద్రమోడీ సారధ్యంలో గర్వదాయక స్థాయికి భారత్



### వనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలు
### మోపిదేవి దేవస్థానంలో ప్రధాని పేరిట ప్రత్యేక పూజలు
### మొక్కలు నాటిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలో భారత్ ప్రపంచ దేశాల్లో గర్వదాయక స్థాయికి చేరుకుందని అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం మోపిదేవిలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్ల పల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో వేద పండితులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వామివారి నాగపుట్టలో పాలు పోసి పూజలు చేశారు. గర్భాలయంలో ప్రధాని నరేంద్రమోడీ పేరిట ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయనకు డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు పట్టు వస్త్రాలతో సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం బహుకరించగా, ప్రధాన అర్చకులు బుద్ధ పవన్ కుమార్ శర్మ నేతృత్వంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందచేశారు. ఈ సందర్భంగా మోపిదేవిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశానికి సుస్థిర పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాల్లో అనేక అస్థిర పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ, భారతదేశం మోడీ నాయకత్వంలో దేశం ప్రగతి సాధిస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అభివృద్ధి నిధులు సమకూరి రాష్ట్రం ప్రగతి సాధిస్తోందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో బీజేపీ అంగీకారంతో ఏర్పడిన కూటమి ఎన్నికల్లో ఘన విజయం స్వంతం చేసుకుని ఏర్పాటు చేసిన ప్రభుత్వం ద్వారా రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాన మంత్రి మోడీకి ధన్యవాదములు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, తహసీల్దార్లు ఎస్.భవాని, ముప్పిరిశెట్టి హరనాథ్, ఎంపీడీఓ స్వర్ణ భారతి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరువోలు బుచ్చిరాజు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి, బీజేపీ జిల్లా కార్యదర్శి వేములపల్లి శ్రీహరి, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, బీజేపీ మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, తాళ్లూరి హరి హరప్రసాద్, శోభిల ఏడుకొండలు, మాజీ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, సొసైటీ చైర్మన్లు కోసూరు నాగమల్లేశ్వరరావు, బళ్ళ సీతారాంప్రసాద్, కూటమి నాయకులు బాదర్ల లోలాక్షు నాయుడు, మెరకనపల్లి నరేష్, కూరేటి రాఘవ, దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, పయ్యావుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






## బాయన బాబ్జీ ఆమరణ దీక్షకు వైఎస్సార్‌సీపీ మద్దతు

### "బీసీలంటే కూటమి ప్రభుత్వానికి చిన్నచూపు": వైసిపి నేతలు
### నగరాల కార్పొరేషన్‌కు తక్షణమే చైర్మన్‌ను నియమించాలి: మాజీ మంత్రి వెలంపల్లి డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
రాష్ట్ర నగరాల కమ్యూనిటీ కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలనే న్యాయమైన డిమాండ్‌తో ఏపీ రాష్ట్ర నగరాల సంఘం అధ్యక్షులు బాయన బాబ్జీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. విజయవాడ వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలోని రాష్ట్ర నగరాల సంఘం కార్యాలయం వద్ద ఐదు రోజులుగా కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ మంత్రులు వెలంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అసిఫ్, మాజి కార్పొరేటర్లు, వైసిపి నాయకులు తదితరులు బాబ్జీ ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకుని, రోజురోజుకూ ఆయన పరిస్థితి క్షీణిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వానికి కనీసం బీసీల గొంతు వినపడటం లేదని మండిపడ్డారు. మాటల్లో మాత్రమే బీసీలని చెప్పుకునే ఈ ప్రభుత్వం, ఐదు రోజులుగా ఒక బీసీ నాయకుడు ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే కనీసం స్పందించకపో వడం సిగ్గుచేటన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో నాగవంశీయులు, నగరాలు కలిపి ఒకే కార్పొరేషన్ ఉంటే.. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నగరాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాజకీయంగా ఉన్నత పదవులు ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం నగరాల ద్రోహిగా మిగిలిపోతోందని, ఇప్పటికైనా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కళ్ళు తెరిచి బాబ్జీ న్యాయమైన కోరికను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. బాబ్జీ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం దీక్ష చేస్తున్నారని స్పష్టం చేశారు.



నగరాల ప్రజలకు ఏదైనా సమస్య వస్తే చెప్పుకోవడానికి కార్పొరేషన్ చైర్మన్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు నగరాలకు అండగా ఉంటామని చెప్పిన స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు.. ఐదు రోజులుగా దీక్ష జరుగుతున్నా వచ్చి పలకరించే తీరిక లేదా అని ప్రశ్నించారు. బాబ్జీ ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినే వరకు ప్రభుత్వం చోద్యం చూడటం దుర్మార్గమని, ఆయన పోరాటానికి వైఎస్సార్‌సీపీ చివరి వరకు అండగా నిలుస్తుందని తెలిపారు.మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి నగరాల కమ్యూనిటీని బీసీ జాబితాలో చేర్చి అండగా నిలిచారని, ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి నగరాల వర్గానికి అత్యున్నత గుర్తింపు ఇచ్చారని తెలిపారు. దుర్గగుడి చైర్మన్ పదవి, శ్రీశైలంలో సత్రం కోసం స్థల కేటాయింపుతో పాటు, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ ఓసీ మేయర్ స్థానాన్ని నగరాల వర్గానికి కేటాయించి రాయన భాగ్యలక్ష్మి గారిని కూర్చోబెట్టిన ఘనత వైఎస్సార్‌సీపీదేనని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నగరాల కార్పొరేషన్‌కు తక్షణమే చైర్మన్‌ను నియమించి బాబ్జీ ప్రాణాలను కాపాడాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. బోర్డు మెంబర్లు ఉన్నప్పటికీ గత 11 నెలలుగా చైర్మన్ పదవిని భర్తీ చేయకపోవడం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల్లో 'జయహో బీసీ' అని నినాదాలు ఇచ్చిన కూటమి పార్టీలు, అధికారంలోకి వచ్చాక బీసీలకు కుర్చీ కాదు కదా.. కనీసం చైర్మన్ పదవులను కూడా భర్తీ చేయకుండా రోడ్డున పడేసి ప్రాణత్యాగాలు చేసే పరిస్థితి తీసుకొచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ హయాంలో, జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో నగరాల సమస్యలను గుర్తించి గౌరవప్రదమైన స్థానం కల్పిస్తే, నేటి పాలకులు వారి ఓట్లు తీసుకుని వారి సమస్యలను గాలికొదిలేశారని విమర్శించారు.

## ఉద్యోగుల మానసిక ఆరోగ్యానికి ప్రత్యేక కార్యక్రమం

### ప్రతి గురువారం ఉచిత మానసిక ఆరోగ్య సెషన్స్
### ల్లా కలెక్టర్ చొరవతో ఆకర్ష ఫౌండేషన్ భాగస్వామ్యంతో కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఉద్యోగ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ చొరవతో ప్రత్యేక మాన సిక ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం జిల్లా క్యాంపు కార్యాలయంలో ఉద్యోగుల కోసం ఒత్తిడి నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు ఎదుర్కొనే పని ఒత్తిడిని గుర్తించడం, నియంత్రించడం, మానసిక సమస్యలను అధిగమించడం, పని–వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత పాటించడం వంటి అంశాలపై నిపుణులు అవగాహన, కౌన్సెలింగ్ అందించారు. ఈ కార్యక్రమానికి 'ఆకర్ష ఫౌండేషన్' భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వెంకటశంకర్ రావు ఆధ్వర్యంలో సుమారు 150 మంది సైకాలజిస్టుల బృందం ఉచిత మానసిక ఆరోగ్య సేవలు, కౌన్సెలింగ్ అందిస్తోంది.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత, పని విధానాలకు అనుగుణంగా ఉద్యోగులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. మార్పుకు భయపడకుండా కొత్త విషయాలను నేర్చుకోవడం, కొత్త అవకాశాలను స్వీకరించడం, సానుకూల దృక్పథంతో బాధ్యతలను నిర్వహించడం అవసరమన్నారు. పరస్పర సహకారం, సమన్వయం, టీమ్ వర్క్‌తో కార్యాలయ పనితీరును మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ప్రత్యేకంగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ కౌన్సెలింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి గురువారం ప్రత్యేక మానసిక ఆరోగ్య సెషన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు తీవ్ర ఒత్తిడి లేదా మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వారి కుటుంబ సభ్యులు, బంధువులను కూడా ఈ సెషన్స్‌కు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వాన్స్‌డ్ కౌన్సెలింగ్, గైడెన్స్ నిపుణులు విడియాల చక్రవర్తి, సైకాలజిస్టులు డా.జి.శంకరరావు, డా.టీవీస్ రావు, శ్రీపతి జగదీశ్, సైకాలజిస్టు బి.నవితా శ్రీ, నోడల్ అధికారి జి.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

శుక్రవారం 18 సెప్టెంబరు 2026

# మామిడి పూతకు రైతులు సూచనలు పాటించాలి

ప్రజాభూమి ప్రతినిధి–చాట్రాయి

చాట్రాయి మండలంలోని మామిడి , ఆయిల్ పామ్ పంటలలో మొక్కల పెరుగుదలను నియంత్రించేందుకు రైతులు పాక్లోబుట్రాజోల్ ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్‌ను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్లోబుట్రాజోల్ వినియోగంలో రైతులు నాణ్యతా ప్రమాణాలు, సిఫారసు చేసిన మోతాదులను తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి బి శివ శంకర్ గురువారం సూచించారు. పాక్లోబుట్రాజోల్ మొక్కల్లో ఏపుగా పెరిగే పెరుగుదలను నియంత్రించి, జిబ్బరెల్లిన్ సంబంధిత జీవక్రియలను ప్రభావితం చేయడం ద్వారా పూత ఏర్పడటానికి సహాయపడే ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్‌గా పనిచేస్తుందనీ అయితే దీనిని సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వినియోగించాలనీ అన్నారు. మామిడి తోటల్లో రైతులు చెట్ల వయస్సు, పంట పరిస్థితి సంబంధిత శాఖల సిఫారసులను పరిగణనలోకి తీసుకుని మాత్రమే పాక్లోబుట్రాజోల్‌ను వినియోగించాలి. అధిక మోతాదులో వినియోగించడం వల్ల మొక్కలపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, సిఫారసు చేసిన మోతాదుకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదు. అని అన్నారు. రైతులు పాక్లోబుట్రాజోల్ పేరుతో మార్కెట్లో లభించే ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో అధీకృత తయారీదారుల ఉత్పత్తులు, లేబుల్‌పై నమోదైన నాణ్యతా ప్రమాణాలు, రిజిస్ట్రేషన్ వివరాలు మరియు లేబుల్ సూచనలను తప్పనిసరిగా పరిశీలించాలి. పాక్లోబుట్రాజోల్ 23% ఎస్. సి ఫార్ములేషన్‌గా లభించే ఉత్పత్తులను లేబుల్ ప్రభుత్వ అనుమ తులకు అనుగుణంగా మాత్రమే వినియో గించాలి అని అన్నారు. పంట దిగుబడి దృష్టిలో ఉంచుకుని అధికంగా వినియోగించకుండా, పంట అవసరాలకు అనుగుణంగా తగిన మోతాదులో మాత్రమే వినియోగించాలని వ్యవ సాయ ఉద్యానవన శాఖ అధికారులు సూచిం చారు. బయో ఉత్పత్తులను అధిక మోతాదులో లేదా అవసరానికి మించి వినియోగించడం చేయరాదని, సంబంధిత ఉత్పత్తుల లేబుల్‌పై సూచించిన మోతాదులు మరియు వినియోగ విధానాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండలంలోని రైతులు పాక్లోబుట్రాజోల్ ఉత్పత్తులను వినియోగించే ముందు వ్యవసాయ శాఖ అధికారులు , ఉద్యానవన శాఖ అధికారుల సలహా తీసుకుని, పంటకు, చెట్ల వయస్సుకు పంట పరిస్థితులకు అనుగుణంగా సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని తెలియజేయడం జరిగినదని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది.

## అంగరంగ వైభవంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కందగిరి గౌతం శర్మ బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త అముజూరి సూర్యనారాయణ మాట్లాడుతూ తాళ్లపూడిలో వీరబ్రహ్మం ఆలయ నిర్మాణానికి సుమారు రూ.10 లక్షల విలువైన 50 గజాల స్థలాన్ని ఉచితంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ముందుకు వచ్చిన స్థలదాత అముజూరి సూర్యనారాయణకు మండల విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున కడలి కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కడలి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి కేవలం విశ్వబ్రాహ్మణులకే పరిమితం కాకుండా అన్ని చేతివృత్తుల వారు పాల్గొని ఉత్సవాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇదే రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ జిల్లా, మండల నాయకులు కార్యక్రమానికి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కడలి కిరణ్ కుమార్, ముతోజు మురళి, నాగుమల్లి మహేష్, కాశీ ప్రసాద్, పట్నాల సతీష్, గానుగుల వరహాలు, పట్నాల సూరిబాబు, సింహాద్రి జనార్దన్ రావు, నామన పరమేశ్వర రావు, ఉడత వీరేంద్ర, ఇందుగుల రామకృష్ణ, గోకవరపు రవి, లకంసాని ప్రసాద్, ఒంబోలు పోసిబాబు, అముజూరి సూర్యనారాయణ, నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలనాధక్షుడు ప్రధాని నరేంద్ర మోదీ

## నూజివీడులో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



భారత ప్రధాని నరేంద్ర మోదీ 76 వ జన్మదిన వేడుకలను నూజివీడు పట్టణ బిజెపి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు గురువారం స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకలలో మోదీ చిత్రపటానికి కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. సుదీర్ఘకాలం ప్రజాజీవితంలో కొనసాగుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత్ ప్రధానిగా దేశానికీ విశిష్ట సేవలందిస్తున్న ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజశేఖర్ కొనియాడారు. సమర్ధవంతమైన పాలన అందిస్తూ ప్రధాని మోదీ ప్రపంచంలోనే మేటి నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖా భివృద్ధికి అన్నీ విధాలా కూటమి ప్రభుత్వానికి సహకరిస్తున్న మోదీకి జన్మదిన శుభాకాంక్షలు అందిస్తూ పోస్ట్ కార్డులను పంపిస్తున్నట్లు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు మాస్టారు, జిల్లా మీడియా కన్వీనర్ మానూరు ప్రసాద్, అంబటి మల్లేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు రాయపాటి లీలా విజయ జ్యోతి, కంచర్ల కృష్ణ, మిర్యాల ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్, పార్టీ నాయకులు కుంపటి రంగారావు, వరాటి బాలు, దూస సత్యనారాయణ, కేతేపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు. నూజివీడు రూరల్ నూజివీడు మండల బిజెపి అధ్యక్షుడు నక్కా నాగ శివ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తుక్కులూరు అనాధ ఆశ్రమంలో వృద్దులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉచిత ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నూజివీడు మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ కుంపటి అరుణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలపై ఎమ్మెల్యే ఆరా

- రోజువారీగా వస్తున్న రోగుల వివరాలు తెలుసుకున్న బండారు సత్యానందరావు.
- గర్భిణీలను స్వయంగా అడిగి వైద్య సేవలపై అభిప్రాయాల సేకరణ.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు, రోగులకు అందుతున్న సదుపాయాలను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని ఓపీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రోజువారీగా ఎంతమంది రోగులు వైద్య సేవల కోసం వస్తున్నారు, వారికి ఎలాంటి చికిత్సలు అందిస్తున్నారు, మందుల లభ్యత తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్‌తో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వివిధ వైద్య సేవలు, ప్రత్యేక వైద్యుల రాక, వివిధ విభాగాల్లో రోగులకు అందుతున్న చికిత్సలు తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. ప్రసూతి, గైనకాలజీ విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీలతో స్వయంగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యుల అందుబాటు, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు, సిబ్బందికి సూచించారు. రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం, మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# కాజులూరులో బిజెపి శ్రేణులు సేవా సంకల్ప కార్యక్రమాలు ప్రారంభం

- మోదీ క్షేమం కోరుతూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు.
- మోదీ పుట్టిన రోజు పురస్కరించుకుని పండ్లు, రొట్టెలు, వస్త్రాలు పంపిణీ.
- సంకల్ప మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దీపోత్సవం.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

సేవా సంకల్ప మహోత్సవం కార్యక్రమాన్ని కాజులూరు మండలంలో బిజెపి శ్రేణులు ప్రారంభించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ,జిల్లా అధ్యక్షులు ఆడబాల సత్య నారాయణ , పిలుపు మేరకు ప్రతి పోలింగ్ బూత్లోను ప్రజలందరితో సేవా సంకల్ప మహోత్సవంలో భాగంగా దీపోత్సవ కార్యక్రమం నిర్వహించాలనే సూచనల మేరకు కాజులూరు మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలు ఆయుష్షు జరగాలని ఆకాంక్షిస్తూ కాజులూరులో శ్రీ కోదండరామ ఆలయంలో అష్టోత్తర శతనామావళి కైంకర్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరయ్యారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంచిపెట్టారు. సాయంత్రం ప్రజలందరూ దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని అందరూ తప్పకుండా దీపోత్సవ కార్యక్రమాలు చేయాలని అన్నారు. తదనంతరం దీపోత్సవ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల బిఎల్ఎ కోకన్వీనర్ దేవు పట్టాభి ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవి లేకున్నా ప్రజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

## మండల సమావేశంలో ఎంపీపీ మాతా భారతి




ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

తమకు పదవి కాలం ముగిసినప్పటికీ ఇకపై కూడా మీమీ గ్రామాల్లో ప్రజాసేవకు ప్రాధాన్య ఇవ్వాలని కాజు లూరు ఎంపీపీ మాత భారతి సహసర ఎంపిటిసిలకు సూచించారు. ఈ మేరకు గురువారం కాజులూరు మండలం సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు ఎంపీడీవో జె. రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ మాత భారతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పదవిలో ఉండి గత ఐదు సంవత్సరాలపాటు ప్రజాసేవ ఎలా చేశామో అలాగే పదవి లేకుండాపృటికి అదే ప్రజా సేవ ఆయా గ్రామాల్లో ఎంపీటీసీ సభ్యులుగా ఉన్న మీరందరూ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరును సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా సమావేశానికి విచ్చేసిన పలువురు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు తమకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి మాట్లాడుతూ తమ పదవీకాలంలో ప్రజల సమస్యల పట్ల పలు సందర్భాల్లో అధికారులను ప్రశ్నించి ఉంటే ఏవిధమైన మనస్పర్ధలు లేకుండా ఉండాలని కేవలం ప్రజల కోరిక మేరకు తాము ప్రశ్నించడం జరిగిందని ఏసందర్భంలో నైనా అధికారుల మనసులను నొప్పించినట్లయితే తమను మన్నించాలని ఆమె కోరారు. అదేవిధంగా మరి కొందరు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ తమ పదవీ కాలం ఐదు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ప్రజలకు సంబంధించిన కొన్ని పనులు గ్రామాలకు సంబంధించిన మౌలిక వసతులు పూర్తి చేయలేకపోయామని సభాముఖంగా తమ మనో వేదన వ్యక్తం చేశారు .అయితే ఆ పనులను అధికారులు ఇకమీదట పనులు పూర్తి చేయాలని కోరారు. ఈనెల 23వ తేదీతో ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ముగియనున్న సందర్భంగా జడ్పిటిసి వెంకట సుబ్బారావు, ఎంపీపీ మాత భారతితో పాటు మండల పరిధిలో గల ఎంపీటీసీ సభ్యులకు ఎంపీడీవో జే. రాంబాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి దుస్సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకట సుబ్బారావు ఎంపీడీవో జే. రాంబాబు, వైస్ ఎంపీపీ పెద్దిరెడ్డి వెంకటరమణ ,మండల పరిషత్ ఏవో పద్మలత డిప్యూటీ ఎంపీడీవో ముద్రగడ చంటి, వ్యవసాయ అధికారి, అధికారి వి .అశోక్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ పద్మ రూప, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు మున్సిపల్ కార్యాలయమా.. ఈవీ ఛార్జింగ్ కేంద్రమా?

–ప్రభుత్వ విద్యుత్‌తో ఉద్యోగి వ్యక్తిగత వాహనానికి ఛార్జింగ్?

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



నూజివీడు పురపాలక సంఘ కార్యాలయంలో ప్రభుత్వ విద్యుత్ వినియోగంపై ప్రశ్నలు తలెత్తు తున్నాయి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ ప్లానింగ్ సెక్రటరీ తన వ్యక్తిగత విద్యుత్ వాహనానికి కార్యాలయ విద్యుత్ కనెక్షన్ ద్వారా ఛార్జింగ్ చేస్తున్న దృశ్యాలు ఫోటోల్లో నమోద య్యాయి. ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన విద్యుత్‌ను వ్యక్తిగత వాహనానికి వినియోగించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యాలయానికి ప్రజాధనంతో సమకూరుతున్న విద్యుత్‌ను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమైన చర్యగా పరిగణించబడుతుంది. అయినప్పటికీ కార్యాలయ విద్యుత్ కనెక్షన్‌ను వ్యక్తిగత ఈవీ వాహనం ఛార్జింగ్‌కు వినియోగించడం ఎలా కొనసాగుతోందన్న ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవు తున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి ఎవరి అనుమతి ఉంది? వ్యక్తిగత వాహనం ఛార్జింగ్‌కు వినియోగించిన విద్యుత్ ఖర్చును ఎవరు చెల్లిస్తున్నారు? అనే అంశాలు కూడా చర్చకు వస్తున్నాయి.

## రేకపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో దోమతెరల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

మండలంలోని రేకపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలెక్టర్ పోలవరం జిల్లా, చింతూరు ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు మలేరియా అధికారి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ నీళ్ల ఫర్ సమక్షంలో గురువారం గొల్లగూడెం గ్రామంలో పెద్ద లైన పంకు సత్యనారాయణ, దుర్గాప్రసాద్, హెల్త్ సభ్యులు ఏఎన్ఎం పార్వతి హెల్త్ అసిస్టెంట్ సతీష్ ఆశాజ్యోతి చేతుల మీదుగా దోమతెరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ మాట్లాడుతూ దోమతెరలు ఎలా వాడాలో గ్రామస్తులకి డెమో ద్వారా తెలియజేశారు. అక్కడ గ్రామస్తులకు దోమతెర వాడకం గురించి చెప్పి, పరిసరాల పరిశుభ్రత గురించి దోమల నిలువ ఉండే పాత్రలను బోర్లించి, ఫ్రిజ్లు కూలర్లు కొబ్బరి బోండాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, పంచాయతీ వారిచే ఈ ఎల్ వో ఫాగింగ్ వంటి ఆక్టివిటీస్ చేయించుకోవాలని చెప్పారు. తద్వారా మలేరియా డెంగు చికెన్ గునియా రాకుండా నివారించవచ్చని మలేరియా రహిత సమాజంగా గ్రామస్తులు అందరూ సహకరించాలని కోరారు.

## జీడిగుప్ప వైద్య అధికారి ఆద్వర్యంలో దోమతెరలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

పోలవరం జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు ఆఫీసర్ చింతూరు వారి ఆదేశాల ప్రకారం, జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ, జీడిగుప్ప వైద్య అధికారి డాక్టర్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీరామగిరి గ్రామపంచాయతీ పరిధిలోని చొక్కన్నపల్లి, కొత్తూరు గ్రామాల్లో రెండవ దఫా దోమ తెరలు పంపిణీ కార్యక్రమం ను విఆర్ పురం మండల కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ సంవత్సరం మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో మొదటి విడత దోమతెరలు పంపిణీ కార్యక్రమం పూర్తయింది, ఇప్పుడు రెండో విడత లో భాగంగా శ్రీరామగిరి, గ్రామపంచాయతీ పరిధిలో దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ నివారణ చర్యలలో భాగంగా క్రిమిసంహిత దోమతెరల పంపిణీ కార్యక్రమం స్థానిక పెద్దలు టీ రాజు, వి.ఓ టీ పోషమ్మ, టి శారదా, గ్రామపెద్దలు, సెక్రటరీ రవిరాజు , వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ బి రామారావు, ఏఎన్ఎం అనిత, .ఆశ వర్కర్ ఎస్ రావణమ్మ, అంగన్వాడీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీడిగుప్ప పిహెచ్సీ నీ సందర్శించిన ఎంపీపీ కారం లక్ష్మి



ప్రజాభూమి ప్రతినిధి–విఆర్.పురం.

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న జిడిగుప్ప ప్రభుత్వ హాస్పటల్ ను ఎంపీపీ కారం లక్ష్మి గురువారం సందర్శించి, హాస్పటల్లోని వైద్యుడు, స్థానిక హెల్త్ స్టాఫ్ తో మాట్లాడి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. ఇక్కడ వైద్యానికి వచ్చిన ప్రజలతో కూడా ఆమె ముచ్చటించారు. ప్రస్తుతం మలేరియా వైరల్ ఫీవర్ తో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని డాక్టర్ అండ్ స్టాఫ్ ఎంపీపీ కి వివరించారు. ఏదైనా ఎమర్జెన్సీ అయితే తప్ప కోతులు గుట్టకి రిఫర్ చేయడం జరుగుతుందని, వైద్య సిబ్బంది తెలియజేశారు. 24 గంటలు ప్రజల కోసం ఈ ప్రాంతంలోని రాయి గూడెం ప్రభుత్వ ఆసుపత్రి పని చేస్తుంది అని, వైద్యులు ఎంపీపీ కి తెలపగా, దానికి ఆమె స్టాఫ్ ను డాక్టర్ను అభినందించారు. ఇంత మారుమూల అటవీ ప్రాంతంలో కనీసం ఫోన్ సిగ్నల్స్ కూడా లేని ప్రాంతం అయినా ప్రజలకు వైద్యం స్టాఫ్ పనిచేయడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు, ఈ హాస్పిటల్ లో కొన్ని మైనర్ రిపేర్ తో పాటు అంబులెన్స్ రావడానికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని ఎంపీపీ దృష్టికి స్థానిక స్టాఫ్ తీసుకొచ్చారు. ,ప్రభుత్వ ఆస్పటల్ నిధుల నుండి కొంచెం మరమ్మతులు చేసుకోవటానికి ఈ నిధులను ఉపయోగించుకున్నట్లు ఆమెకు తెలిపారు. ప్రభుత్వం ఎమర్జెన్సీ మందులు కొన్ని రానిపక్షంలో ఈ నిధులను కూడా ఉపయోగించుకుంటున్నామని ప్రజల కోసం అత్యవసర మందులు తెప్పించుకుంటున్నామని వారు ఎంపీపీ దృష్టికి తీసుకురాగా, ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 18 సెప్టెంబరు 2026

# ముంపు భూముల్లో సాగు చేస్తున్న మిర్చి రైతులకు యూరియా, డీఏపీ

## కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టిన వ్యవసాయ శాఖ

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.

పోలవరం ప్రాజెక్టు కింద భూసేకరణకు గురైన భూముల్లో ప్రస్తుతం మిర్చి తదితర పంటలను సాగు చేస్తున్న రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ ఎరువులను అందించేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. భూములు ప్రాజెక్టు పరిధిలోకి వచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆయా భూముల్లో వాస్తవంగా పంటలు సాగు చేస్తున్న రైతులకు పంట అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ షేక్ హబీబ్ భాషా వారి ఆదేశాల మేరకు, కె.ఆర్. పురం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పి.జి. బుజ్జిబాబు పర్యవేక్షణలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పోలవరం ప్రాజెక్టు పరిధి భూముల్లో మిర్చి సాగు చేస్తున్న రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన రైతులకు (ఏపీ ఏఐఎంఎస్ )ఆన్‌లైన్ విధానం ద్వారా యూరియా, డీఏపీ ఎరువులు అందించేందుకు ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.పోలవరం ప్రాజెక్టు భూసేకరణ కారణంగా ఆయా భూములకు సంబంధించిన సాధారణ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్పులు చోటుచేసుకోవడంతో, కొన్ని భూముల వివరాలు సాధారణ పద్ధతిలో అందుబాటులో లేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భూముల్లో వాస్తవంగా సాగు చేస్తున్న రైతులకు ఎరువుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, పంట సాగు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న రైతులను (ఏపీ ఏఐఎంఎస్) విధానంలో నమోదు చేసి ఎరువులు అందించేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది.ప్రస్తుతం మిర్చి పంటకు అవసరమైన పోషకాలు అందించడంలో యూరియా, డీఏపీ కీలకమైనందున, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పోలవరం ప్రాజెక్టు పరిధి భూముల్లో మిర్చి సాగు చేస్తున్న రైతులు తమ రైతు వివరాలు, పంట రకం, సాగు విస్తీర్ణం తదితర వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రం( ఆర్ ఎస్ కె ) సిబ్బందికి అందించాలని అధికారులు సూచించారు.రైతులు అందించిన వివరాలను సంబంధిత వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం, పంట సాగు వాస్తవికతను నిర్ధారించి, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన రైతులకు ఏపీఎస్ ఎమ్మెస్ ద్వారా ఎరువుల సరఫరాకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకతను పాటిస్తూ, వాస్తవంగా పంట సాగు చేస్తున్న అర్హత కలిగిన రైతులకు మాత్రమే అవసరమైన ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టు పరిధిలోని భూముల్లో సాగు చేస్తున్న రైతుల పంట అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారికి సకాలంలో ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ, రైతు సేవా కేంద్రాల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మిర్చి సాగు చేస్తున్న రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందకుండా, సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి తమ పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.పోలవరం ప్రాజెక్టు పరిధిలోని భూముల్లో సాగు చేస్తున్న రైతుల పంట ఉత్పత్తికి అవసరమైన ఇన్‌పుట్ అందుబాటులో ఉండేలా, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు కొనసాగిస్తోందని ఏవో గంగాధర్, అధికారులు తెలిపారు.

## చెట్ల కొమ్మల తొలగింపుతో విద్యుత్ అంతరాయానికి చెక్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి గ్రామంలోని పెద్దకోరాయి వెనుక ప్రాంతం, కోవెల రోడ్డు, శోభనాపురం రోడ్డు పరిధిలో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతుండటంతో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. దీనిపై విద్యుత్ అధికారులు స్పందించి గురువారం ముందస్తుగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి, పైకి ఎత్తి పనిచేసే యంత్రం సాయంతో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించారు. దీంతో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగిలి సరఫరాకు అంతరాయం కలిగే సమస్యను నివారించారు. విద్యుత్ వినియోగదారులకు నిరంతర సరఫరా అందించేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ పనుల్లో లైన్మెన్ శోభన్‌బాబు, ఎల్ఐ రాంబాబు, జె ల్ జనార్ధన్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకలు.. వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

### మంత్రి కొలుసు పార్థసారథి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కమలా లక్ష్మీ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపాలు వెలిగించి ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం పారిశ్రామిక, విద్యా, వ్యవసాయ, రక్షణ రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరిగి, రక్షణ పరికరాల తయారీతో పాటు పలు ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. మోదీ సహకారంతో అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తికి రాష్ట్రానికి మరింత ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్. వేణు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాపా శ్రీను, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడును కరువు ప్రాంతంగా ప్రకటించాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఎల్‌నినో ప్రభావంతో పాటు వాతావరణ అననుకూల పరిస్థితుల కారణంగా పంటలు నష్టపో తున్న నేపథ్యంలో నూజివీడు నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆగిరిపల్లిలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ పంటల సాగులో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్థ శాస్త్రం, వాణిజ్య శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అతిది ఉపన్యాసం (గెస్ట్ లెక్చర్) ఏర్పాటు చేయడం జరిగింది. సి ఎస్ టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జంగారెడ్డిగూడెం ఎకనామిక్స్ అధ్యాపకులు బి.శ్రీనివాసరావు విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై, ఆర్థిక శాస్త్రం యొక్క పాత్రను వివరించారు. విద్యార్థులతో ముఖాముఖీ చర్చలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శ్రీనివాసరావు ఈసందర్భంగా రూ 1500 రూపాయలు ప్రోత్సాహక నగదు బహుమతులను ముగ్గురు విద్యార్థులకు అందించారు. అదేవిధంగా ఎకనామిక్స్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రోత్సాహక బహుమతి ఇవ్వడానికి పదివేల రూపాయలు కళాశాలకు అందిస్తామని ఈసందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకుగాను శ్రీనివాస్ తెలియజేసిన విషయానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చిట్టిబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో హిస్టరీ అండ్ కామర్స్ అధిపతి డాక్టర్ బి .నాగరాజు , ఆధ్వర్యంలో విజయవంతంగా కార్యక్రమం నిర్వహించడం అయినది. ఇతర అధ్యాపకులు జి. ఎస్ . దుర్గారావు, రాజేష్, చిరంజీవి ,విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-పోరుమామిళ్ల

పోరుమామిళ్లలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి యనమల సుధాకర్ నాయుడు పోరుమామిళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర, బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి, అసెంబ్లీ కో-కన్వీనర్ పల్లంసెట్టి పండారి, ఉపాధ్యక్షులు చెన్నయ్య, బ్రహ్మయ్య, యువ మోర్చా అధ్యక్షుడు భారత్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తమ్మిశెట్టి రమణ, మైనారిటీ నాయకుడు ఇమ్రాన్, మండల జనసేన నాయకుడు నాగిరి రమణ, బొల్లా వెంకటసుబ్బయ్య, కోటపాటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగా 'ఆశీర్వాద దీపం'

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవకు కృతజ్ఞతగా, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు. దేశ ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత కొనసాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ఇంచార్జ్ రేలంగి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలుగా దేశ సేవకు అంకితమై పనిచేస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మోదీ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ సేవలో ఆయనకు మరింత శక్తి, ఆయురారోగ్యాలు కలగాలని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు మరియు పెద్ద సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడు కొల్లి కొండ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు,ఉన్నమట్ల కబర్ధి,రావూరి సుధ,జీవి,పెచ్చెట్టి బాబు,తుల రామలింగే శ్వరరావు,కోడి విజయ భాస్కర్,యర్రంశెట్టి పద్మారావు జక్కంపూడి కుమార్,అల్లూరి పద్మవర్మ,వేరుకొండ దుర్గాప్రసాద్,గవర పవన్ నాయుడు,మీసాల రామచంద్రరావు,నాళం బాబీ, ధనాని సూర్యప్రకాష్, సిదగం సురేంద్ర మల్లవోలూ సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, కోరాడ సూరిబాబు,యడ్ల జగన్నాథం,ఇంకొండ శేషాద్రి భీమనాథం సత్యనారాయణ,పెం డ్యాల భవానీ పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్ బంగారు దత్తుడు మృతి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన ప్రముఖ రైస్ మిల్లర్ బంగారు వెంకట మాణిక్యాలరావు( దత్తుడు)(95) స్వల్ప అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన భార్య2005లో మృతి చెందారు. దత్తుడుకు బంగారు మాణిక్యం, ఉషారాణి, కృష్ణ బాబు నాగరాణి, రాంప్రసాద్ పద్మావతి, మురళీధర్, శిరీష, ఇద్దరు కుమార్తెలు కలరు. దత్తుడు పెద్ద కోడలు బంగారు ఉషారాణి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎమ్మెల్యేగా సేవలందించారు. వందల మందికి ఉపాధి కల్పించిన దత్తుడు మృతితో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి

- ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు.
- ఘనంగా నిర్వహించిన 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం.




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం నియోజకవర్గంలో కూటమి పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణం మరియు రూరల్ మండల పరిధిలో పలు సేవా, శుభాకాంక్ష కార్యక్రమాలు నిర్వహించగా, రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సాంకేతిక పురోగతి, మౌలిక సదుపాయాల విస్తరణలో విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దేశ పాలనలో అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత ప్రతిష్టను సంతరించుకుందని అన్నారు. డిజిటల్ గవర్నెన్స్, ప్రత్యక్ష నగదు బదిలీ వంటి సంస్కరణలతో పాలనా వ్యవస్థలో పారదర్శకత పెరిగిందని, ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా చేరువయ్యాయని తెలిపారు. జన్‌ధన్ ఖాతాలు, ఆధార్ అనుసంధానం, డిజిటల్ చెల్లింపుల విస్తరణ ద్వారా కోట్లాది మంది సామాన్యులను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు.మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాల ద్వారా దేశీయ తయారీ రంగానికి కొత్త ఊపు లభించిందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెరుగుదలకు దోహదపడిందని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు.అలాగే రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, మెట్రో రైలు వ్యవస్థల విస్తరణతో దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేశారని, యుపిఐ వంటి డిజిటల్ వ్యవస్థలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. సాంకేతికత ఆధారిత పాలనతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేశారని తెలిపారు.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దునే శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు, గానాల కళ్యాణ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, కొప్పిశెట్టి శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, ఎస్సీ మోర్చా నాయకులు పలివెల రాజు బిజెపి నాయకులు కొట్టువాడ హరిబాబు సలాది సతీష్ నాయుడు,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పలువురు పాల్గొన్నారు.




## వినాయక చవితి వేళ సేవా సందడి: దండి రాఘవయ్య

### 5 విగ్రహాలతో మొదలు.. 1,000 విగ్రహాల సేవగా విస్తరణ

### వినాయక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేంద్ర కుమార్ రెడ్డి సేవలకు దండి రాఘవయ్య ప్రశంసలు...



ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి.

వినాయక చవితి సందర్భంగా శ్రీ వినాయక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రోటరీ క్లబ్‌లో వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తరిమెళ్ల సురేంద్ర కుమార్ రెడ్డి వినాయక విగ్రహాల పంపిణీ కోసం టోకెన్లను అందజేశారు.లిఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జనసేన నాయకులు, శ్రీకాళహస్తి ఆలయ బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, గత మూడు దశాబ్దాలుగా సురేంద్ర కుమార్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు.లికేవలం 5 వినాయక విగ్రహాలతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం నేడు తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో దాదాపు 1,000 వినాయక విగ్రహాల పంపిణీ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎలాంటి విరామం లేకుండా ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడం గొప్ప విషయమన్నారు.ప్రజలకు మంచి చేయడంతో పాటు హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేసే ప్రతి ఒక్కరినీ అభినందించడంలో జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని దండి రాఘవయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెన్యూ సమస్యల పరిష్కారానికే ఒక నెల...ఒక గ్రామం ....నాలుగు సందర్శనలు

### కుప్పం బాదూరులో రెవెన్యూ సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రాపురం.

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ భూ వివాదాల రహితంగా మార్చే లక్ష్యంతో, రెవెన్యూ ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించడం కోసం "ఒక నెల – ఒక గ్రామం, నాలుగు పర్యటనలు" అనే కార్యక్రమం నిర్వహిస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుప్పం బాదూరు గ్రామంలో ఒక నెల.... ఒక గ్రామం..... నాలుగు సందర్శనల కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీలోని రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు కోరారు.. రెవెన్యూ సమస్యలపై అర్జీలు సమర్పించే వారు ఆధార్ కార్డు, అర్జీ, ఫోన్ నెంబర్, సమస్యకు సంబంధించిన భూ రికార్డుల జిరాక్సును అర్జీకి జతపరచాలని ఆయన కోరారు. ఈ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై వచ్చిన అర్జీలకు 30 రోజులలో అందరూ అధికారులు రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలనలు చేసి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా పరిష్కరించే సమస్యలు. ఆర్ ఓ ఆర్ వెబ్‌ల్యాండ్, సరిహద్దు వివాదాలు, దారి వివాదాలు, సదాబైనామా క్లైయిమ్‌లు, నోషనల్ ఖాతాను రెగ్యులర్ ఖాతాగా మార్చడం, , కుటుంబ సభ్యుల మధ్య చేసుకో భూవివాదాలు, భూ ఆక్రమణలు మరియు ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ బి ధనుంజయులు, ఎల్ సురేంద్ర నాయుడు, వీఆర్వో రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

